ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
21-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 48 పేజీలు: 10+4 వెల: 6.50

కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

టీషర్ట్‌లు వేసుకొని సభకు రాకండి: స్పీకర్

5లో

## మరో 2 భారీ ఎన్‌కౌంటర్లు

# నెత్తురోడిన దండకారణ్యం

### 30 మంది మావోయిస్టులు హతం

### మృతుల్లో పలువురు అగ్రనేతలు?

### భారీగా ఆయుధాలు, నగదు స్వాధీనం

### వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న దంతెవాడ ప్రాంతం



మృతి చెందిన నక్సల్స్‌ను తరలిస్తున్న భద్రాతా సిబ్బంది

**చర్ల , మార్చి 20, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు కంచుకోటలకు బీటలు బారుతున్నాయి.నక్సల్స్ లేని భారత్ ను చూస్తాం...2026 కల్లా మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే.గత ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న ఎన్ కౌంటర్లు లొంగుబాట్లను చూస్తుంటే ఆదిశగా అడుగులు పడుతున్నాయని తేటతెల్లం అవుతుంది.ఒక వైపు మావోల ఏరివేత మరో వైపు గ్రామాల అభివృద్ధి రవాణా సౌకర్యం వంటివి చకచకా జరుగుతున్నాయి.ఇప్పటికే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి వాటినుండి అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. ఒకేరోజు వేర్వేరు చోట్ల జరిగిన భారీ ఎన్ కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతిచెందారు.మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో భద్రతా బలగాలకు చెందిన డిఆర్జీ జవాను రాజు ఓయమ్మీ మృతిచెందాడు. భారీగా నగదును మందుగుండి సామాగ్రి ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్ కౌంటర్‌కు సంభందించిన బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వివరాలు వెల్లడించారు. బీజాపూర్ దంతెవాడ జిల్లా >>2



'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవితసాఫల్య పురస్కారం అందుకుంటున్న చిరంజీవి

# చిరంజీవికి బ్రిటన్ అవార్డు

### 'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవిత సాఫల్య పురస్కారం అందుకొన్న తెలుగు నటుడు

**లండన్, మార్చి 20:** ప్రముఖ టాలివుడ్ నటుడు కేంద్ర మాజీ మంత్రి, పద్మభూషణ్ చిరంజీవిని యుకె పార్లమెంటు ఘనంగా సత్కరించింది. బ్రిటన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేబర్‌పార్టీ ఎంపిలు మంత్రులు, ఇతర అధికారుల సమక్షంలో చిరంజీవికి జీవితసాఫల్య పురస్కారం అందించారు. టీమ్‌బ్రిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో చిరంజీవి స్వయంగా ఈ పురస్కారాన్ని అందుకన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో ఇదొక మరపురాని అద్భుత సందర్భమని, తన అభిమానులు, బంధుమిత్రులు, బ్రిటన్‌లోని తన శ్రేయోభిలాషులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం నటుడుగా తనపై మరింత స్ఫూర్తిదాయక బాధ్యతలు పెంచిందన్నారు. మాటలకందని సంతోషం నెలకొందనిచెప్పిన చిరంజీవి తన పురస్కార ప్రదానానికి సంబంధించిన చిత్రాలను కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అంతేకాకుండా మొట్టమొదటి భారతీయుడుగా విదేశాల్లో ప్రతిష్టాత్మక అవార్డు సాధించిన నటుడుగా కూడా రికార్డు సాధిం >>2

# ఎస్సీ వర్గీకరణ అమలు

### ● వారి సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు ● బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలనే తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం ● ఎస్సీ అయిన కెఆర్ నారాయణన్‌ను గతంలో రాష్ట్రపతిని చేశాం ● మౌలిక వసతుల అభివృద్ధికి పి4 విధానం: సిఎం చంద్రబాబు



**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎస్సీ వర్గీకరణను రాష్ట్రం యూనిట్‌గానే అమలు చేస్తున్నామన్నారు.ఈ విషయంలో తాము తీసుకునే ప్రతి నిర్ణయం కార్యచరణలోకి వస్తుందన్నారు.బుడగజంగం కులాన్ని ఎస్సీ చేర్చాలంటూ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను కట్టుబడిఉన్నామని గతంలోనే చెప్పాం. ఆ మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను.
జిల్లావారీగా కేటగిరీ విభజన చేయాల్సి ఉంటుంది. జగనణన తర్వాత మరోసారి జిల్లా వారీగా కేటగిరీలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలా నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ వేసిన పుటినుంచి సుప్రీంకోర్టు తీర్పువచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితం రూపమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం. లోక్‌సభ స్పీకర్‌గాఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సిఎస్‌గా చేసింది టిడిపినే. నేను యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా >>2

## రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల

# పెట్టుబడులు

### భారీ సంస్థలు తరలి వస్తున్నాయి

### పారిశ్రామిక ప్రోత్సాహకాలు

### సకాలంలో విడుదల: మంత్రి లోకేష్



గురువారం మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్సుబాడీ బిల్డింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఐటిశాఖ మంత్రి నారా లోకేష్

**గన్నవరం(కృష్ణా), మార్చి 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఈపది నెలల కాలంలో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చాయని, మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నట్లు రాష్ట్ర ఐటిశాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలోని మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్‌లేల్యాండ్ బస్సు బాడిబిల్డింగ్ యూనిట్‌ను బుధవారం సాయంత్రం లోకేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ 2023 అగస్టు 24వతేదీ తాను యువగళం పాదయాత్ర సందర్భంగా మల్లవల్లి గ్రామంలో పర్యటించినప్పుడు యార్లగడ్డ వెంకట్రావ్, స్థానికులు లేల్యాండ్ పరిశ్రమ ప్రారంభించలేదన్న విషయం తన దృష్టికి తీసుకురాగా మన ప్రభుత్వం రాగానే లేల్యాండ్ యూనిట్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చానని ఈహామీని నెరవేర్చేందుకు సహకరించిన హిందుజా కుటుంబానికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుండి 24 వరకు సాగిన అరాచకపాలనలో వారి వేధింపులు భరించలేక అమర్‌రాజా, లూలూ, వంటి సంస్థలతోపాటు పెద్దసంఖ్యలో పారిశ్రామికవేత్తలు అందరూ పారిపోయారని గుర్తుచేసారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వారికి అనువైన వాతావరణం కల్పించటంతో వెళ్లిపోయిన వారందరూ తిరిగి రావటంతోపాటు కొత్తగా మరిన్ని పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు.
మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ సిటీ, బిపిసిఎల్, టిసిఎస్, ఎల్‌జి వంటి సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. టాటా గ్రూప్ 7గిగావాట్స్ పవర్ ప్లాంట్ పెట్టెందుకు యంఓయూ కుదుర్చుకుందన్నారు. మచిలీపట్నంలో గ్రీన్‌హైడ్రోజన్ యూనిట్‌ఏర్పాటు కానుందన్నారు. ఈసంస్థలు అన్ని ఏర్పాటయితే రాష్ట్రంలో 4లక్షల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన రాష్ట్రం పరిశ్రమలకు హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేసారు. అశోక్‌లెల్యాండ్ సంస్థ కొత్తగా పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి తొలి ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి >>2

## తిరుమలలో సిఎం చంద్రబాబు

### కుటుంబంతో కలిసి నేడు శ్రీనివాసుని దర్శనం


**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజున ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడానికి గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు,రాష్ట్రమంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలసివచ్చిన సిఎంకు తిరుమల పద్మావతి విశ్రాంతి గృహం వద్ద సాదర స్వాగతం లభించింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్ర మంత్రి రామానారాయణరెడ్డి, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ రాత్రికి చంద్రబాబు కుటుంబంతో కలసి పద్మావతిలోనే బస చేస్తారు. నేటి ఉదయం 7.45గంటలకు విశ్రాంతి గృహం నుండి బయలుదేరి వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్‌కు చేరుకుంటారు. ఉదయం 8గంటల నుండి 8.50గంటల వరకు శ్రీవారి ఆలయంలోనే గడుపుతారు. వెంకన్న దర్శనానంతరం అక్కడ నుండి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనంచేరుకుని మనవడి పేరున 44 లక్షలు రూపాయలు విరాళం అందిస్తారు. స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం >>2

## గత ప్రభుత్వ నిర్వాకంతో ఆగిపోయిన 94

# కేంద్ర పథకాలు

### - ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని గత ప్రభుత్వ హాయాంలో 100 శాతం డైవర్షన్ చేశారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్ర పథకాలపై మండలిలో ప్రశ్నోత్తరాల్లో ఆయన సమాధానం ఇచ్చారు. రూ. 4350 కోట్ల కేంద్ర వాటాను డైవర్ట్ చేసేశారన్న మంత్రి పయ్యావుల దీని వల్ల వాడేసిన నిధులతోపాటు రాష్ట్రవాటా కూడా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోకపోవటం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగారాష్ట్రానికి నష్టం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర నిధులు డైవర్షన్ చేయటంవల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూడా నెమ్మదించిందని మంత్రి పయ్యావుల అన్నారు.
గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 94 పథకాలు ఆగిపోతే ప్రస్తుతం 74 పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. కేంద్రం ఇప్పటికే కొన్ని పథకాలను



నిలిపేసిందని వివరించారు. ఏడాది పాటు కేంద్ర పథకాలు నిలిచిపోవటం వల్ల ఉద్యోగాలు, పన్నులు ఇలా వివిధరకాల నష్టాలు కలిగాయని స్పష్టం చేశారు. నిధుల డైవర్షన్ కింద కేవలం పెనాల్టీల కిందే రూ.350 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం కేంద్రం అందించే 194 పథకాలను నిర్వహిస్తోందని ప్రాధా >>2

చార్‌ధామ్ యాత్ర
Uttarakhand Simply Heaven!
ఆన్‌లైన్ ఆధార్- ఆధారిత రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది
శ్రీ హేమ్‌కుండ్ సాహిబ్‌కి కూడా రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది



యమునోత్రి
ద్వారాలు తెరిచే తేదీ: 30 ఏప్రిల్, 2025



గంగోత్రి
ద్వారాలు తెరిచే తేదీ: 30 ఏప్రిల్, 2025



కేదార్‌నాథ్
ద్వారాలు తెరిచే తేదీ: 2 మే, 2025



బద్రీనాథ్
ద్వారాలు తెరిచే తేదీ: 4 మే, 2025

రిజిస్ట్రేషన్ చేసే మాధ్యమం
వెబ్‌సైట్‌కి వెళ్ళండి లేదా QR కోడ్ స్కాన్ చేయండి: registrationandtouristcare.uk.gov.in
touristcareuttarakhand మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి



శ్రీ హేమ్‌కుండ్ సాహిబ్
ద్వారాలు తెరిచే తేదీ: 25 మే, 2025

ముఖ్య సూచనలు
- యాత్ర ప్రారంభించడానికి ముందు ఆధార్ ప్రామాణిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
- రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు సరైన మొబైల్ నంబరు నమోదు చేయండి.
- దామ్‌లలో "దర్శన టోకెన్" తప్పకుండా తీసుకోండి.
- మీ వెంట ఉన్ని వస్త్రాలు, గొడుగు, రెయిన్‌కోట్ మొదలైనవి తప్పకుండా ఉంచుకోండి.
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయంలో సరైన ఆరోగ్య సమాచారాన్ని సమర్పించండి.
- సీనియర్ సిటిజెన్స్ యాత్ర ప్రారంభించడానికి ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలసిందిగా సలహా ఇస్తున్నాము.
- ఒకవేళ మీరు ఏదైనా మందులు తీసుకుంటే అవసరమైన మోతాదులను స్టాక్ ఉంచుకోండి.
- యాత్ర మార్గం విభిన్న హాల్ట్‌లలో విశ్రాంతి తీసుకున్న తరువాత బయలు దేరడం వల్ల, వాతావరణం అనుకూలమవుతుంది.
- ఒకవేళ మీరు అస్వస్థత అనుభవిస్తుంటే యాత్ర చేయకండి.
- హెలికాప్టర్ యాత్ర చేస్తే టిక్కెట్‌ని heliyatra.irctc.co.inలో బుక్ చేసుకోండి.
- హెలికాప్టర్ టిక్కెట్ ఇప్పిస్తామని హామీ ఇచ్చే అనధికారిక వ్యక్తుల నుంచి కాపాడుకోండి.
- ధామ్‌లలో దర్శనం ఇప్పిస్తామని హామీ ఇచ్చే అనధికారిక వ్యక్తుల నుంచి కాపాడుకోండి.
- యాత్ర మార్గంలో మురికిని వ్యాపింపజేయకండి, మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచే విషయంలో మాకు సహకరించండి.
- దయచేసి వాహనాల వేగాన్ని నియంత్రణలో ఉంచుకోండి మరియు వాహనాలను వాటికి కేటాయించిన స్థలాల్లో మాత్రమే పార్క్ చేయండి.

ఎలాంటి సహాయం కావాలన్నా, దయచేసి మమ్మల్ని 24x7 టోల్ ఫ్రీ నంబరు 0135-1364లో సంప్రదించండి.
మరింత సమాచారం కోసం సంప్రదించండి ఫోన్ నంబరు:
0135-2559898
0135-2552627
ఈ-మెయిల్: touristcare.uttarakhand@gmail.com

ఉత్తరాఖండ్ పర్యాటక అభివృద్ధి బోర్డు
పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ్ పర్యటన్ భవన్, ఒఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గడీ కంట్, డెహ్రాడూన్
uttarakhandtourism.gov.in | /UttarakhandTourismOfficialPage | /UTDBofficial | /uttarakhand_tourismofficial | Uttarakhand Tourism



గురువారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో సిఎం, డిసిఎం, స్పీకరు, అధికమంత్రులతో దుర్యోధన వేషధారణలో రఘురామ

# వినోదం ఒక సందేశం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు

### ఆకట్టుకున్న దుర్యోధన పాత్రలో రఘురామ, బాలచంద్రుని పాత్రలో మంత్రి దుర్గేష్‌లు

**విజయవాడ,మార్చి20.ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలు వ్యక్తిగత సంబంధాలను, ప్రేమానుబంధాలను దెబ్బతీసేవిగా ఉండకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు. ఒకప్పుడు సభ్యులంతా ఆప్యాయంగా పలకరించుకునేవాళ్లం. మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఓ అంశంపై నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమోషన్‌లో బల్ల గుద్ది చెప్పాను. చెన్నారెడ్డికి కోపం వచ్చి బల్ల ఎందుకు గుద్దావు...ఏమనుకుంటున్నావు నువ్వు అని నన్ను ప్రశ్నించారు.గుద్దుతాను ఏం చేస్తారు అని నేను కూడా గట్టిగా ప్రశ్నించగానే వెంటనే కూర్చున్నారు. అసెంబ్లీ అనేది ప్రజలకు జావాబుదారీతనంగా ఉండాలి తప్ప ప్రతిపక్షాలకు. అసెంబ్లీలో మనం మాట్లాడే ప్రతి మాట రాష్ట్రం మొత్తం వెళ్తుంది. గతేడాది వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ప్రజలు టీవీలు కట్ చేశారు వారి బూతులు వినలేక.కానీ ఇప్పుడు గర్వంగా చెప్తున్నా...కౌరవ సభ గౌరవ సభగా మారింది. ప్రజలకు కావాల్సింది సమస్యల పరిష్కారం. ఎప్పుడూ చూడని విధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. అసెంబ్లీ కూడా అర్థవంతంగా జరిగింది ఎన్డీయేలో ఉండే ఎమ్మెల్యేలంతా శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండాలి. ప్రజలకు కావాల్సింది చేసి వారికి వివరించి చేసినదాని గురించి వివరించాలి.కూచిపూడి నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. ఆ గ్రామాన్ని, ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తే ఎవరైనా వచ్చి నేర్చుకుంటే అది ప్రపంచమంతా వెళ్తుంది. త్వరలో ప్రధాని సభలో కూచిపూడి నాట్య ప్రదర్శనకు అవకాశం కల్పిస్తాం. మనకు రెండు వారసత్వాలు ఉన్నాయి..ఒకటి కూచిపూడి నాట్యం, రెండు వెంకటేశ్వరస్వామి. నా జీవితంలో ఎప్పుడూ లేని విధంగా బాగా వినోదం పొందాను. వచ్చే ఏడాది కూడా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు హాజయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన సభ్యులకు అవార్డులను,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అందజేసారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పిన డైలాగులువినగానే ఎన్టీఆర్ గుర్తొచ్చారు. ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు బ్రహ్మాండంగా నటించారు.కార్యకర్త నాయకుడిని ఎలా అడుగుతాడో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కూడా అలాగేఅడిగారు. ఆంజనేయులుకూడా ఎమ్మెల్యే ఎలాస్పందించాలో అలాగే స్పందించి నటించారు.(నవ్వుతూ) కానీ ఈతంతు ఇప్పుడు లేదు ఒకప్పుడు ఉండేది. ఎమ్మెల్యేలంతా ఈ విధంగా ఉత్సాహంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లే అవసరం ఉండదు. అందరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం..ఎవరిపైనా ఒత్తిడి ఉండదు. అవసరమైతే హెల్త్ బడ్జెట్ తగ్గించి ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్ బడ్జెట్ పెంచండి(గట్టిగా నవ్వుతూ). బాగుందన్నారు.పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ బాల చంద్రునిగా అద్భుతంగా నటించారన్నారు.ఈ కార్యక్రమాలు మనస్సును ఉత్తేజ పరిచాయన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వినోదం మనకు ఇంధనం లాంటిది.ఆటలు,కళలు మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయన్నారు. స్పీకరు అయ్యన్న పాత్రుడు శాసనసభ్యులు,శాసనమండలి క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు.మంత్రులు పయ్యావుల కేశవ్,నారా లోకేష్‌లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో ప్రధాని మోడీ, మాజీ స్పీకర్ శివరాజ్ పాటిల్, బిజెపి నేత అర్చనా పాటిల్ తదితరులు

# అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్నపాత్రుడు ఆమోదం

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్న పాత్రుడు ఆమోదం తెలిపారు. ప్రతి కమిటీలో ఛైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులతో కలిపి మొత్తం 7గురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయ్యన్నపాత్రుడు ఛైర్మన్‌గా నిబంధనల కమిటీ ఏర్పాటైంది. ఇందులో అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ధర్మరాజు, గద్దె రామ్మోహన్, కళావెంకట్రావు, సుజనా చౌదరిలో సభ్యులుగా ఉంటారు. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు ఛైర్మన్‌గా ఏర్పాటైన వినతుల కమిటిలో గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్‌మోహన్‌రావు, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజులు సభ్యులుగాఉంటారు. మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ నేతృత్వంలో సభా హక్కుల కమిటీ ఏర్పాటుకాగా అజితి గజపతిరాజు, బండారు సత్యానందటరావు, బుగ్గల దస్తగిరి, పి.ధర్మరాజు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మామిడి గోవిందరావు ఉంటారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఛైర్మన్‌గా ప్రభుత్వ హామీల కమిటీని నియమించారు. అమిలినేని సురేంద్రబాబు, దామచర్ల జనార్ధన్, గిడ్డి సత్యనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, కె.ఎస్.ఎన్.రాజులు సభ్యులుగా ఉంటారు. సీనియర్ నేత డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఛైర్మన్‌గా ఏర్పాటైన నైతిక విలువల కమిటీ లో బత్తుల బలరామకృష్ణ, భాష్యం ప్రవీణ్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరావులు సభ్యులుగా ఉంటారు.

**శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా**

ఎపి శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. 15 రోజుల పాటు జరిగిన శాసనసభా సమావేశాల్లో మొత్తం 85 గంటల 55 నిముషాలు ప్రజా సమస్యలపై చర్చించారు. మొత్తం 113 నక్షత్రపు గుర్తు ప్రశ్నలు లేవనెత్తారు. 2 స్వల్పకాలిక చర్చలు జరగగా, 9 బిల్లులకు ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 5 లఘు చర్చలు, ఒకప్రభుత్వ తీర్మానం జరిగాయి. సహకార బ్యాంకుల అవకతవలపై సభా సంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష నాయకుల వ్యవహార శైలిపై స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

# నెత్తురోడిన దండకారణ్యం

>> సరిహద్దు గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అంద్రి అటవి ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఎదురుకాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో అగ్రనాయకులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. భారీ నగదు స్వాధీనం చేసుకున్నామని ఎకె 47 రైఫిల్ ఇన్సాస్ ఎస్ఎల్ ఆర్‌తోపాటు సెమీ ఆటోమిటిక్ వెపన్స్ మందుగుండు సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కాంకేర్ నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులో జరిగిన మారో ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతిచెందారని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి.గత ఏడాది (2024)లో 934 మంది మృతిచెందగా 1045 మందిని అరెస్టు చెయ్యాగా అనేక మంది లొంగిపోయారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 105 మంది ఎన్ కౌంటర్లలో మృతిచెందగా పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం కావడంతో అడవిలో నక్సల్స్ మరింత గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి.

# రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులు

>> చేసారు. లెల్యాండ్ మొదటి ఫెజ్‌లో ఇక్కడ 600మందికి ఉద్యోగాలు ఇవ్వగా, సంవత్సరానికి 2400 బస్సులు తయారు చేస్తుందని, రెండవఫెజ్ నిర్మాణం పూర్తయితే 1200 మందికి ఉద్యోగాలు లభించటంతో పాటు ఏడాదికి 4800 బస్సులను తయారు చేస్తుందన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తమిళనాడుకు చెన్నై, కర్నాటకకు బెంగుళూరు, తెలంగాణాకు హైదరాబాద్‌లు ఉన్నాయని, మన రాష్ట్రానికి ఏముందన్న ప్రశ్నకు మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ఉన్నారని ఆయనే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తి స్థాయిలో పరిశ్రమలు ఏర్పాటవుతాయని లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో యువ అధికారులు ఉన్నారని, 50శాతం మంది తొలిసారి శాసనసభ్యులుగా గెలుపొందారని వారి సహకారంతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. ఇక్కడ పారిశ్రామికవేత్తల కష్టసుఖాలు తెలిసిన ఎన్ఆర్ఐ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని లోకేష్ యువతకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మంత్రులు టిజి.భరత్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, హిందూజా అధ్యక్షులు షోమ్ అశోక్, లేల్యాండ్ చైర్మన్ ధీరజ్ హిందూజా, లేల్యాండ్ యండి షేను అగర్వాల్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఆర్టీసి యండి ద్వారకా తిరుమలరావు ఏపిఐఐసి చైర్మన్ రామరాజు, యండి అభిషిక్త్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు హనుమాన్ జంక్షన్‌లో లోకేష్‌కు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న లోకేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.

# తిరుమలలో సిఎం చంద్రబాబు

>> వితరణ చేస్తారు. ఉదయం 11గంటలకు తిరిగి పద్మావతి విశ్రాంతి గృహం చేరుకుని అక్కడ నుండి తిరుగుప్రయాణమవుతారు.ప్రతి ఏటా చంద్రబాబు మనవడు పుట్టినరోజున అన్నప్రసాదానికి విరాళాలివ్వడం తెలిసిందే. ఈ ఏడాది కూడా అదేసాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. మహద్వారం నుండి ప్రవేశం ఉన్నా ఆయన ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుండే ఆలయంలోనికి చేరుకోనున్నారు.

**భారీ భద్రత నడుమ సిఎం పర్యటన**

రెండు రోజుల తిరుమలపర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుటుంబం పూర్తిగా పటిష్ట భద్రత నడుమ సాగుతోంది. విశ్రాంతి గృహం వద్ద కూడా పరిమితంగానే జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను అనుమతించారు.సిఎం పర్యటన ప్రాంతాల్లో పూర్తిగా మీడియాను నిషేధించారు. ఆలయం సమీపంలో గొల్లమండపంపైనే మీడియాప్రతినిధులు వేచివుండాలని, ఆ తరువాత ఎక్కడా కూడా అనుమతిలేదని సిఎం భద్రత సిబ్బంది ఆదేశాలమేరకు సహకరించాలని తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. పూర్తిగా సిఎం కుటుంబంతో కలసి దేవుని దర్శనానికి రావడంతో మీడియాతో కూడా ఎక్కడా మాట్లాడటానికి ఆసక్తిచూపడంలేదు. సిఎం వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఉన్నారు.

# విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్తపాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విశాఖపట్నంలో సినీ పరిశ్రమ అభివృద్ధి గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలనచిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి కూటమి ప్రభుత్వం రాగానే సిఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు.

ఎపి వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంద్వారా లేక పిపిపిమోడల్ స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# ఆగిపోయిన 94 కేంద్ర పథకాలు

>> న్యత కింద 74 పథకాలను రివైవ్ చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు.పయ్యావుల ప్రసంగిస్తుండా మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ అడ్డుపడ్డారు.పయ్యావుల వాదనతో పూర్తిగా ఖండించారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. పెట్టుడిదారులకు సంబంధించిన పూర్తి వివరాలు చెబితే సంతోషించే వాళ్లమన్నారు. 60 శాతం ఎంవోయూలు వివిధ దశల్లో ఆగిపోతాయన్నారు బదులుగా పయ్యావుల మాట్లాడుతూ. దావోస్ పర్యటన తర్వాత చాల ప్రోసెస్ చేశాం కాబట్టే బిల్ గేట్స్ ఇక్కడి వరకు వచ్చారు. ఒక్క ఫోన్ కాల్‌తో అమర్ రాజా తరలివెళ్లింది..మేము రాజకీయాల్లోకి వెళ్లదలచుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో ఏదో సాధించాం అని వైఎస్సార్సీ సభ్యులు చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతిమంగా నాలుగేళ్ల తర్వాత ప్రభుత్వం ఏం చేసిందని ప్రజలకు చెప్పుకోగలగాలి..ఈ దశలో మా ప్రభుత్వం వచ్చాక పారిశ్రామిక అభివృద్ధికి కట్టుబడి ఉంది.అమరావతిని వీళ్ల హయంలో నాశనం చేశారన్నారు. వైకాంగ్రెస్ అరాచకాలకు కళ్లముందు కనబడుతున్న సాక్ష్యం అమరావతి అన్నారు. రైల్వే జోన్‌కి భూములు కూడా ఇవ్వని వాళ్లు ప్రధాని వచ్చి శంఖుస్థాపన చేస్తే మా ఘనత అని చెప్పుకుంటున్నారు... శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమల పెట్టుబడులకు కులం, మతం, వర్గం ఉండదన్నారు. విశాఖ ప్రధాని శంకుస్థాపన ప్రాజెక్టులన్నీ వైకాంగ్రెస్ హయాంలో తెచ్చినవేనన్నారు. ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వీళ్లు రాగానే తెచ్చారా.. మేము అనుమతి తీసుకున్నామా.. కనుక్కొని మాట్లాడాలి అంటూ బొత్సా విరుచుకుపడ్డారు. భూములు కేటాయించి అనుమతులు తీసుకుంది మా ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం వచ్చిన పదినెలల్లోనే అన్ని అనుమతులు తీసుకురావడం సాధ్యమేనా అన్నారు. మీకు ఆ అనుమతులు ఎలా వచ్చాయో మీకు తెలియదా అన్నారు. ప్రతీ దాన్ని రాజకీయాలు మాట్లాడాలంటే మేముమాట్లాడగలమన్నారు. మా ప్రభుత్వహయాంలో జరిగిందే మేంచెబుతున్నామన్నారు.

# బ్రిటన్ అవార్డు

>> చారు. లండన్‌లోని యుకె పార్లమెంట్‌లో ఈనెల 19న ఒకప్రత్యేక కార్యక్రమంలో అవార్డును బహూకరించారు. చిరంజీవి సోదరుడు ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ తన సోదరునికి అభినందనలు తెలిపారు. చిరంజీవిని తాను అన్నగా కాకుండా ఒక తండ్రిగా భావిస్తానని పేర్కొన్నారు. తన జీవితంలో హీరో తనకు తన అన్న చిరంజీవేనని పవన్‌పోస్టు చేసారు. హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన ఈఅవార్డు ప్రధాన వేదకలో ప్రముఖులు ఎంపిలు మంత్రులు అందరూ పాల్గొన్నారు. వీరిలో నవేంద్రమిశ్రా, సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి తె.4.25
జ్యేష్ఠ రా.1.45
వర్జ్యం తె.5.38-7.23
దు.ఉ.8.45-9.33, 2) మ.12.47-1.35
శుభసమయం : ఉ.5.00-6.00,
సా.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సోదరులతో అకారణంగా విరోధాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**వృషభం:** రుణబాధలు ఎదురై చికాకులు పెట్టిన నిదానంగా ముందుకు సాగుతారు. వస్తువుల కొనుగోలు.

**మిథునం:** విలువైన వస్తువులు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. శుభవార్తలు.

**కర్కాటకం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల సాయం అందుతుంది.

**సింహం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కన్య :** పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వస్తు, వస్త్రా లాభాలు పొందుతారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయై ఊరట చెందుతారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్తమిత్రులతో పరిచయాలు.

**ధనుస్సు:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# దొంగచాటుగా వచ్చి సంతకాలు చేసి సభకు డుమ్మానా?

## వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై అయ్యన్న అసహనం

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వైకాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనాచూశారా? అంటూ సభ్యులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఎవరికి కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు ఆకేపాటి అమర్నాథ్, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించినప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. ఇక వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల్లో పలువురు అసెంబ్లీకి వస్తునే ఉన్నారు. లాబీల్లో తిరుగుతూ తమకు ఇటు మండలి, అటు శాసనసభకు దగ్గరగా కేటాయించిన గదిలో వెయిట్ చేయడం, అధికారులతో మాట్లాడటం వంటివి జరుగుతున్నాయి.వీరి సభలోకి వెళ్తున్నారా అనే దిశలో వ్యవహరిస్తున్నారు. అయితే కొందరు ఎంఎల్‌ఏలు తమ పార్టీ ఎంఎల్‌సీలతో కలిసి ముచ్చటిస్తూ కన్పిస్తున్నారు. చూపరులకు అనుమానం కలిగే విధంగా అసెంబ్లీ ఎంట్రెన్స్ దగ్గరల్లో వైకాంగ్రెస్ సభ్యులు ఒకరిద్దరు గతంలో తమ పార్టీలో ఉండి,ఇప్పుడు టిడిపి నుంచి గెలిచిన వారితో నవ్వుతూ మాట్లాడుతున్నారు.

# సిఐడి కస్టడీకి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీ విధించారు. ఈ మేరకు విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ కేసులో ఆయన ఏ71గా ఉన్నారు.వల్లభనేని వంశీ ఈ కేసులో నిందితునిగా అరెస్టయి విజయవాడ సబ్‌జైలులో ఉన్నారు.గతంలో ఆయనను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుని విచారించారు.సీఐడీకి తాజాగా మూడు రోజుల రిమాండ్‌కు ఇవ్వడానికి కోర్టు అనుమతినిచ్చింది.

# ఎస్సీ వర్గీకరణ అమలు

>> ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసింది. ఎస్సీ కోసం రూ.8400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల మాదిగా సామాజిక వార్గలకు దామాషా ప్రకారంనిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పిపిపి విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పి4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు చేస్తాం అని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపిలో 2047కి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15 శాతం వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5 ఉంది. వైఎస్సార్సీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. మోడీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఎపిని నెంబర్ వన్ చేయాలన్నది నాఆలోచన. సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 టార్గెట్‌గా ముందుకెళ్తున్నాం. మనం అధికారంలోకి వచ్చి 9 నెలవుతుంది. ఇప్పటికే పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం,వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ తెచ్చేందుకు సబ్ కమిటీ వేసి అధ్యయనం చేస్తున్నాం. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. గీత కార్మికులను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేశాం. అదనంగా రూ.50 వేలు ఇంటికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. గత ఐదేళ్లలో మద్యం మాఫియా నడిపారు. నాశిరకం బ్రాండ్లు తెచ్చారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రక్షాళన చేశాం. అప్పటికి 5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందిస్తాం. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు , మరుగుదొడ్లు, సోలార్ పవర్ , కరెంటు కనెక్షన్, గ్యాస్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం. ఉగాది రోజున పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. పి4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ. 650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ. 30 కోట్లు ఖర్చయింది. ప్రభుత్వ భవనాలకు వైఎస్సార్సీ రంగులు వేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు, గుడులకు, చెట్లకు కూడా పార్టీ రంగులు వేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపైనా బొమ్మలు వేశారు. ఇవన్నీ తీసి ఎవ్వరి బొమ్మలు లేకుండా హక్కుదారుల ఫోటోలతో ఇస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బిపిసిఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్క్ మంజూరయ్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీహబ్‌గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7లక్షల 50 వేలమంది ఉద్యో గాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టిసిఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ. 3వేలభృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రియింబర్స్ మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం విద్యాశాఖలో రూ. 6,500 కోట్లు బకాయిలు పెట్టింది. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కల్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాను. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నారు. ప్రజలకు,జాతికి సేవచేసినవారిపేర్లను పథకాలను పెడుతున్నం. మెగాటీచర్లుపేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.

**మండలంజిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ :**

రాష్ట్రంలోని 686 మండలాలకు సంబంధించి బలాలు, అవకాశాలు గుర్తించాం. మండల స్థాయిలో ప్రాథమిక రంగంపైనా, కీ గ్రోత్ ఇంజిన్స్ పైనా దృష్టి పెట్టాం. 2028-29 కల్లా విభాగాల వారీగా ఐదేళ్ల లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో ఇవి రూపొందించాం. రాష్ట్రంలోని 26 జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక వ్యూహాలు అమలుచేస్తున్నాం. మౌలిక వసతులు, ఇండస్ట్రియల్ కారిడార్లు అభివృద్ధి చేయడంతో పాటు... వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, గవర్నెన్స్‌కు గమ్యాలన్నారు.ఈ విజన్ డాక్యుమెంట్‌లో సుస్పష్టంగా ఉన్నాయి.

# కేంద్రప్రభుత్వ సిబ్బంది హిందీ భాషలో పనిచేయాలి

## డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా




గురువారం రాజభాష అమలుకై కృషి చేసిన రైల్వే సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేస్తున్న అధికారులు

**గుంతకల్లు రైల్వే,మార్చి 20,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ రాజభాష అయిన హిందీ భాష అమలుకై కృషి చేయవలసిన బాధ్యత ప్రతి కేంద్ర ప్రభుత్వ సిబ్బందిపై ఉందని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో గురువారం హిందీ భాషా త్రైమాసిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజభాష నియమ, నిబంధనల మేరకు అధికారిక కార్యకలాపాలలో ఉత్తర,ప్రత్యుత్తరాలను హిందీభాషలో తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. డివిజన్ పరిధిలో హిందీ భాష అమలుకై విశేష కృషి చేసిన 51మంది సిబ్బందికి డిఆర్ఎం గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ప్రశంసాపత్రాలు అందచేశారు. సమావేశంలో గతిశక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్, అదనపు రాజభాష అమలు అధికారి బి రామక్రిష్ణ, రాజభాష అధికారి మహేష్ కుమార్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌చే 'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి మరియు గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. శ్రీమతి తేజస్వి పొడపాటి మాట్లాడుతూ, సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. 2025 ఏప్రిల్ 4న రాజమండ్రి, లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుంది.

## గజల్ చారిటబుల్ ట్రస్ట్ 23న ఉగాది పురస్కారాలు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వావసు నామ ఉగాది పండుగకు" స్వాగతం పలుకుతూ మార్చి23 సాయంత్రం విజయవాడ శ్రీ ఘంటశాల వెంకటేశ్వర రావు సంగీత కళాశాలప్రాంగణంలో తెలుగునూతన వత్సరాది శుభాకాంక్షలు నిర్వహిస్తున్నారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలు అందజేస్తారు. వివిధ రంగాలలో విశేషమైన కృషి చేసిన సేవా మూర్తులకు " ఉగాది ప్రతిభా సేవా పురస్కారాలు" ప్రదానం చేస్తున్నారు. ఆ రోజు డాక్టర్ గజల్ శ్రీనివాస్ "గజల్ గానం" కూడా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## మే 31లోగా హంద్రీ-నీవా లైనింగ్ పనులు పూర్తిచేస్తాం

**-తెలుగుగంగ ప్రాజెక్టు, హెచ్‌ఎన్‌ఎస్ సిఇ వరప్రసాద్**


పనులు పరిశీలిస్తున్న సిఇ వరప్రసాద్, అధికారులు

**మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త :** హంద్రీ-నీవా కాలువ నీళ్ళతో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌కు శాశ్విత తాగునీటి ఎద్దడి పరిష్కారంతో పాటు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని తిరుపతి తెలుగుగంగ ప్రాజెక్ట్, హెచ్‌ఎన్‌ఎస్ ఇన్‌చార్జ్ సిఈ వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన హెచ్‌ఎన్‌ఎస్ ఎస్‌ఈ విఠల్‌ప్రసాద్, ఈఈలు, డిఈలతో కలసి హంద్రీ-నీవా కాలువలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించారు. తొలుత కుప్పం బ్రాంచ్ కెనాల్ పరిశీలన అనంతరం మదనపల్లె సమీపంలో జరుగుతున్న పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి హంద్రీ-నీవా కాలువ గట్టున, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ వద్ద పనులకు సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబ్యూషన్‌ను పరిశీలించారు. అనంతరం సిఈ వరప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ మే 31లోపు లైనింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. లైనింగ్ పనులు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసు కోవడం జరుగు తుంద న్నారు. లైనింగ్ పనులు పూర్తి కాగానే శ్రీశైలం జలాశయాల ద్వారా ఈ ప్రాంత చెరువులకు నీరు మళ్ళించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖామంత్రి నిమ్మల రామానా యుడులు ఇచ్చిన టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేస్తామన్నారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్‌వారు అధునాతనమైన మిషనరీతో ఈ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి నీటి ఆధారం లేని వర్షాధార ప్రాంతమైన తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు హంద్రీ- నీవా జలాల నుంచి నీటిసమస్యను పరి ష్కరిస్తామన్నారు. లైనింగ్ పనులు చేపట్టడం వల్ల కాలువలో నీటి ప్రవాహం వేగవంతంగా ఉంటుందన్నారు. లక్ష్యం దిశలో వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం గుంటివారిపల్లె, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులను, కాట్లాటపల్లె వద్ద నిర్మించిన స్వరంగ మార్గాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెచ్‌ఎన్‌ఎస్ ఎస్‌ఈ ఆర్.ఉదయ్‌ప్రసాద్, ఈఈ రాజగోపాల్, నీలకంఠారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ చంద్రశేఖరయ్య, డిఈ గోపాల్, జేఈలు, ఎన్‌సిసి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహుని సన్నిధిలో నిలవుదోపిడి ఇచ్చిన బంగారం కాజేసే యత్నం!

**- ఆలయ అర్చకుడు ప్రశ్నించడంతో మాయమైన ముడుపు మూట ప్రత్యక్షం**

**- బంగారం మాయం వెనుక కొందరు ఉద్యోగుల హస్తం?**


అర్చకుడి సమక్షంలో నగలను ఇచ్చిన భక్తురాలు

**ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహుని ఆలయంలో ఒక భక్తురాలు నిలువు దోపిడి ఇచ్చి స్వామివారికి హుండీ ద్వారా సమర్పించిన నగల మూటను (రూ.5 లక్షలు విలువ) కొందరు ఆలయ సిబ్బంది కాజేసే యత్నం చేయగా ఆలయానికి చెందిన ఒక అర్చకుడి అప్రమత్తతో సదురు ముడుపు తిరిగి శ్రీవారికి చేరింది. ఈనెల 18వ తేదీన ఆలయంలో జరిగిన హుండీల లెక్కింపు రోజు ఈ ఘటన చోటు చేసుకోగా కొద్దిగా ఆలస్యంగా వెలుగులోకి రాగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంత జరిగినా ఈ ఘటనపై పోలీసులకు పిర్యాదు అందకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 18వ తేదీన మంగళవారం లక్ష్మినరసింహుని ఆలయంలో శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషునాయుడు పర్యవేక్షణలో జరిగింది. ఉదయం మొదలు చీకటిపడే వరకు హుండీ లెక్కింపు కొనసాగగా ఆలయానికి 144 రోజులకుగాను 29.10 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఇదంతా బాగానే ఉన్నా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన మహిళా భక్తురాలు వేలూరు వనజాక్షి ఒకరు శ్రీవారికి నిలువుదోపిడి ఇచ్చిన బంగారు ఆభరణాల మూటను ఆలయ సిబ్బంది కొందరు మాయం చేయాలని ప్రయత్నించి విషయంకాస్తా బయట పడట ంతో తేలుకుట్టిన దొంగల్లా హుండీ లెక్కింపు పూర్తి అయిన తరువాత సదరు బంగారు నగల మూటను ఆలయ అధికారులకు అప్పగించారు. లెక్కింపు కోసం హుండీలను తెరిచిన వెంటనే ఆలయంలో పనిచేసే ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూటను మాయంచేసి ఎక్కడో దాచి పెట్టినట్లు తెలుస్తోంది. సాయంత్రం హుండీ లెక్కింపు పూర్తి అయిన సమయంలో ఆలయంలో పనిచేసే బాలాజీ అనే అర్చకుడు హుండీలో మహిళా భక్తురాలు సమర్పించిన బంగారు నగల ముడుపు మూట ఉండాలి కదా ఎక్కడ కనిపించడంలేదు, లెక్కింపులో కూడా చూపలేదని ప్రశ్నించడంతో అసలు విషయం బయట పడింది. ఆ వెంటనే సదరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూట హుండీ లెక్కింపు హాల్‌లో కింద పర్చిన కార్పెట్ కింద పడిందని తెచ్చివ్వగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు సదరు మూటను అదేరోజు రాత్రి ప్రధానాలయంలోని హుండీలో దగ్గరుండి వేయించినట్లు సమాచారం. లక్ష్మినరసింహస్వామిని ఇంటి ఇలవేల్పుగా కొలిచే మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన వేలూరు రంగయ్య, లక్ష్మిదేవి దంపతులు (వీరు ప్రతి ఏడాది

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో హంసవాహన సేవ నిర్వహిస్తారు) గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన లక్ష్మినరసింహస్వామిను


దర్శించుకున్న అనంతరం లక్ష్మిదేవి ప్రధానాలయంలో నిలువుదోపిడి ఇచ్చి తన ఒంటిపై ఉన్న దాదాపు 5 లక్షల రూపాయలు విలువచేసే బంగారు, వెండి నగలన్నింటినీ ముడపుకట్టి ఆలయ అర్చకుడు బాలాజీ సమక్షంలో ప్రధాన హుండీలో వేసినట్లు సమాచారం.

## డ్వాక్రా రుణాల పేరుతో కోటి రూపాయలు మోసం

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** వైస్సార్ కాలనీలో ఉండే డ్వాక్రా గ్రూప్ కి సంబందించినఆర్.పి రాణి, సివో రాజేష్ టేక్ ఆవర్ గ్రూప్స్ పేరుతో మోసం చేశారంటూ మహిళలు ఆరోపిస్తున్నారు. వైస్సార్ కాలనీ లో నివాసం ఉండే కొందరు మహిళలు దగ్గర టేక్ ఆవర్ గ్రూప్ ఉన్నాయ్ అని నమ్మించి 10 మంది మహిళలుదగ్గర పొదుపు రూపంలో 200000 బ్యాంకు అఫ్ మహారాష్ట్ర లో కట్టింటారు ఆ తరువాత పరిణామాల్లో ఒక్కొక మహిళకు సంబందించిన డాక్యుమెంట్స్ అనేక బ్యాంకుల్లో పెట్టి రెండు రెండు లక్షలు చొప్పున ఆర్.పి రాణి, సివో రాజేష్ తీసుకున్నారని ఆ మహిళలు ఆరోపిస్తున్నారు. అని చెప్పున్నా మహిళలు మహిళల డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టడం లోన్లు ఇచ్చే సమయానికి మహిళలను తప్పించడం ఆ లోన్స్ ని వారే వాడుకోవడం జరుగుతుంది మహిళలు అంటున్నారు. పొదుపు కట్టిన రూ.రెండు లక్షలు మోసం చేసారని బాధిత మహిళలు వాపోతున్నారు. కొంతమంది మహిళలకు నీ డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టాం కాబట్టి లక్షకి 5000 కమిషన్ ఇస్తాము సైలెంట్ గా ఉండండి అని చెప్తున్నారంటున్న మహిళలు. బ్యాంకు లో లోన్ పెట్టిన రూ.20 లక్షలు ఇవ్వకుండా పొదుపు కట్టిన 2 లక్షలు రూపాయలు డబ్బులు కూడా ఇవ్వకుండా మోసం చేశారు అని చెప్తున్నారు.

## మసీదుల్లో ముస్లింల 'పుణ్యరాత్రుల కోసం అన్వేషణ'

**శ్రీకాళహస్తి, మార్చి 20 ప్రభాతవార్త** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొం టున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు



అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. శుక్రవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యాప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు, రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు. శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సోదరులు పవిత్ర దివ్యఖుర్‌ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు. ఈ పవిత్ర రాత్రి కి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు. ''ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్యతను పొందుపరచారు. ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్ర మాసం రంజాన్‌లో ఐదుశుభ రా త్రులున్నాయని పలు గ్రంథా ల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో శనివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. నూర్ ఏ మస్‌జిద్ నందు ఇతికాఫ్ ప్రాధాన్యతను హాఫీజ్ మహమ్మద్‌ఆలీ, జామియా మస్‌జిద్‌లో హాఫీజ్ రేహాన్ వివరించారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగృతం చేశారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంథుల్లో పేర్కొన్నారు. రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జాగృతం చేస్తున్నారు.. ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెలలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు. పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరించారు. చివరి ప్రవక్తకు వారి బంధువులే పెట్టినబాధలను గురించి వివరించారు. అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా)గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనిబంధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు.

## లోకకళ్యాణార్థం కంచిస్వామి విజయసంకల్పయాత్ర

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త** లోకకళ్యాణార్థం, లోకం సుభిక్షం కోసం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయసంకల్ప యాత్రను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రానికి రాగా ఆయనకు శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరఫున ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఘనస్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దంపతులు పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వీధి వద్ద స్వామికి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందుకున్నారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయయాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ఈ మేరకు స్వామి స్వాగతానికి విస్తృత ఏర్పాట్లు చేయటానికి తన సిబ్బందికి ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో చేపట్టే కార్యక్రమాలకు ముందుగా కంచికామకోటి పీఠాధిపతుల అనుమతి పొందే వారు. ఆయనకు పొన్నాలమ్మ గుడి నుంచి జలవినాయకుని వరకు భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయం నుంచి గంగాసదన్‌కు వెళ్ల వరకు ఏర్పాట్లును చేపట్టారు. ఈ కార్యక్రమాలను అన్ని విభాగాలత సమన్వయం చేసుకొనుటకు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇంజనీరింగ్ విభాగం రెడ్‌కార్పెట్, బ్యానర్లుతో పాటు ఇతర ఏర్పాట్లు చేసారు. గురువారం ఉదయం నుంచి ఆలయం పరిసరాల్లో సందడి చోటు చేసుకుది. ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి సారథ్యంలో స్వాగతం ఏర్పాట్లు చేపట్టారు. స్వామిజీ పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓ పి.లోకేష్‌బాబు, సి.నాగభూషణం, డి.లావణ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ బి.వెంకటకృష్ణారెడ్డి ప్రోటోకాల్ ఎఇఓ కె.విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడులు పర్యవేక్షించుటకు ఇఓ బాపిరెడ్డి ఆదేశాలతో సిబ్బంది పర్యవేక్షించారు.: కంచికామకోటి పీఠాధిపతి విజయ యాత్రలో భాగంగా వారం రోజుల పాటు దక్షిణకైలాసంలోని భరద్వాజతీర్థంలో ఉన్న గంగాసదన్‌లో పూజలు జరుపుటకు యాగశాలలను ఏర్పాటు చేసారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి దర్శనం సంతోషంగా ఉంది

**- సినీగాయకుడు మనో**



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు అనందంగా ఉందని సినీగాయకుడు మనో తెలిపారు. గురవారం ఉదయం ఆయన తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని ఆలయంపై కరిమబ్బులు



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవికాలం మొదలవడంతో సూర్యునివేడికి ఉష్ణోగ్రత కూడా అధికంగా నమోదవుతోంది. సప్తగిరులపై తిరుమలలో కూడా ఉదయం 9గంటలకే సూర్యుని ప్రతాపం తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై నల్లటిమబ్బులు కమ్మేశాయి. సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంపై నల్లటి మబ్బులు కమ్మి వాతావరణం కొంత చల్లదనంతో ఆహ్లాదకరంగా మారింది. భక్తులు కూడా కాస్త ఉపశమనం కలిగించుకున్నారు.

## తిరుమలలో పాముల భయం



**తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో ఎండ వేడికి అడవుల్లోని పాములు కూడా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. శేషాచలంలోని పలు రకాల పాములు సంచారం ఉంది. గురువారం మధ్యాహ్నం అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద ఓ దుకాణంలో 8అడుగుల జెర్రిపోతు భక్తులకు కనిపించి భయపెట్టింది. సమాచారం అందుకున్న స్నేక్‌క్యాచర్ భాస్కర్‌నాయుడు అక్కడకు చేరుకుని పామును ఒడిసి పట్టుకున్నాడు. మళ్ళీ అడవిలోనే వదలిపెట్టాడు. అలాగే తిరుమలలో బ్యాంకుల ప్రాంగంణంలో ఆరుఅడుగుల జెర్రిపోతు కనిపించడంతో భక్తులు భయంతో పరుగులుతీశారు. దాన్ని పట్టుకుని అడవిలో వదలిపెట్టాడు. అటవీప్రాంతంలో మధ్యలో కొండ వుండటంతో విషసర్పాలు కూడా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి.


## రాష్ట్ర వ్యవసాయశాఖకు కేంద్రం ప్రశంస

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు రైతు రిజిస్ట్రీలో అతి తక్కువ సమయంలో 38.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయటం లో ప్రదర్శించిన పురోగతిపై రాష్ట్ర వ్యవసాయశాఖకు ప్రశంసలు లభించాయి. డిల్లీ పార్లమెంట్ లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఫిబ్రవరి రెండవ వారపు చివరలో ప్రారంభించినప్పుడు చివరి స్థానాలలో వున్న మన రాష్ట్ర ము ఇప్పటికి 64 శాతం నమోదుతో 38.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేసి దేశములో మూడవ స్థానములో నిలిచిందని తెలిపారు. అక్టోబర్ 24 నెలలో ప్రారంభించిన మధ్య ప్రదేశ్ రాష్ట్రం 73.17 శాతం నమోదుతో మొదటి స్థానం లో నిలిచిందన్నారు. మహారాష్ట్ర 68.02 శాతం నమోదుతో రెండవ స్థానం పొందాయని వ్యవసాయ శాఖ పేర్కొంది .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వెబ్ లాండ్ డేటా ప్రకారం 60 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను ఇవ్వవలసి ఉంటుంది. ఫిబ్రవరి చివరిలో 50 నమోదు చేసి 187 కోట్ల రూపాయల ప్రత్యేక కేంద్ర సహాయం కొరకు ప్రతిపాదనలు పంపా మని తెలుపుతూ , మరో 6.50 లక్షల మంది రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయటం ద్వారా 45 లక్షల సంఖ్యకు చేరుకుని తద్వారా 75 శాతం పూర్తిచేసుకున్న నమోదు ప్రక్రియ కు గాను మన రాష్ట్రమునకు మరో 187 కోట్లు ప్రత్యేక కేంద్ర సహాయం కేటాయింపు జరిగే అవకాశం ఉంది అని డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు తెలిపారు . కాబట్టి రాష్ట్రములోని క్షేత్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని,సరియైన ప్రచారం చేసి మిగిలిన 11 తో వున్న 6.50 లక్షల రైతులకు విశిష్ట సంఖ్యను నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. ఈ నమోదు ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం ప్రశంసకు సహకరించిన అన్ని తరగతుల ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమ ప్రాముఖ్యాన్ని మిగిలిన రైతులకు తెలియచేస్తూ ,వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పముతో రైతు రిజిస్ట్రీ కార్యక్రమమును కేంద్రం చేపట్టిందని తెలిపారు . ఆధార్ తో దేశములోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లు గానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనిక్ కోడ్ విశిష్ట సంఖ్యను కేటాయిస్తారని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ఈ విశిష్ఠ సంఖ్య ఆధారంగానే రైతులకు వర్తింప చేస్తారని తెలియచేసారు .కాబట్టి నమోదు చేయని మిగిలిన సాగుదారులు అందరూ విధిగా రైతు రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని కోరారు.

## ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి :మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యాధునీక వైద్యసేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో అన్ని సేవలు అందుతాయన్నారు. ప్రజలందరికి వైద్యసేవలందించే రూ.25లక్షల వరకు ఆరోగ్యబీమా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారుజప్రతి నియోజకవార్గనికి 100 పడకల మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని పీపీపీ విధానంలో నిర్మించున్నామని దీనికి సంబంధించి రిక్వెస్ట్ ఆఫ్ ప్రపోజల్ సిద్దమవుతోందని శాసనసభ ప్రశ్నోత్తరాల్లో రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య శాలల కొరతపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో వైద్యుల కొతర ఉంది. 300 మంది డాక్టర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చాం. ఇన్‌సర్వీస్ కోటాలో మరో 300 మంది వైద్యులు అందుబాటులోకి వస్తారు అని వెల్లడించారు. పదోన్నతులు లభించిన ముందుకు రాని వైద్యుల విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. రాయదుర్గం ఆసుపత్రిలో వైద్యులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అంతకుముందు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు దారుణంగా ఉన్నాయని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఎంజెపి స్కూళ్లకు రూ. 1210 కోట్లతో సొంత భవనాల నిర్మాణం : మంత్రి సవిత



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో గురుకుల స్కూళ్ల ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఏపీ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎస్.సవిత సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో "ఉల్లాస్"పథకంలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉంటున్న ఎంజేపీ స్కూళ్లకు సొంత భవనాల నిర్మాణం చేపట్టాలన్నారు. ముందుగా 28 భవనాలకు రూ. 1210 కోట్లతో సొంత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని ఈ మేరకు ప్రతిపాదనలు కూడా చేశామన్నారు. రాష్ట్రంలో మిగిలిన ఎంజేపీ స్కూళ్లకు కూడా అంచెలంచెలుగా సొంత భవనాలు నిర్మించను న్నామన్నారు. ఆయా జిల్లా కలెక్టర్లకు ఇప్ప టికే సొంత భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని లేఖలు రాశామని మంత్రి వివరించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తుచేశారు. బీసీ బిడ్డల విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు రాష్ట్రంలో 41 గురుకుల పాఠశాలల ఉన్నాయన్నారు. 2014- 19 మధ్య 65 గురుకులాలను అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేస్తే,

గత ప్రభుత్వం కేవలం 2 గురుకులాలను మాత్రమే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 108 ఎంజేపీ స్కూళ్లలో 106 స్కూళ్లను టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయన్నారు.

## రైలు మార్గం వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహణ

**గుంతకల్లు రైల్వే,మార్చి 20,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే రైలు మార్గాల చీఫ్ ఇంజనీర్ బి క్రిష్ణారెడ్డి గురువారం రాయలసీమ రైల్వే డివిజన్ పరిధిలో రైలు మార్గం సామర్థ్యం, పటిష్టత,వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సికింద్రాబాద్-సూలేహళ్లి (పశ్చిమ)-నాల్వార్(ఉత్తర)-గుంతకల్లు మధ్య రైలు మార్గం సామర్థ్యం,పటిష్టత,130కి.మీల వేగ నిర్ధారణ పరీక్షలను రియర్ విండో ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌హెచ్‌బీ బోగీలో ఓఎంఎస్-2000 మిషన్ ద్వారా రైలు మార్గం పనితీరును రికార్డు చేసి పరిశీలించారు. అనంతరం ఆయన గుంతకల్లు రైల్వే స్టేషన్ యార్డు,తిమ్మనచర్లలోని శాటిలైట్ ట్రాక్ మిషన్ డిపోలలో పర్యటించి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినేట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

వార్త

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో విజయం అంత అధికంగా లభిస్తుంది.

-రోజర్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీ!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకపెద్దలు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీ ఇదీ అనితేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు అడ్డగించేవారు కరవైపోయారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తుంది. దీన్ని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజాధనం వెచ్చిస్తున్నారు. కల్తీని నియంత్రించడం అటుంచి రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ కల్తీ భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అన్నింటికంటే ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసులు, మసాలాలు వంటి నిత్యావసర వస్తువులను కల్తీ చేస్తున్నారు. కల్తీ అడ్డుకట్టకు ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా అమలు గూర్చి పట్టించుకునేవారే లేరు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్‌ఎస్‌ఎస్‌ఐ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. అలాగే ఎన్నో చట్టాలను పట్టించుకోవడం లేదు. 1947లో వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం లాంటివి ఎన్నో అమలుకు నోచుకోవడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా 1954 ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారనే చెప్పొచ్చు. ఇక్కడా, అక్కడా అనికాదు. దేశవ్యాప్తంగా ఈ కల్తీ విజృంభించిపోతున్నది. ఫలితంగా కోట్లాది మంది రకరకాల వ్యాధులకు గురవుతున్నారు. ముఖ్యంగా, గుండె, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మసంబంధిత సమస్యలు విస్తరిస్తున్నాయి. కల్తీకాటుకు ప్రపంచవ్యాప్తంగా యేటా దెబ్బై, ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తుంటే అందులో భారత్‌లో ఐదారు లక్షల మంది వరకు అసువులు బాస్తున్నట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. అన్నింటికంటే బాధాకరం ఈ కల్తీతో మరణించినవారిలో ముప్పైశాతానికి మించి ఐదేళ్లలోపు ఉన్న బాలబాలికలే. ఇటీవల కల్తీతో తయారు చేసిన ఆహార పదార్థాలను భుజించిన హాస్టల్ విద్యార్థులు ఆస్పత్రిపాలవుతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఇక పాలల్లో కల్తీ ఇటీవల బాగా పెరిగిపోయింది. డిమాండ్‌కు తగినట్టు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యం పిండి, యూరియా, గ్లూకోస్, పెర్యాక్సైడ్, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలు తయారవుతున్నట్లు సమాచారం. ఈ కల్తీ పాలను తాగితే అజీర్ణ సమస్యలు ప్రారంభమై కడుపునొప్పితో పాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వైద్యనిపుణులే హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలను దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్ శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణమవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు వాటి పాలను వాడకూడదని డాక్టర్లు చెప్తున్నా అవేమీ పాటించడం లేదు. ఈ పాల ద్వారా చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమవుతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నతన్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా వచ్చాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో ఏదో ప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయట పడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పమంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాలసంగతి దేవుడెరుగు. ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలుచేసేందుకు ప్రయత్నం చేయాలి. అవినీతితోనో, అలక్ష్యంతోనో లేక ఇతర కారణాలతో ఈ కల్తీని నిరోధించకపోతే ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

అదృష్టం నుదుటన లేదు. మానవుడు చేసే కృషిలోనే ఉంది.



ఆస్కార్‌వైల్డ్

ఇతరులు మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. స్వయం కృషితో మనం సంపాదించుకున్నదే శాశ్వతమైనది.



జీన్ ఫ్రాముజాన్

# ప్రజావాక్కు



## అభివృద్ధి అంటే ఇదేనా?

అభివృద్ధి చెందుతున్న దేశంలో పరిశ్రమలు, వాహనాలు ఎక్కువ కావడంతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు. ఈ కలుషితమైన గాలిని పీల్చడంవల్ల కేన్సర్ అనే భయంకరమైన వ్యాధి ప్రజలను పట్టి పీడిస్తోంది. జల కాలుష్యం వల్ల దాహమేస్తే నీళ్లు తాగడానికి భయపడిపోతున్నారు ప్రజలు. గత్యంతరం లేక ప్లాస్టిక్ బాటిల్‌లో నిల్వచేసిన నీళ్లతో తృప్తిపడుతున్నారు. ఈనీళ్లు తాగడంవల్ల ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసినా తప్పడంలేదు. ఇక ఆహార విషయానికొస్తే చాలా వరకు కూరగాయలు, పండ్లు, ఆహార వస్తువులన్నీ ప్లాస్టిక్ కవర్లలోనూ, డబ్బాలలో చేసినవే వాడుకుంటున్నారు. అభివృద్ధిఅంటే పరిశుభ్రమైన గాలి, నీరు, స్వచ్ఛమైన ఆహారం ప్రజలకు అందించడం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సంక్షోభంలో యూరప్

నిజమే యూరప్‌ఇప్పుడు కనపడని సంక్షోభంలో ఉన్నది. అమెరికా విచ్చలవిడి తనపు రూపం ఒకవైపు రష్యా ఆధిపత్య భావజాలం ఒకవైపు. ఏ సంస్థ మూలంగా అయితే యూరప్ ఎదిగిందో అదే మూలనపడ్డ పరిస్థితి మరో వైపు. ఇవన్నీ కలగలిసి యూరప్‌ను సంక్షోభంలోకి నెడుతున్నాయి. సంపన్నదేశాలు చిన్నదేశాలలో పుట్టే గ్రూప్‌లను అంటి నేషనల్ గ్రూప్స్‌గా చూడడం కూడా ఒక కారణం. అవి తమ అస్తిత్వాన్ని నిలుపుకోవడానికి లేదా తమ విలువైన సంపదపైన ఆధిపత్యం వహించకుండా చేయడం గురించి ప్రయత్నిస్తున్నాయి అని అనుకోవచ్చుగా.

-భారత అవినాష్, జనగామ

## ఎపి ఫైబర్‌నెట్ పని తీరు మారదా?

ఎపి ఫైబర్‌నెట్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు తక్షణం ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశించి పది రోజులు దాటినా ఆ సంస్థ నూతన మేనేజింగ్ డైరెక్టర్ ఇంతవరకు వివరాలు అందించిన సమాచారం లేదు! అంటే సంస్థలో పనిచేస్తూ జీతాలు పొందుతున్న వారి వివరాలే సంస్థ వద్ద లేవన్నది సుస్పష్టం! ఇలాంటి అనవసర జాప్యాలు, కాలహరణంతో విసుగు చెంది సంస్థ చైర్మన్ మీడియా ముందు తన అసంతృప్తిని వెళ్లగక్కితే ఆయన పదవి నుంచి వైదొలగే పరిస్థితి కల్పించారు.

-జి.రామకృష్ణ,ముస్తాబాద,కృష్ణా జిల్లా

## బియ్యం బొక్కిన కేసుల పురోగతి ఏది?

రాష్ట్రంలో గతవైకాపా పాలనలో రేషన్ బియ్యం భారీగా పక్కదారిపట్టిన వైనాలు వెలుగు చూశాయి. గత పదినెలలుగా దారి మళ్లించిన బియ్యం నిత్యం పట్టుబడుతున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. అయితే కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వాటి పురోగతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు కానరావడంలేదు. రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి ఈ అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టికేసుల సత్వర పరిష్కారానికి శ్రద్ధ చూపాలి. లేకుంటే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## నింగి నుండి దివికి

భారత సంతతికి చెందిన అమెరికా వనిత సునీతా విలియమ్స్ అంతరిక్ష ప్రయాణం జూన్ 5, 2024 లో ప్రారంభమయింది. తిరిగి అదే నెల 15న తిరిగి రావాలి. కాని ఆమెను, సహచర వ్యోమగామి బుచ్ విల్మోర్‌ను తీసికెళ్లిన బోయింగ్ స్టార్ లైనర్ తిరిగి వచ్చేటప్పుడు పనిచేయడం మానేసింది. అంతే అప్పటి నుండి నాసా వారికి కంటి మీద కునుకు లేకుండాపోయింది. ఎట్టకేలకు అనేక మరమ్మతులు చేసి తొమ్మిది నెలల తరువాత మార్చి 19న భూమి మీదకు తేగలిగారు. గతంలో మన భారతీయ వనిత కల్పనాచావ్లా మూడవసారి 2003 జనవరి నెలలో అంతరిక్షంలోకి వెళ్ళి తిరిగి వస్తూండగా వారి కోలంబియా స్పేస్ షటిల్ పేలిపోయి ఆమెతో పాటు ఆరుగురు క్రూ మెంబర్సు దుర్మరణం చెందడంతో మొత్తం ప్రపంచం దిగ్భ్రాంతి, బాధను వ్యక్తంచేసింది. ఈ వ్యోమగాములకు ఏమవుతుందోనని భయం పట్టుకుంది. భయపడ్డ వారంతా తెలికగా ఊపిరి పీల్చుకోగలిగారు. మన ప్రధాని నరేంద మోడీ గారు సునీతను భారత్‌కు రమ్మని ఆహ్వానించారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

విద్యార్థులకు వేసవి సెలవులు అనగానే సంతోషం. ఈ సెలవులలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలు డ్రాయింగ్‌వంటి సబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేక క్లాసులు అవసరం. ప్రతి గ్రామంలో విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జల పరిరక్షణ అందరి బాధ్యత

**పట్టణాలలో వచ్చే టువంటి మురికి నీటిని పునర్వినియోగించే ఆధునిక పద్ధతులను పునికిపుచ్చుకోవాలి. నీటి ప్రాముఖ్యతను పెంచడానికి ప్రజలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి జలచైతన్యాన్ని పెంచాలి. ప్రస్తుతం శాస్త్రజ్ఞులు భూమిని వదిలి వేరే వేరే గ్రహాలకు వెళ్లి పరిశోధనలు చేయటానికి ప్రధానమైనటు వంటి కారణం భవిష్యత్తులో నీరు గాలి భూమి కాలుష్యం పెరిగి నివసించడానికి ఆమోదయోగ్యంగా లేనటువంటి కానటువంటి గ్రహంగా మారుతుందని తెలిసి భవిష్యత్ తరాల కోసం ఈ వెతుకులాటే ఈ గ్రహ పరిశోధనలకి అన్వేషణ. ఈ అన్వేషణ ప్రస్తుతం భూమి మీద ఉన్న జల వనరులను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికి ప్రయత్నించాలి.**

డాక్టర్ ఎ. భాగ్యరాజ్

ప్రపంచంలోని జంతువులు, మొక్కలు, మానవ మనుగడకు నీరు చాలా ముఖ్యమైనది. ఈ ప్రపంచంలో ఏ వస్తువుకి లేనటువంటి ఒక మహత్తరమైన శక్తి నీటికి ఉన్నది. అది ఎటువంటి మలినములైన వస్తువునైనా శుభ్రపరిచే శక్తి, జంతువులు, మానవుల దాహార్తిని తీర్చే శక్తి, పంటలు పండించడానికి, భవనాలు, కట్టడాలు, అభివృద్ధి పనులకు దోహదపడుతుంది. నీళ్లు పర్యావరణ వ్యవస్థలను, మానవ ఆరోగ్యాన్ని, ఆర్థిక అభివృద్ధిని నిలబెట్టడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. ఇది మానవ శరీరంలో సుమారు 70శాతం వరకు ఉంటుంది. ముఖ్యంగా ఉత్పత్తి రంగానికి, పారిశ్రామికరణకు, వ్యవసాయానికి, శుభ్రపరచడానికి, నీటి నుండి విద్యుత్ శక్తి, భూమి ఉష్ణోగ్రతను స్థిరీకరించడానికి ఉపయోగపడుతుంది. శుభ్రమైన నీరు ఉండడంవలన ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. భవిష్యత్తు తరాలకు శుభ్రమైన మంచి నీటిని అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి నీటి వనరుల పరిరక్షణ బాధ్యతాయుతమైన నిర్వహణ చాలా అవసరం. ప్రస్తుతమున్న సమయంలో పేదవారికి ధనికులకి మధ్య జరుగుతున్న పోరాటంలో ఉన్నవాడు పోషకాలున్నటువంటి నీళ్లు తాగుతుంటే లేనివాడు కలుషితమైనటువంటి, అనారోగ్యానికి కారణమైనటువంటి నీటిని తాగుతున్నారు. ఈ ప్రపంచంలో పేదవాడిగా పుట్టడమే పాపం అయిపోయినట్టు ఉన్నది. ప్రకృతి సిద్ధంగా లభించే టువంటి నీటికి కూడా పోరాడవలసి వస్తోంది. రాబోయే కాలంలో రాజకీయ పార్టీల హామీ పత్రం (మేనిఫెస్టో)లో నీరు ప్రాముఖ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రకృతి సిద్ధంగా లభించేటటువంటి నీరు ప్రస్తుతం వ్యాపారస్తుల్లో అది ఒక కల్పతరువుగా మారిపోయింది. దీనికి ప్రధానమైన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం, వాటి చేతగానితనం, అమలుపరచడంలో ఉదాసీనంగా వ్యవహరించడం. అడవులను, నీటి వనరులను పెద్దపెద్ద వ్యాపారవేత్తలకు అప్పనంగా దోచిపెట్టడం. నీటి కోసం యుద్ధాలుజరగబోయే సమయం అతి దగ్గరలోనే ఉందని పాలకులు గుర్తించి నీటి ప్రాముఖ్యతను, దాని విలువను ప్రజలలో తీసుకువెళుతూ భూగర్భజలాలను ఎలా పెంచాలో, ఉపరితల మంచినీటిని ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలలోఅవగాహనకల్పించాలి. అంతర్జాతీయ నీటిదినోత్సవ ప్రాముఖ్యత ఐక్యరాజ్యసమితి 1993 నుండి ప్రతి సంవత్సరం మార్చి 22న నిర్వహించబడుతున్న ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతపై దృష్టిపెడుతుంది. ప్రపంచ జలదినోత్సవం సురక్షితమైన నీరు అందుబాటులో లేకుండా జీవిస్తున్న 220కోట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటారు. నీటి సంరక్షణ, నీటి ప్రవాహాలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టడం, నీటి సమస్యలకు పరిష్కారాలు కనుక్కోవడం, వాతావరణ మార్పులను తగ్గించడం, హిమానీనదాల నష్టానికి అనుగుణంగా కమ్యూనిటీలు, పర్యావరణ వ్యవస్థలను రక్షించడం, చర్యలు తీసుకోవడం గురించి చర్చిస్తారు. పపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ నీటి అభివృద్ధి నివేదికను విడుదల చేస్తుంది.

యూనెస్కో ప్రస్తుత సంవత్సర నినాదం 'హిమానీనదాల సంరక్షణ'. ఇది భూమి నీటి చక్రాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందున ప్రపంచంలోని హిమానీనదాలను రక్షించాల్సిన తక్షణ అవసరాన్ని చెబుతుంది. వాతావరణ మార్పు హిమానీనదాల ద్రవీభవనాన్ని వేగవంతం చేస్తుండటంతో, మంచినీటి లభ్యత మరింత అనిశ్చితంగా, జటిలంగాను మారుతోంది. అయినప్పటికీ మనం అవసరమైన అత్యవసర చర్యలు తీసుకోవడం లేదు. నేటి ప్రపంచంలో నీరు ప్రాముఖ్యత భూమిలో మొత్తం భూగర్భ జలాలు దాదాపు 23 మిలియన్ క్యూబిక్ కిలోమీటర్లు, కానీ సులభంగా వినియోగానికి అందుబాటులో ఉండేవి కేవలం 0.3శాతం మాత్రమే. ఆరోగ్యకరమైన ప్రతి మానవుడికి



రోజుకి రెండు నుంచి మూడు లీటర్ల నీరు అవసరం. ఒక నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 220 కోట్ల మందికి సురక్షితమైన తాగునీరు లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం అభివృద్ధిచెందుతున్న దేశాలలో 80 శాతం వ్యాధులు నీటిద్వారానే సంక్రమిస్తున్నాయి. భూమిపైన లభ్యం అవుతున్న నీటిలో 70శాతం నీరు వ్యవసాయానికి, పరిశ్రమలకు 20శాతం, ఆహార వ్యవసాయసంస్థ ప్రకారం కిలో గోధుమకు 1,800 లీటర్లు, కిలోబియ్యానికి 2,500 లీటర్లు, ఒక ఆపిల్‌కు 70లీటర్లు, గ్లాసుపాలకు 200లీటర్లు కావాలని అదేవిధంగా యూనెస్కో లెక్కలప్రకారం పరిశ్రమల రంగంలో ఒక కిలోకాటన్ వస్త్రానికి 10,000లీటర్లు, కారుకి 40,000 లీటర్లు, మైక్రోచిప్‌కు 35లీటర్లు అవసరమోతాయి అని వెల్లడించింది. ప్రపంచంలో అత్యధిక నాణ్యత గల తాగునీరు కలిగిన దేశాలు అమెరికా, ఇటలీ, సింగపూర్, కెనడా, జర్మనీ వందకు 10098 శాతం పైన ఉంటే మన దేశంలో 25.8 శాతంతో దేశం వారీగా నీటి నాణ్యతలో సుమారుగా చివరి 1015 మధ్యలోస్థానంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. ప్రపంచ జనాభాలో 18శాతం ఉన్న భారత దేశంలో ప్రపంచ మంచినీటి వనరులు కేవలం 4 శాతం మాత్రమే ఉన్నాయి. దీని వలన పరిశుభ్రమైన తాగునీటి లభ్యత సామాజిక, ఆర్థిక అవసరంగా మారింది. తలసరి నీటి లభ్యతలో ఇది 133వ స్థానంలో ఉంది. ప్రపంచ నీటి వనరులలో 20.1 శాతం ఉపయోగిస్తున్న రెండవ అతిపెద్ద నీటి వినియోగదారు. యాభై సంవత్సరాల క్రితం 3,000 క్యూబిక్ మీటర్ల నుండి నేడు 1,123క్యూబిక్ మీటర్లకు తలసరి నీటిలభ్యత బాగాతగ్గింది. ఇది ప్రపంచసగటు ఆరువేల క్యూబిక్ మీటర్ల కంటే చాలా తక్కువ. జనాభా పెరుగుదల పెరుగుతున్న డిమాండ్ కారణంగా నీటి నాణ్యత నీటి కాలుష్యం ఒక ప్రధాన ఆందోళన. 50,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణ కేంద్రాలు రోజుకు 38,000 మిలియన్ లీటర్ల మురుగునీటిని ఉత్పత్తి చేస్తాయి. కానీ శుద్ధి సామర్థ్యం 11,000 ఎమ్ఎల్‌డి (29శాతం) మాత్రమే. 2050 నాటికి, పట్టణ వ్యర్థ జలాలు 100,000 ఎమ్ఎల్‌డి కంటే ఎక్కువగా ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాలు మరో 50,000ఎమ్ఎల్‌డిని జోడించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా, 70శాతం మంచి నీరు వ్యవసాయ వినియోగానికి, పరిశ్రమ వినియోగానికి (20శాతం కంటే తక్కువ). గృహ (లేదా మునిసిపల్) వినియోగానికి (సుమారు 12శాతం) ఉన్నాయి. నీటిపారుదల కోసంఉపయోగించే మొత్తం నీటిలోభూగర్భజలాలు25శాతం గృహ అవసరాల కోసం ఉపసంహారించబడే మంచినీటిలో సగం సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వాలు ప్రజల భాగస్వామ్యం బాధ్యతలు 2025-26 కేంద్ర బడ్జెట్లో తాగునీరు పారిశుద్ధ్య శాఖకు కేంద్రం 74,226 కోట్లు కేటాయించింది. దీనిలో ఎక్కువ భాగం గ్రామీణ గృహాలకు కుళాయి నీటి కనెక్షన్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్న జల్ జీవన్ మిషన్కు కేటాయించబడింది. ప్రస్తుతం ఉన్న ఆధునిక కాలంలో ప్రభుత్వాలు అటవీ భూములను ఆధునిక పారిశ్రామికవేత్తలకు తన అనుయాయులకు ప్రభుత్వ భూములను, అటవీ భూములను అప్పనంగా కట్టబెడుతుంది. మంచి నీరు కావాలంటే అటవీపైనే ఆధారపడవలసిన ప్రస్తుత పరిస్థితులలో అడవులను కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు మంచి నీటిని అందించగలము. ప్రస్తుతమున్న ప్రభుత్వాలు అటవీ భూములను పెంచకపోయినా పరవాలేదు కానీ ఉన్నటువంటి అటవీ భూములను కాపాడుకోవడమేసరైనమార్గం. ప్రస్తుత కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం గణనీయంగా పెరగడంతో చెరువులో కాలువలు కొండలు, గుట్టలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ప్రభుత్వాలు, అధికారులు నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ప్రపంచ బ్యాంకు ఒక నివేదికలో మనదేశంలో సరైననీటి సరఫరా పారిశుద్ధ్యం లేకపోవడంవల్లఏటా 25వేలకోట్లు నష్టపోతున్నామనివెల్లడించింది. శుభ్రమైన నీరు మంచి ఆరోగ్యాన్ని ఆనందన్నిస్తే, అపరి శుభ్రమైన నీరు అనారోగ్యాన్ని, అల్లకల్లోలానిస్తుంది. ముఖ్యంగా పట్టణాలలో ప్రస్తుతం కడుతున్న భవనాలకు, అపార్ట్మెంట్లకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసిన తరువాతనే అనుమతులు ఇచ్చే విధంగాఉండాలి. పట్టణాలలో వచ్చేటువంటి మురికి నీటిని పునర్వినియోగించే ఆధునిక పద్ధతులను పునికిపుచ్చుకోవాలి. నీటి ప్రాముఖ్యతను పెంచడానికి ప్రజలలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి జలచైతన్యాన్ని పెంచాలి. ప్రస్తుతం శాస్త్రజ్ఞులు భూమిని వదిలి వేరే వేరే గ్రహాలకు వెళ్లి పరిశోధనలు చేయటానికి ప్రధానమైనటు వంటి కారణం భవిష్యత్తులో నీరు గాలి భూమి కాలుష్యం పెరిగి నివసించడానికి ఆమోదయోగ్యంగా లేనటువంటి కానటువంటి గ్రహంగా మారుతుందని తెలిసి భవిష్యత్ తరాల కోసం ఈ వెతుకులాటే ఈ గ్రహ పరిశోధనలకి అన్వేషణ. ఈ అన్వేషణ ప్రస్తుతం భూమి మీద ఉన్న జల వనరులను కాపాడుకోవడానికి, పెంచుకోవడానికి ప్రయత్నించాలి. •

# జాతి వివక్ష రహిత సమాజం సాధ్యమేనా?

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

నాడు దక్షిణ ఆఫ్రికాలో శరీర చర్మ రంగు కారణంగా మహాత్మాగాంధీని తాను ప్రయాణిస్తున్న రైలు నుంచి బయటకు గెంటివేయడం జరిగిన విషయం మనకుతెలుసు. 2020లో తెల్లతోలు పోలీసులతో ఘర్షణలో 46 ఏండ్ల నల్ల తోలు జార్జి ఫ్రాయిడ్ దుర్మరణం పాలుకావడం కూడా విన్నాం. ఇలా నాటి నుంచి నేటి వరకు వర్ణ, జాతి వివక్ష దురాచార, దురహంకారం ప్రపంచాన్ని చుట్టేస్తూనే ఉన్నది. 21 మార్చి 1960న దక్షిణ ఆఫ్రికాలో వర్ణ వివక్ష చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో జరిపిన అమానవీయ పోలీసు కాల్పుల్లో 69 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఈఘటనకు గుర్తుగా ఐరాస తీర్మానం ప్రకారం ప్రతి ఏటా 21 మార్చిన 'అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ రేసియల్ ఎలిమినేషన్ ఆఫ్ డిస్క్రిమినేషన్)'ను పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ జాతి వివక్ష నిర్మూలన దినం ఇతివృత్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై 60వ అంతర్జాతీయ సదస్సు' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వివిధ రకాల వివక్షలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించుట కొనసాగుతున్నది. మానవాళిపై సమానత్వం, సాంస్కృతిక సహనశీలత, జాతి పక్షపాత రహిత ధోరిణి, వివక్ష కానరాని సమాజ స్థాపనల పట్ల మానవాళిపై చైతన్యం కలిగించడమే ఏకైక ఉద్దేశంతో ఈ దినం నిర్వహిస్తున్నారు. జాత్యహంతకారం, జాతి వివక్ష, వర్ణవివక్ష, విదేశీ జాతుల పట్ల వివక్ష, కుల మత విభేదాలు, అంటరానితనం, వివక్షతతో అహంకార పోకడలు నేటి డిజిటల్ ప్రపంచంలో కూడా కనిపించడంతో శోచనీయం. ఏ దేశంలో ఉన్నప్పటికీ మనిషిని మనిషిగా చూడగలిగే రోజులు రావడానికి అనేకఉద్యమాలు జరిగాయి. జరుగుతూనే ఉన్నాయి. ఫైట్ రేసిజమ్ లేదా జాత్యహంకారపై పోరు అనే నినాదం నిత్యం జపించాల్సిన అగత్యం ఏర్పడింది. విశ్వ మానవాళి ఐక్యత మంత్రాన్ని జపిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం సాధిస్తూ, మానవ హక్కుల గీతాలు దాటకుండా నిలబడుతూ, సమానత్వ సాధన దిశగా గట్టి అడుగులు పడే విధంగా మన ప్రవర్తనలు మారాలి. శరణార్థులు, వలసదారుల వేదనలకు సరైన సమాధానాలు వెతికే మహాకార్యం చేపట్టడానికి నడుం బిగించాలి. వ్యక్తిగత గౌరవాన్ని నిలుపుకోవడం, జాతి వివక్షకు తావివ్వకపోవడం, వర్ణ వర్గీకరణను వ్యతిరేకించడం, మానవ హక్కుల చట్టాల ఉల్లంఘనలను తీవ్రంగా తీసుకోవడం, అందరిని సమదృష్టితో చూసుకోవడం, అందరి సంస్కృతులను గౌరవించడం లాంటి చర్యలు వివక్ష రహిత సమాజస్థాపనకు ఉపకరిస్తాయి. వర్ణ, వర్గ వివక్షకు బదులుగా విద్య, వ్యక్తిత్వం, ఉన్నత ఆలోచనలు, నైతిక ప్రవర్తనలు, విషయ పరిజ్ఞానం, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను బట్టి వ్యక్తులను గౌరవించే రోజులు రావాలని కోరుకుందాం. తెల్లతోలు, నల్లతోలు ఆలోచనలను రూపుమాపుదాం. మానవత్వమే మంత్రంగా వివక్ష రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం. •

# డీలిమిటేషన్‌కు సహేతుక ప్రామాణికాలవసరం

జుర్రు నారాయణ యాదవ్

ప్రజాస్వామ్యం రెండు రకాలు. ఒకటి ప్రత్యక్ష ప్రజాస్వామ్యం, రెండు పరోక్ష ప్రజాస్వామ్యం. జనాభా చాలా తక్కువగా ఉన్న ప్రాచీన కాలంలో ఏథెన్స్ లాంటి గ్రీక్ నగరాల్లో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం మనుగడలో ఉండేది. కానీ జనాభా పెరుగుతున్న కొలది ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ఉన్న సవాళ్లను అధిగమించుటకు పరోక్ష ప్రజాస్వామ్యం అంటేప్రాతినిధ్య ప్రజాస్వామ్యం నెలకొల్పబడింది. ఆధునిక కాలంలో ప్రజాస్వామ్యం అంటే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం. దీంట్లో ప్రతినిధులు ఎంపికే కీలకం. ఈ ప్రతినిధుల సంఖ్యను కాలానుగుణంగా జనాభా పెరుగుతున్నట్లుపెంచవలసి వస్తుంది. స్వాతంత్ర అనంతరం మనదేశంలో 1951 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ సభ్యుల సంఖ్యను నిర్ణయించడం జరిగింది. కాలనుగుణంగా ఈప్రతినిధుల సంఖ్యను జనాభాకు అనుగుణంగా పార్లమెంట్లో పెంచుటకుఆర్టికల్ 82 ద్వారా, శాసన సభలో పెంచుటకు ఆర్టికల్ 170 ద్వారా రాజ్యాంగం అవకాశం కల్పించింది. 1951 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో 494 స్థానాలుండగా, 1961జనాభా లెక్కల ప్రకారం 522 స్థానాలకు ప్రతినిధుల సంఖ్య పెరిగింది. 1971 జనాభా లెక్కల ప్రకారం ఈ ప్రాతినిధ్యం 543 స్థానాలకు పెరిగింది. అయితే 70 దశకంలో జనాభా నియంత్రణలో భాగంగా పార్లమెంటు స్థానాల పెరుగుదల పరోక్షంగా జనాభా పెరుగుదలను ప్రోత్సహిస్తుందనే కారణంతో ఇందిరా గాంధీ ప్రభుత్వం 1976 సంవత్సరంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో 25 సంవత్సరాలు పార్లమెంట్, శాసనసభ స్థానాలు పెంచరాదని రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం చేయడం జరిగింది. మళ్లీ 2001 సంవత్సరంలో వాజ్‌పాయి ప్రభుత్వం 84వ రాజ్యాంగ సవరణ ద్వారా మరో 25 సంవత్సరాలు ప్రాతినిధ్యంలో మార్పులు చేయరాదని నిర్ణయించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2026వ సంవత్సరంలో పార్లమెంట్, శాసనసభ స్థానాలు ప్రస్తుత జనాభా ప్రకారం పెంచుటకు నిర్ణయించింది. ఈ నిర్ణయమే ప్రస్తుతం దేశవ్యాప్తంగా దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. ప్రస్తుత జనాభా ప్రకారం డీలిమిటేషన్ ప్రక్రియ చేపడితే జనాభా నియంత్రణలో ముందు వరుసలోఉన్న కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక లాంటి దక్షిణాది రాష్ట్రాలు నష్టపోనున్నాయి. ప్రస్తుతం ఈరాష్ట్రాల్లో 543 పార్లమెంట్ స్థానాలకుగాను 129 స్థానాలతో 24శాతంప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. అయితే ప్రస్తుత జనాభాని పరిగణనలోకి తీసుకొని డిలిమిటేషన్ చేస్తేదక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ప్రస్తుతం 142 కోట్లజనాభాకు 20 లక్షలకు ఒక ఎంపీ స్థానం అనుకున్నా సుమారు775 స్థానాల్లో దక్షణాది రాష్ట్రాల్లో 144 స్థానాల ప్రాతినిధ్యం రావొచ్చు. అయితే ప్రాతినిధ్యం పెరిగినట్లు కనిపించిన శాతం పరంగా



24శాతం నుంచి 19శాతానికి తగ్గుతుంది. జనాభా పెరుగుదలను సమర్థవంతంగా నియంత్రించలేని ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్లో 40స్థానాలు, బీహార్లో 30 స్థానాలు, మధ్యప్రదేశ్‌లో 18స్థానాలు, రాజస్థాన్లో 19స్థానాలు, మహారాష్ట్రలో 20స్థానాలు పెరిగి మొత్తంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాతినిధ్యం 60శాతానికి పెరగవచ్చు. జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోనుండగా జనాభా నియంత్రించలేని ఉత్తరాది రాష్ట్రాలు డిలిమిటేషన్‌వల్ల లాభపడనున్నాయి. ఈ చర్య ఏరకంగా సహేతుకం? జనాభాను నియంత్రించి అభివృద్ధి సాధిస్తూ దేశ జీడిపికి గణనీయంగా తోడ్పడుతున్న దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేకూరుస్తూ, జనాభాను సమర్థవంతంగా నియంత్రించలేని దేశ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో తోడ్పడని ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చడమా?. ఇదెక్కడి న్యాయం? ప్రస్తుత జనాభా ప్రకారమే డీలిమిటేషన్ చేపడితే అది సమైక్య వ్యవస్థ స్ఫూర్తిని దెబ్బతీసే అవకాశం ఉంది. దక్షిణాది ప్రాంతీయ పార్టీలను ఈ చర్య బలహీనపరుస్తూ ఉత్తరాది జాతీయ పార్టీలకు పరోక్షంగా తోడ్పడవచ్చు. రాష్ట్రాల మధ్య నిధుల కేటాయింపుల్లో దక్షిణాది రాష్ట్రాలు వివక్షతకు గురికావాల్సివస్తుంది. ఆ చర్య సుపరిపాలనను నిరుత్సాహపరచవచ్చు. ప్రస్తుత జనాభా ప్రకారమే డీలిమిటేషన్ చేపడితే ఆర్థికసంఘం కూడా రాష్ట్రాలకు నిధుల కేటాయింపుల్లో జనాభాను ఒక ప్రామాణికంగా తీసుకొని దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల్లో కోత విధించవచ్చు. దక్షిణాది రాష్ట్రాలు దేశ జిడిపికి ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చుతూ కేంద్ర నిధుల కేటాయింపుల్లో తక్కువ ఆదాయాన్ని పొందుతున్నాయి. అది ఇంకా బలంగా కొనసాగవచ్చు. ఇప్పటికే ఉన్న ఉత్తరాది రాజకీయ పార్టీల ఆధిపత్యం ఇంకా బలంగా తయారు కావచ్చు. దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటులో సరైన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ ఏర్పాటు వాదం వైపు అడుగులు వేయవచ్చు. ఈ చర్య దేశ ఐక్యతకు, ప్రజాస్వామ్య పరిపుష్టికి నిరోధకంకావచ్చు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 82,170 ప్రకారం డీలిమిటేషన్ ద్వారా ప్రాతినిధ్యం పెరగాల్సిందే. కానీ దానికి తీసుకోనున్న ప్రామాణికాలు సహేతుకంగా ఉండాలి. జనాభా ఒక అంశమే గాని, అదే నిర్ణయాంశం కాకూడదు. జనాభాతోపాటు దేశాభివృద్ధిలో రాష్ట్రాలవాట, విద్యా వైద్యరంగాల ప్రగతిలో రాష్ట్రాల సూచి, మహిళా సాధికారతలో రాష్ట్రాల సూచి, భౌగోళిక అంశాల ప్రాధాన్యత మొదలైన అంశాలని పరిగణనలోకి తీసుకోవాలి. లేదా ప్రస్తుతమున్న ప్రాతినిధ్య శాతంలో మార్పు లేకుండా పార్లమెంట్‌లో స్థానాలు పెంచాలి. లేదా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే రాజ్యసభ స్థానాల్లోనైనా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని పెంచే ప్రత్యేక ఏర్పాట్లు అయిన ఉండాలి. లేదా జనాభా నియంత్రణలో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలు సమాన స్థాయిలు చేరేవరకు 1976 జనాభా లెక్కల ఆధారంగానే ప్రస్తుతం డీ లిమిటెషన్ జరపాలి. డీలిమిటేషన్ ఐక్యతకు దోహదం చేయాలి. డీలిమిటేషన్ దేశంలో ప్రాతినిధ్యం పెంచలేగాని ప్రాంతీయ విభేదాలను సృష్టించరాదు. పెరిగే ప్రాతినిధ్యం ప్రాంతాల మధ్య సమస్యలు పరిష్కరించాలేగాని, ప్రోత్సహించరాదు. ప్రాతినిధ్యం దేశ ప్రజల మధ్య ఐక్యతను బలపరచాలేగాని, బలహీన పరచరాదు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాలు, అన్ని పార్టీల ఏకాభిప్రాయం మేరకు సహేతుకమైన ప్రామాణికాలతో డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టి ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి పరిపుష్టి చేకూర్చాలి. •

# కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

## కంటెంట్ బ్లాక్‌చేసే అధికారం లేదని వాదనలు



**వాషింగ్టన్, మార్చి 20:** ఎలాన్ మస్క్ నేతృత్వంలో నడుస్తున్న సోషల్‌మీడియా వెబ్‌సైట్ 'ఎక్స్' భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 79(3) ప్రకారం చూస్తే ప్రభుత్వ అధికారులకు కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేసే అధికారాలు లేవని పేర్కొంటూ ఈ పిటిషన్ దాఖలుచేసింది. ఐటి చట్టం ఆధారంగా ఎక్స్ మీడియాలాంటి సంస్థలు కొంత చట్టపరమైన రక్షణను కోల్పోతున్నాయని తమకు ఏదైనా చిక్కులు వస్తే న్యాయపరంగా ఒక్కటే ఆధారంగా భావిస్తూ ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకోకుండా కట్టడిచేయాలంటూ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఐటిచట్టంలోని ప్రభుత్వం చెపుతున్న సెక్షన్ ప్రభుత్వానికి తమ వెబ్‌లో కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలను ఇవ్వడంలేదని సెక్షన్ 69(ఎ)ను పక్కనపెట్టి ఈ సెక్షన్ ప్రయోగిస్తున్నారని ఆరోపించింది. కంటెంట్ బ్లాక్‌చేసేముందు 69(ఎ) ఒక సమగ్ర విధానాన్ని తెలియజేస్తోందని ఇదే సుప్రీంకోర్టు 2015లో సింఘాల్ జడ్జిమెంట్‌లో కూడా స్పష్టం చేసిందన్నారు. కంటెంట్ బ్లాక్‌చేయడం అనేది కొన్ని నిర్దిష్టమైన కారణాల ఆధారంగా మాత్రమే జరగాలి. జాతీయభద్రత, రక్షణరంగానికి ముప్పువంటి కంటెంట్లను బ్లాక్‌చేసేముందు సమీక్షచేసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. అందుకు భిన్నంగా సెక్షన్ 79(3)(బి)లో చెప్పిన ప్రకారం అదికార యంత్రాంగానికి ఏకపక్షంగా కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలు ఏమీలేవని సరైన తనిఖీలేకుండా ఏకపక్షంగా బ్లాక్‌చేయడానికి వీలులేదని ఎక్స్ యంత్రాంగం వాదించింది. ఇలాంటి విధానాలు భారత్‌లో అత్యంత తీవ్ర స్థాయిలో సెన్సార్‌షిప్ అమలవుతున్నట్లు తెలుపుతోందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సహయోగ్ పోర్టల్‌లో నమోదుకావాలని ఒత్తిడి చేస్తోందని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆరినడనేషన్ సెంటర్ (14సి) ద్వారా ఐటిచట్టంలోని 79(3)(బి)ని కూడా అణిచివేసేందుకు వీలు కల్పిస్తోందని వాదించింది. సహయోగ్ అంటేనే సెన్సార్‌షిప్ పోర్టల్‌గా మారిందని, వాస్తవానికి ఎలాన్ మస్క్ ఎక్స్ సంస్థ 2021 ఐటి మార్గదర్శకాలన్నింటినీ గౌరవిస్తోందని ప్రత్యేక ఫిర్యాదులు, పరిష్కారవేదికను కూడా ఏర్పాటుచేసిందని చెప్పారు. జస్టిస్ ఎం నాగరప్రసన్న ఈ పిటిషన్‌ను విచారించి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే మళ్లీ కోర్టుకు రావచ్చని సూచించారు. ప్రభుత్వపరంగా ఇప్పటివరకూ ఎక్స్‌పైఎలాంటి ఒత్తిడిలేదని, అలాగేసహయోగ్ పోర్టల్‌లో జాయిన్‌కావాలన్న నిర్బంధంకూడా ఏదీ తీసుకురాలేదన్నారు. తనపిటిషన్‌లో ఎక్స్ ఎలక్ట్రానిక్స్ ఐటి (మైయిటీ) శాఖ కూడా ఇతర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, పోలీసు శాఖలను కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసి కంటెంట్‌ను బ్లాక్ చేయించేందుకు కృషిచేస్తోందని ఆరోపించింది. ఇందుకు ఆధారాలను కూడా కొన్ని బ్లాక్‌చేస్తూ జారీచేసిన ఉత్తర్వులు సమర్పించింది. రైల్వే మంత్రిత్వశాఖ గత ఏడాది ఫిబ్రవరిలో జారీచేసిన ఉత్తర్వులను ఇందుకు జోడించింది.



# భారత్ సుంకాలు తగ్గించే అవకాశం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 20:** భారత్ విధించే ట్యారిఫ్‌లు తగ్గింపు విషయంలో అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారింది. భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేసారు. తాజాగా ఆయన బ్రిట్‌బాట్‌న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌లు తగ్గించే అవకాశం ఉందన్నారు. గతంలోకూడా ఒక సందర్భంలో భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని, అదంతా తన ఘనతే అని చెప్పారు.

భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని విశ్వసిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ తాను మాత్రం ఏప్రిల్ రెండునుంచి వారెంత విధిస్తే మేం కూడా అంటే అమెరికాకూడా అంతే విధిస్తుందని బదులిచ్చారు. ఇటీవలికాలంలో ఆయన ఏప్రిల్‌రెండవ తేదీని లిబరేషన్‌డేగా అభివర్ణిస్తుండటం గమనార్హం. వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో ఇరుదేశాలమధ్య పన్నుల విధానంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్న అంచనాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఒకవేళ పన్నుల తగ్గింపు నిర్ణయం వెలువడితే అది భారత ఆర్థికవ్యవస్థపై వాణిజ్య మిగులు, ఫైనాన్షియల్ మార్కెట్లపై ప్రభావం చూపించింది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులు ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారీ పోటీని ఎదుర్కొంటాయి. దీనితోపాటు భారతప్రభుత్వానికి పన్నులు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. ట్రంప్ భారత్‌లో పన్నుల విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. గతంలో కూడా ఆయన మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌ల కింగ్ అన్న మాటలు కూడా ఉన్నాయి. భారత్ అమెరికా వాణిజ్యలోటు 100 బిలియన్ డాలర్లు ఉందని కూడా ఆయన ప్రస్తావించారు.

అయితే భారత్ విదేశాంగమంత్రి జైశంకర్‌మాత్రం మీరునమ్మినా నమ్మకపోయిన ఆసుంకాలు ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని మీరు గమనించినట్లయితే సామర్థ్యం ఏదయినా గొప్ప ఆయుధీకరణను చూసామని, ఆర్థిక ప్రవాహం ఇంధన సరఫరా సాంకేతికత బదలీ పెరగడంచూసామని ఇదేప్రపంచంలో జరుగుతున్న వాస్తవమన్నారు. ఒకదేశం సమగ్రజాతీయ శక్తిగా ఎదిగేపోరాటానికి వ్యాపార వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారం అందిస్తాయన్నారు. అందుకే ఆ వ్యాపారంకోసం దేశాలు పోటీపడుతున్నాయని తెలిపారు.



# నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి సభకు రావద్దు

## సభ్యులు హుందాగా వ్యవహరించాలి: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా!

**న్యూఢిల్లీ, మార్చి 20:** ప్రతిపక్ష పార్టీ ఎంపిలు నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి లోక్‌సభకు రావడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్లమెంటరీ నియమాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారు. సభ్యులు హుందాగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, ప్రతిపక్ష పార్టీలోని కొంతమంది ఎంపిలు నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైనది కాదు. ఎంత పెద్ద నాయకుడైనా సభ గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోద యోగ్యం కాదు అని ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ సభ్యులు బయటకు వెళ్లి దుస్తులు మార్చుకుని రావాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోనిబిజెపి, తమిళనాడులోని డిఎంకెల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం డిఎంకె సభ్యులు నినాదాలు రాసిఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంటుకువచ్చారు. 'పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలి. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది' అనే నినాదాలు టీ షర్టులపై రాసి ఉన్నాయి. దీనిపై పార్లమెంటు వెలుపల నిరసనలు తెలిపారు. లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించారు.

# మా కుమార్తెకు ఉరేసరి

## ప్రియుడితో కలిసి భర్తను చంపిన కేసులో నిందితురాలి తల్లిదండ్రుల తీర్పు

**లక్నో, మార్చి 20:** ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడిసాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో చోటుచేసుకున్న మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకు సంబంధించి తాజాగా మరోకీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ హత్యను మృతుడి ఆరేళ్లకుమార్తె చూసి ఉంటుందని సమాచారం. తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని ఆపాప చుట్టుపక్కల వారికి చెప్పినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సౌరభ్ తల్లి మీడియాకు వెల్లడించారు. నా కుమారుడిని అతని భార్య, ఆమె ప్రియుడు కలిసి మార్చి 4న చంపేశారు. ఆ తర్వాత వారిద్దరూ కలిసి ట్రిప్‌కు వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత మరమ్మతుల కోసం వారు ఉంటున్న ఇంటి యజమాని కూలీలను తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న డ్రమ్మును వారు లేపలేకపోయారు. లోపల ఏముందని అడిగితే చెత్తాచెదారం అని ముస్కాన్ చెప్పింది. అనుమానం వచ్చి మూతతీయగా లోపల నుంచి దుర్వాసన వచ్చింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

పోలీసులు వచ్చేలోపే మా కోడలు అక్కడి నుంచి వెళ్లిపోయింది. మా ఆరేళ్ల మనవరాలికి కూడా హత్య విషయం తెలిసే ఉంటుంది. 'నాన్న డ్రమ్ములో ఉన్నాడు' అని ఆ చిన్నారి పొరుగింటి వారికి పదే పదే చెప్పడం గమనించిన ముస్కాన్ బాలికను వేరే చోటుకు పంపించేసింది' అని సౌరభ్ తల్లి రేణు దేవీ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రమ్మును తెరిచిచూసిన రోజునే ముస్కాన్ తన పుట్టింటికి వెళ్లిపోయింది. సౌరభ్‌ను చంపేశానని చెప్పడంతో ఆమె తల్లిదండ్రులు వెంటనే ముస్కాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. తమ అల్లుడిని అంత దారుణంగా చంపేసిన కుమార్తెను ఉరితీయాలంటూ నిందితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సౌరభ్ రాజ్‌పుత్ (29), ముస్కాన్ (27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. సౌరభ్‌మర్చంట్ నేవీలో పనిచేసేవాడు. వారికి 2019లో కుమార్తె జన్మించింది. ఆతర్వాత ముస్కాన్‌కు సాహిల్(25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. సౌరభ్ ఉద్యోగం మానేసి లండన్‌కు వెళ్లి ఓ బేకరీలో పనిచేసేవాడు. గత నెల కుమార్తె పుట్టిన రోజు కోసం అతడు ఇండియాకు వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్ ప్రియుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. మృతదేహాన్ని 15 ముక్కలుగా నరికారు. శరీరా భాగాలను ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో దాచిపెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు.

# విద్యాశాఖ మూసివేత దిశగా ట్రంప్ అడుగులు!

**వాషింగ్టన్, మార్చి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వఖర్చు తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులో భాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆదిశగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉదారవాద భావజాలంతో విద్యాశాఖ కలుషితమైందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. 'విద్యా శాఖను మూసివేయడానికి, ఆ శాఖ అధికారాలను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అమెరికా ప్రజలకు అందుతోన్న సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి' అని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్‌ను ఉద్దేశిస్తూ ఉన్న వైట్‌హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌ను అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అయితే అమెరికా చట్టసభల ఆమోదం లేకుండా దానిని మూసివేయడం దాదాపు అసాధ్యమే.

అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. దానిలోభాగంగా ఆశాఖలోని సిబ్బందిలో సగం మందిని తొలగించే ప్రయత్నాల్లో ఉన్నామని గతంలో ప్రభుత్వం తెలిపింది. విద్యాశాఖ మంత్రిగా లిండా మెక్‌మాన్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే ఆ పని మొదలుపెట్టారు. 'ట్రంప్ నాకు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. విద్యాశాఖను మూసివేసేందుకు మేం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలుసు. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అవసరానికి మించి ఉన్నవారిపై కత్తెర వేయడం కిందికే వస్తుంది' అని లిండా ఇటీవల పేర్కొన్నారు. విద్యా శాఖ ను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయడానికి ముందుకొచ్చారు.

# అఫైర్‌కు అడ్డొస్తున్నాడని భర్తను హత్యచేసిన ఇల్లాలు

## గోనెసంచిలో కుక్కి సుదూర ప్రాంతంలో దహనం

**జైపూర్, మార్చి 20:** భర్తను హత్యచేసి ప్రియుడితో ఒక గోనెసంచిలో భర్తశవం మూటగట్టి బైక్‌పై పారేసేందుకు తీసుకువెళుతున్న భార్య అకృత్యాన్ని నగరంలోని సిసిటివి కెమేరాలు బయటపెట్టాయి. ఒక మహిళ బైక్‌పై వెనుకన కూర్చుని బైకర్‌కు తనకు మధ్య తెల్లటి గోనెసంచిని పెట్టుకుని వెళుతుండటం అనుమానాలకు తావిచ్చింది. గోపాలిదేవి అనే మహిళ తన భర్త మృతదేహాన్ని సంచిలో బయటకు తీసుకెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమె తన భర్తను ఒక ఐర్‌రాడ్‌తో బాది హత్యచేసింది. గోపాలిదేవికిఉన్న ప్రియుడు దీన్‌దయాల్ కుష్వాహా సహకారంతో ఈహత్య చేసి మృతదేహాన్ని అడవుల్లో పారేసేందుకు తీసుకెళుతుండటం కనిపించింది. ఆ తర్వాత దర్యాప్తులో వీరిద్దరకలిసి మృతదేహాన్ని తగులబెట్టారని కూడా ఇంటరాగేషన్‌లో వెల్లడించారు. దోపాలిదేవి తన భర్త ధన్నాలాల్ సైనీతో తన అక్రమసంబంధం వ్యవహారంపై నిలదీయడంతో హత్యచేసినట్లు పోలీసులుతెలిపారు. కుష్వాహాతో గోపాలిదేవికి ఐదేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. తానొక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నానని చెపి అబద్ధం ఆడి ప్రియుడిని కలిసేందుకు వెళుతున్నది. నిజానికి సైనీ కూరగాయల విక్రేతగా జీవనం సాగిస్తున్నాడు. వారం రోజులక్రితం ఆమెతో కలిసి ఒక బట్టల దుకాణంలోకి వెళ్లాడు. అక్కడే కుష్వాహా కూడా పని చేస్తున్నాడు. వీరిద్దరూ అక్కడ కలిసి ఉంటున్నట్లు గమనించి ఇద్దరితోను ఘర్షణకు దిగినట్లు పోలీసులు చెప్పారు. పైఅంతస్తులో ఉన్న మరోషాప్‌లోకి తీసుకెళ్లి అక్కడ తీవ్రంగా కొట్టారు. ఒక ఐరన్ పైపుతో కొట్టి తాడుతో మెడకు ఉరిబిగించి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. భార్య అక్రమ సంబంధం వ్యవహారాన్ని నిలదీసినందుకే దీన్‌దయాల్‌తో కలిసి ఆమె హత్యచేసింది. సహనిందితుడు దీన్‌దయాల్ ఆతడి తలపై బాదాడు. దీనితో స్పృహతప్పిపడిపోయాడు. తర్వాత తాడుతో ఉరివేయడంతో స్పాట్‌లోనే చనిపోయినట్లు డిసిపి సౌత్ దిగంత్ ఆనంద్ తెలిపారు. ఒక సంచిలో మృతదేహం కుక్కి కుష్వాహా మోటారుసైకిల్‌పై దూరప్రాంతానికి తీసుకెళ్లి పడేసారు. అయితే బిజీ మార్కెట్‌లోని సిసిటివి కెమేరాల్లో వీరి వ్యవహారం మొత్తం బయటపడింది. రింగ్‌రోడ్ దాటినతర్వాత మృతదేహాన్ని సంచిలోంచి తీసి దగ్ధంచేసారు. అయితేసగం కాలిన దశలో మృతదేహం పడి ఉండటంతో రెండురోజులు తర్వాత మృతదేహాన్ని గుర్తించామని, గోపాలిదేవిని అరెస్టుచేసామని, కుష్వాహాకోసం గాలింపు ముమ్మరంచేసినట్లు డిసిపి ఆనంద్ చెప్పారు.

# విడియోలను ఎడిట్‌చేసి సోషల్ మీడియాలో పోస్టింగ్



## నాగ్‌పూర్ హింసలో నిందితుడిపై సైబర్‌సెల్ దర్యాప్తు

**నాగ్‌పూర్, మార్చి 20:** నాగ్‌పూర్‌లో వెల్లువెత్తిన హింసకు సంబంధించి సైబర్‌క్రైమ్ పోలీసులు కొన్ని ఆసక్తికర వివరాలను సేకరించారు. అరెస్టు చేసిన నిందితుడు సోషల్‌మీడియాలో ఎడిట్ చేసిన విడియోలను పోస్టుచేసాడని, హింసను మరింత రెచ్చగొట్టేవిదంగా విడియోలను ఎడిట్‌చేసి సర్క్యులేట్‌చేసినట్లు తెలింది. ఫహీమ్ ఖాన్ అనే ఈ నిందితుడు ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా ఉన్న విడియోను సర్క్యులేట్‌చేసి హింసను మరింత రెచ్చగొట్టాడు. అంతేకాకుండా హింసాత్మక విడియోలను మరింత హింసాత్మకంగా చూపించి ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొట్టినట్లు సైబర్‌సెల్‌పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి నాలుగు ఎఫ్ఐఆర్‌లు రిజిస్టరుచేసారు. మొదటి ఎఫ్ఐఆర్ ఎడిట్‌చేసిన ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా సర్క్యులేట్‌చేయడం, విడియోలద్వారా హింసను మరింత ప్రజ్వరిల్లే చర్యలు తీసుకోవడం, రెండు మతాలమధ్య హింసను ప్రేరేపించేవిధంగా ఈ విడియోలను షేర్‌చేయడం, మరింతగా హింస ప్రజ్వరిల్లేందుకు వీలుగా హింసాత్మక విడియోలను ఎక్కువ చూపించడం వంటి వాటిపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసినట్లు డిసిపి లోహిత్‌మతాని వెల్లడించారు. నిందితుడు ఫహీమ్‌ఖాన్‌ను ఈనెల 19వ తేదీ అరెస్టుచేసామని 21వ తేదీవరకూ రిమాండ్‌లో ఉంచినట్లు తెలిపారు. మైనార్టీస్ డెమొక్రటిక్‌పార్టీ నాయకుడుగా కొనసాగుతున్నాడు. అంతకు ముందు నాగ్‌పూర్ కలెక్టర్ విపిన్ ఇటాంకర్ మాట్లాడుతూ ఈప్రాంతంలో సాధారణ స్థితి నెలకన్నదని కొన్ని ప్రాంతాల్లో ఇంకా కర్ఫ్యూకొనసాగిస్తున్నట్లు చెప్పారు. పౌర ఆస్తులకు జరిగిన నష్టం మదింపుచేస్తున్నామని, బాధితులకు నష్టపరిహారం చెల్లించే అంశం పరిశీలనలో ఉందన్నారు.

ప్రభుత్వం నష్టం అంచనా వేసిన తర్వాత పరిహారం విడుదలచేస్తుంది. ప్రాథమికంగా 50 నుంచి 60కిపైగా టూవీలర్లు, 10నుంచి 15 వరకూ ఫోర్ వీలర్లు, క్రేన్లు, పదికిపైగా గృహాలు కూడా దగ్ధంచేసారు. ఒక ప్రత్యేకబృందం పంచనామాచేస్తోందని తెలిపారు. మొత్తం 50 మందిని అరెస్టుచేసారు. వారిలో ఏడుగురు మైనర్లుకూడాఉ న్నారు. సిసిటివికెమేరాల ఫుటేజిల ఆధారంగా నిందితులను గాలించి అరెస్టు చేసినట్లు చెప్పారు.

# హమాస్‌తో సంబంధాలు: భారతీయ విద్యార్థి అరెస్ట్



**న్యూయార్క్ మార్చి 20:** హమాస్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ఒక భారతీయ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో ఆతడికి సంబంధాలున్నాయన్న ఆరోపణలపైనే అరెస్టు అయ్యాడని తేలింది. బదర్‌ఖాన్‌సూరి స్టూడెంట్ వీసాపై అమెరికాలో ఉంటున్నారు. వాషింగ్టన్ డిసిలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్టు డాక్టోరల్‌గా ఉన్నారు. యూనివర్సిటీలో సూరి హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారని డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్‌సెక్యూరిటీలోని అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లిన్ ఆరోపించారు. ఉగ్రవాదసంస్థలోని పలువురితో ఆతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆమె అన్నారు. దీనితో ఆతడి వీసాను రద్దుచేసినట్లు తెలిపారు. ఈదిశగానే ఫెడరల్ ఏజెంట్లు వర్జీనియాలోని ఆతడి ఇంటి వెలుపల అరెస్టుచేసినట్లు వెల్లడించారు.

అయితే తన అరెస్టుపై సూరి ఇమిగ్రేషన్ కోర్టులో సవాల్‌చేసారు. తనకు ఎలాంటి నేర చరిత్రలేదని తన భార్యకు పాలస్తీనా మూలా లున్న కారణంగానే తనను టార్గెట్ చేసారని కోర్టులో వాదనలు వినిపించారు. జార్జ్‌టౌన్ వర్సిటీకూడా స్పందిస్తూ బదర్‌ఖాన్ సూరి డాక్టోరల్ పరిశోధకులుగా ఉన్నారని సూరి ఎలాంటి చట్టవిరుద్ధ చర్యల్లో పాల్గొంటున్నారనేది ఈ అరెస్టుకు కారణం ఏంటనేది మాకు తెలియ లేదని. బహిరంగ విచారణకు మద్దతిస్తున్నామని, కోర్టు న్యాయబద్ధమైన తీర్పునిస్తుందని ఆశిస్తు న్నట్లు చెప్పారు. పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ట్రంప్ సర్కారు తీవ్రంగా స్పందిస్తోంది.


ఈ ఆందోళనల్లోనే సుమారు రెండువేలమంది ఆందోళన కారులను అరెస్టుచేసారు. కొలంబియా వర్సిటీలోకూడా ఆందోళనలు జరిగాయి. ఒక భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసాను డిహెచ్ఎస్ రద్దుచేసింది. ఆమెస్వీయ బహిష్కరణకు గురయిందని అధికారులు ప్రకటించారు. కాగా బదర్‌ఖాన్‌సూరి 2020లో శాంతి సంఘర్షణ అనే అంశంపై ఢిల్లీలోనిజామియా మిలియా ఇస్లామియా వర్సిటీలో పిహెచ్‌డి చేసారు. విద్యార్థి వీసాపైనే అమెరికాకువచ్చారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో శాంతినినెలకొల్పే అంశంపై పరిశోధనలు చేస్తున్నారని వర్సిటీ తెలిపింది. ఆయన సతీమణిమాపెజ్ సలేహ్ గాజాకు చెందిన ఆమెకు అమెరికా పౌరసత్వం ఉంది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నది.

## తాగునీటి విషయంలో ఇద్దరి మధ్య గొడవ..

### కేంద్రమంత్రి నిత్యానందరాయ్ మేనల్లుడి హత్య

**పాట్నా, మార్చి 20:** కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఆయన ఇద్దరు మేనల్లుళ్ల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌కు చెందిన జగత్‌పూర్ గ్రామంలో వారి నివాసంలో గురువారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాగునీటి విషయమై ఇరువురి మధ్య వివాదం చెలరేగి, అది కాస్తా ఒకరి హత్యకు దారితీసిందని తెలిపాయి. 'జగత్‌పూర్ గ్రామంలో ఇద్దరు సోదరుల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని మాకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే వారిలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. వారి గొడవను ఆపేందుకు మధ్యలో వారి తల్లి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమెకు బుల్లెట్ గాయం అయింది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది' అని పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్‌కు బావ అయిన రఘునందన్‌యాదవ్ ఇద్దరు కుమారులు. వారి జైజిత్‌యాదవ్, విశ్వజిత్‌యాదవ్. వారింట్లో పనిచేసే సహాయకుడు సర్వ్ చేస్తోన్న సమయంలో తన చేతిని గ్లాసులో ముంచడమే వీరి గొడవకు కారణమి తెలుస్తోంది. ఆ గొడవ పెరిగి ఇద్దరు కాల్పులు జరుపుకోగా.. విశ్వజిత్ ప్రాణాలు కోల్పోయాడు. ఎప్పటి నుంచో ఈ అన్నదమ్ముల మధ్య సంబంధాలు సరిగా లేవని సమాచారం.

## ఎంఎఫ్ హుస్సేన్ కళాఖండానికి రూ. 118 కోట్లు!



**న్యూయార్క్, మార్చి 20:** ప్రముఖ భారతీయ చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ గీసిన ఓ పెయింటింగ్ అరుదైన రికార్డు సృష్టించింది. ప్రముఖ వేలం సంస్థ క్రిస్టీ.. న్యూయార్క్‌లో తాజాగా నిర్వహించిన వేలంలో హుస్సేన్ గీసిన 'అన్‌టైటిల్డ్ (గ్రామ్ యాత్ర)' కళాఖండం 13.8 మిలియన్ డాలర్ల (రూ. 118 కోట్లు)కు అమ్ముడుపోయింది. దీంతో ఆధునిక భారత చరిత్రలో అత్యంత ఖరీదైన కళాకృతిగా ఇది రికార్డు సృష్టించింది. ప్రముఖ ఆర్టిస్ట్ అమృతా షెర్గిల్ 1937లో గీసిన 'ది స్టోరీ టెల్లర్' పెయింటింగ్‌ను 2023లో వేలం వేయగా రూ. 61.8 కోట్ల ధర పలికింది.

తాజా ఎంఎఫ్ హుస్సేన్ పెయింటింగ్ దీని కంటే రెట్టింపు ధర పలకడం విశేషం. ఈ అద్భుత కళాఖండం కొత్త రికార్డు సృష్టించడంలో భాగస్వామ్యమైనందుకు సంతోషంగా ఉందని వేలం సంస్థ క్రిస్టీ ప్రతిని ధులు పేర్కొన్నారు.

# భారత్ రియాల్టీలోకి ట్రంప్ కంపెనీలు

## పుణే హబ్‌గా ట్రంప్ టవర్స్ ఏర్పాటు

**ముంబయి, మార్చి 20:** భారత్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించారు. పూణెలో ఇందుకు సంబంధించి ట్రంప్ వరల్డ్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ట్రిబెకాడెవలపర్స్, కుందన్ స్పేసెస్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటుచేస్తోంది. సుమారు 289 మిలియన్ డాలర్ల విక్రయాలు జరపాలని టార్గెట్ పెట్టుకుంది. భారత్‌లో మొట్టమొదటి బ్రాండెడ్ ఆఫీస్ స్పేస్‌కోసం ట్రంప్ టవర్స్‌ను పూణెలో ఏర్పాటుచేస్తోంది. పూణెలోని కోరేగాంవ్ పార్కుపరిసరాల్లో ఈ టవర్ ఏర్పాటుచేస్తోంది. ఈప్రాజెక్టులో సుమారు 1.6 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించింది. ఈ స్పేస్‌లోనే విలాసవంతమైన కార్యాలయాలు నిర్మించి ఇవ్వడం, లీజుకు ఇవ్వడం వంటివిచేస్తుంది. ట్రంప్‌బ్రాండ్‌పై లావాదేవీలకు ట్రిబెకాకు లైసెన్సింగ్ హక్కులున్నాయి.

ట్రంప్ సంస్థలు ట్రిబెకాకే హక్కులు ఇచ్చాయి. లోధా, పంచ్‌శీల్ గ్రూప్‌లకు గతంలో ట్రంప్ టవర్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులకోసం లీజు హక్కులుఇచ్చింది. గతంలో ముంబయి, పూణెల్లో ఈ బ్రాండ్ హక్కులు ఇచ్చింది. ఇపుడు ట్రిబెకా భూమి యజమానులతో భాగస్వామ్యం, లీజుస్థలాలను అభివృద్ధిచేయడం వంటివి చేస్తోంది. ప్రస్తుతం గురుగ్రామ్, కోల్‌కత్తాల్లో ట్రిబెకా లావాదేవీలునిర్వహిస్తోంది. ట్రిబెకా పూణెప్రాజెక్టుకోసం అక్కడి కుందన్‌స్పేసెస్‌తో భాగసామ్యం కుదుర్చుకుంది. 4.3 ఎకరాల భూమి 27 అంతస్తులతో టవర్లు నిర్మాణం చేసేందుకు ఈ సంస్థతో టైఅప్ చేసుకుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# తానా సభలకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు ఆహ్వానం



**భీమవరం మార్చి 20 ప్రభాతవార్త :**
అమెరికా లో మిచ్ గన్ లో జూలై 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే తానా సభలకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ను తానా అసోసియేషన్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల కార్యవర్గం సభ్యులు ఢిల్లీలో కలసి ఆహ్వానించారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ సందర్భంగా తానా అసోసియేషన్ సభ్యులతో. సమావేశమై తానా నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తానా అసోసియేషన్ ను శ్రీనివాస వర్మ అభినందించారు. కేంద్ర మంత్రి వర్మతో సమావేశమైన వారిలో తానా కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్రా, తానా మాజీ అధ్యక్షుడు కోమటి జయరాం, ఎన్. ఆర్. ఐ లు చెందు, శశి బిజెపి ఎపి మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం తదితరులు ఉన్నారు.

# దేశ రక్షణే సీఐఎస్ఎఫ్ లక్ష్యం



**ప్రభాతవార్త నరసాపురం :**
భారత దేశంలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన భద్రత అందిస్తున్న పారా మిలిటరీ దళం (సీఐఎస్ఎఫ్) ఏర్పడి 55ఏళు పూర్తి చేసుకున్నసందర్భంగా 'సురక్షిత తీరం.. సమృద్ధి భారత్' పేరుతో దేశ వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 7న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం బఖాళీలో ప్రారంభించిన ర్యాలీ సోంపేట, శ్రీకాకుళం, విశాఖపట్నం, అన్నవరం, అమలాపురం మీదుగా నర్సాపురం చేరుకుంది. ఈ ర్యాలీలో 60 మంది పాల్గొన్నారు. ఈ నెల 15న ఆంధ్రప్రదేశకు చేరుకుంది. ఈ సందర్భంగా ఓఎన్జీసీ కార్యాలయం వద్ద సైకిల్ బృందానికి నరసాపురలోని ఓఎన్జీసీకి చెందిన సీఐఎస్ఎఫ్ సభ్యులు ఘన స్వాగ తం పలికారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమా నికి జనసేన నాయకులు బొమ్మిడి సునీల్, పోలి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐఎ స్ఎఫ్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సాహస ప్రక్రియగా అభివర్ణించారు. దేశ భద్రతలో సీఐ ఎస్ఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సముద్ర తీర ప్రాంతం వెంబడి ఆరు వేల కిలోమీ టర్లు సైకిల్ యాత్ర చేపట్టడమే కాకుండా తీర ప్రాంత ప్రజలకు సంఘ వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడకుండా అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. సైకిల్ యాత్ర చేపట్టి జల మార్గం ద్వారా జరిగే సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రజలకు అవ గహన కల్పించడం ఆనందదాయకమన్నారు. నర్సాపురం ఏరియా ఓఎన్టీజీఎస్ సీఐఎస్ఎఫ్ విభాగం అసిస్టెంట్ కమాండర్ ఎస్ కె సట్ పతి మాట్లాడుతూ సీఐఎస్ఎఫ్ నిర్వహించే కార్యకలా పాలను వివరించారు. సుమారు 2 లక్షలకు పైగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది 1969 నుండి దేశం నలుమూలలా అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తంలో 25 రాష్ట్రాలలో 358 పైగా యూనిట్లలో అను నిత్యం కోట్ల మంది ప్రజల సురక్షిత ప్రయాణా లకు, లక్షల కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పరిర క్షణకు, శాంతి భద్రతలలో ముఖ్య భూమిక పోషి స్తున్నట్లు చెప్పారు. 56వ సంవత్సరం లో అడుగు పెట్టిన సీఐఎస్ఎఫ్ ఈ నెల 7న పశ్చిమ బెంగాల్ లోని బఖాలి నుంచి ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎన్ ఎస్ నర్సాపురం ఏరియా సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస రావు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, వలవల నాని, గంట కృష్ణ, పోశెట్టి నలిని, పోలిశెట్టి సాంబ పాల్గొన్నారు. వీరంతా సైకిల్ ర్యాలీ చేపట్టిన బృంద సభ్యులను అభినందనలతో ముంచెత్తారు.





# మండల పరిషత్ సమావేశానికి మంత్రి రాక



చాట్రాయి, మార్చి20, ప్రభాతవార్త : చాట్రాయి మండల నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి చెప్పారు. శుక్రవారం మండల నుండి మండల పరిషత్ కార్యాలయంలో జరగనుండగా మండల అభివృద్ధికి కావలసిన ప్రణాళిక రూపొందిస్తారని జరిగిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తారని ఆమె తెలిపారు. కార్యకర్తలు నాయకులు, జనసేన భారతీయ జనతా పార్టీ పరిషత్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ పార్థసారథి వస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ పరిషత్ సమావేశం మధ్యాహ్నం రెండు గంటల మంత్రి హాజరై ప్రజా సమస్యలను తెలుసుకుని ఆమె చెప్పారు. మండల పరిషత్ ద్వారా ఇప్పటివరకు కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విరివిగా పాల్గొనాలని ఆమె కోరారు.


# పారిశుద్ధ్య పనులపై కమిషనర్ సమీక్ష

**ప్రభాతవార్త నరసాపురం :**
నర్సాపురం మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య పలు వార్డుల్లో పర్యటిస్తూ మున్సిపల్ సానిటరీ సిబ్బందికి పారిశుద్ధ్యంలోపించకుండా పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యంపైనే ప్రత్యేక దృష్టి సారించాం అన్నారు రోడ్లు శుభ్రంగా ఉంచాలని మురుగు కాలువలు శుభ్రం చేసి చెత్తను తొలగించాలని ఆదేశాలు జారీ చేశాం దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నాం అన్నారు శివారు కాలనీల్లో పారిశుద్ధ్యం లోపించకుండా అన్ని చర్యలు తీసుకుంటన్నాం అన్నారు ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు



## 25న పీఎంఈజీపి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన అవగాహన సదస్సు

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:**
పీఎంఈజీపి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పై ఈనెల 25వ తేదీన చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో సూర్య కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున 18 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువతి, యువకులు, ట్రాన్స్ జెండర్ లు,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు (స్త్రీ పురుషలు ఇరువురు) ఈ సదస్సులో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్తాయి అధికార, అనధికార ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ పథకం కింద ఉత్పాదక రంగానికి 50 లక్షలు, సేవారంగానికి 20 లక్షలు గరిష్ట పరిమితిగా రుణాలు మంజూరు చేసి సబ్సిడీ తో కూడిన రుణ సహాయం అందించి ఉపాధి కల్పన చర్యలు తీసుకొనబడును. 10 లక్షల వరకు హామీలేని రుణ సదుపాయం కల్పించబడుతుంది. దరఖాస్తు చేసేవారు 18 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి,కనీసం 8వ తరగతి పాస్ అయి ఉండాలి. లబ్ధిదారుని వాటా రుణ పరిమితి సబ్సిడీలలో ఎస్సీ, ఎస్టీ , బీసీ , ఓబీసీ, మైనార్టీల వారికి తగిన ప్రాధాన్యత కల్పించబడును. ఈ సదావకాశాన్ని యువత సద్వినియోగ పరచుకోవాలని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ తెలిపారు.



# అడుగంటుతున్న భూగర్భ జలాలు

## - గొంతేండుతున్న పల్లె సీమలు - ఆందోళనలో ప్రజలు

**మునునూరు, మార్చి20 ప్రభాతవార్త:**
వేసవి ప్రారంభానికి ముందే భూగర్భ జలాలు అడుగంటటంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాల్లో వ్యవసాయ బోర్లు అడుగంటాయి. తమ్మిలేరు పరిసర ప్రాంతాలలో ఇసుక అధికంగా రవాణా చేయటం వలన, భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో బాగా లోతుకి వెళ్లి పోవటానికి ఒక కారణం అని రైతులు చెబుతున్నారు. ఇటీవల ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చెరువులు, కుంటలలో ఉన్న నీరు కూడా ఆవిరి అయిపోతుంది. ఈ కారణంగా పశువులకు అవసరమైన తాగునీరు కూడా లేకపోవడంతో అందుకే పశువులు దాహంతో అలమటిస్తున్నాయి. ప్రతి ఏడాది ఈ సమయంలో వేంపాడు మేజర్ ద్వారా నాగార్జునసాగర్ కాలువ నీరు విడుదల చేసేవారు చాట్రాయి, ముసునూరు మండలాల మీదుగా వేంపాడుకు సాగర్ నీళ్ల ప్రవాహం కొనసాగుతూ ఉండేది. సాగర్ జలాలు ప్రవహించిన గ్రామాలలో ఉన్న చెరువులన్నీ ఆ నీటితో రైతులు నింపేవారు. ఈ ప్రాంతంలో భూగర్భ జల నీటి మట్టం కూడా పెరిగేది. ప్రస్తుతం భూగర్భ జల వనరులు రోజురోజుకు క్షీణించి పోతున్నాయి. గ్రామ పంచాయతీల ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే మంచినీరు కూడా కొన్ని గ్రామాలలో సక్రమంగా సరఫరా కావడం లేదు. అడుగంటిన భూగర్భ జలాలతో మోటర్లు నీటిని సరఫరా చేయలేకపోతున్నాయి. చాలా పంపుసెట్లు చేయకుండా మొరాయిస్తున్నాయి. ప్రజలందరికీ అవసరమైన మంచినీటిని సరఫరా చేయటం సంబంధిత గ్రామ పంచాయతీలకు తలనొప్పిగా మారింది. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు కూడా ఇప్పటివరకు త్రాగునీటి కొరత నివారించేందుకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. అధికారుల కాగితాలకే ఆ లెక్కలు పరిమితమైనయని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రధానంగా మండలంలో 16 గ్రామపంచాయతీలే ఉన్నప్పటికీ ఒక్కొక్క గ్రామ పరిధిలో 3 నుంచి 4 శివారు గ్రామాలు ఉన్నాయి. వేల్పుచర్ల గ్రామపంచాయతీలో అన్నపనేని వారి గూడెం, వజ్రంపాడు, కొత్తూరు ఉన్నాయి. కొర్లకుంట పరిధిలో ఎస్సే ఏ పేట , సింహాద్రిపురం, బోరువంచ గ్రామాలు ఉన్నాయి. గోపవరం పంచాయతీ పరిధిలో పెద్దపాటి వారి గూడెం, నాగేంద్రపురం ఉన్నాయి. ఇదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ శివారు గ్రామాలు ఉన్నాయి. దీనికి తోడుగా విద్యుత్ కోత కూడా ఉండటం వలన పంచాయతీల పరిస్థితి మూలిగే నక్క పై తాటి పండు పడిన చందంగా తయారయింది. గ్రామీణ ప్రాంతాలలో పాడి పశువుల పోషణ అధిక ఉండటం వలన వాటికి అవసరమైన నీరు సరిపోవడం లేదని ప్రజలు చెప్తున్నారు. అధికారులు స్పందించి గ్రామాలలో నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వీలైతే రాష్ట్రమంత్రి పార్థసారథి ఎన్ఎస్పి ఉన్నతాధికారులతో చర్చించి యాంపాడు మేజర్ కు సాగర్ జలాలు విడుదల చేయిస్తే ఈ ప్రాంతంలో మంచినీటి కొరత తీరుతుందని, కాలవ నీరు ప్రవహించడం వలన మండలంలో భూగర్భ జలాల నీటిమట్టం కూడా పెరుగుతుందని ప్రజలు అంటున్నారు.

# కూటమి పై వైసిపి విష ప్రచారం మానుకోవాలి

## హెచ్చరించిన జనసేన నేత కొల్లి బాబి

**కైకలూరు మార్చి 20 (ప్రభాతవార్త):**
కైకలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఐకమత్యాన్ని, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఓ పత్రికలో కూటమిలో కుమ్ములాట అని అసత్య కథనాలు ప్రచురించి విష ప్రచారం చేస్తున్నారని కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి) తెలిపారు. గురువారం కైకలూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు సాక్షి పత్రికలో వచ్చిన కథనాన్ని బాబి మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఘర్షణ తనను కలిచివేసిందని,యువత క్షణికావేశంలో టిడిపి నాయకులు మాల్యాద్రి షాపు వద్ద గొడవ పడటాన్ని తప్పు పట్టి మాల్యాద్రికి మరియు టిడిపి నేతలకు జనసేన తరుపున బాబి మీడియా ద్వారా క్షమాపణ చెప్పారు. ఈ ఘర్షణ పార్టీల మధ్య జరిగిన వైరం కాదని, ఇద్దరు వ్యక్తులు మధ్య జరిగిందని అటువంటి ఘర్షణను ఓ పత్రిక జనసేన,టిడిపి కుమ్ములాట అని రాయడం అవహేళన చర్య అని భావించారు. వైసీపీ రాజకీయం ముగిసిన అధ్యయమని, వారి అసత్య ఆరోపణలను నమ్మే రోజులు లేవన్నారు. మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ మీరు ఓడిపోయారని ఇంట్లో పడుకోవాలని సవాల్ విసిరారు. కైకలూరులో డిఎన్ఆర్ పై రెడ్ బుక్ ఓపెన్ చేస్తున్నామని జగనన్న గ్రీన్ విలేజ్ పక్కన 60,70 ఎకరాలు అక్రమంగా కొనుగోలు చేశారని, అంతేకాకుండా రేషన్ బియ్యం స్కామ్ లో కూడా ఉన్నారని రుజువు చేసి త్వరలో జైలుకు పంపుతామని డిఎన్ఆర్ ను బాబి హెచ్చరించారు. ప్రస్తుతం మట్టి టిప్పర్లు హైవే పనుల నిమిత్తం నియోజకవర్గం దాటకుండా చెస్ కట్టి మైనింగ్ చేస్తున్నామని, మీకు లాగా బినామీల పేర్లు పెట్టి అక్రమంగా మైనింగ్ చేయట్లేదని పేర్కొన్నారు. కొల్లేరు మరియు నామినేటెడ్ పదవులపై కూడా మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళ తోట లక్ష్మి, సొంటి రాజేశ్వరి, బోయిన రాజేష్, పుప్పాల సూర్య ప్రకాష్, తులసి పూర్ణ, మోరు విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం

**ఏలూరు టౌన్ , మార్చి 20,ప్రభాత వార్త :**
గ్రామ, వార్డు సచివాలయాల రేసనలైజేషన్ పేరుతో జరుగుతున్న క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్గా చేయడం జరుగుతుంది. ఒక రెవెన్యూ విలేజ్లో ఉన్న సచివాలయాన్ని, మరొక రెవిన్యూ విలేజ్లో ఉన్న సచివాలయాలని కలిపి ఒక క్లస్టర్గాచేయడం జరుగుతుంది అని మరియు ఒక సచివాలయానికి మరొక సచివాలయానికి సుమారు 6 నుండి 8, కిలోమీటర్ల దూరం, మరియు ఏజెన్సీలో 10 నుండి 15 కిలోమీటర్లు దూరం ఉన్న రెండు సచివాలయాలను, రెండు రెవిన్యూ గ్రామాలను కలిపి క్లస్టర్గాచేయడం వల్ల అనేక రకమైన ఇబ్బందులు కలుగును. మరియు ఈ క్లస్టర్విధానం చేసేటప్పుడు రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం జి.ఎస్ .డబ్ల్యూ.ఎస్. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రూరల్మండలాల్లో ఎంపీడీవోలు, అర్బన్, మున్సిపాలిటీలో, మున్సిపల్కమిషనర్లు ద్వారా ఏపీ పోర్టల్లో ఈక్లస్టర్మ్యాపింగ్చేయడం జరిగింది. రూరల్లో భూవిస్తీర్ణం, రెవిన్యూ విలేజ్, ప్రాతిపదికన తీసుకోకుండా చేయడం వల్ల అనేక ఇబ్బందులు రెవిన్యూ సేవలు పూర్తిగా సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుపడదు, అర్బన్, మున్సిపాలిటీలోలో భూ విస్తీర్ణం ఉండదు కాబట్టి, అక్కడ రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్చేసిన అక్కడ పెద్దగా సమస్యలు ఉండకపోవచ్చును, రూరల్ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం ప్రతి సచివాలయానికి ఒక వీఆర్వో ఉండేలాగా నిర్ణయం ఆప్రకారం ఒక రెవిన్యూ విలేజ్ కు ఒక విఆర్ఓ మాత్రం భూవిస్తీర్ణంకు సంబంధించిన అనేక సమస్యలు ఉంటాయి. కనుక వెంటనే ఈవిషయం పె ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం సచివాలయానికి ఒక విఆర్ఓ ఉండేలాగా నిర్ణయం తీసుకోవాలి, లేకపోతే భూవిస్తీర్ణం ప్రకారం గతంల ఉన్న ఒక రెవిన్యూ విలేజ్కి ఒక విఆర్వో ఉండేలాగా చర్యలు తీసుకోవాలనికోరుచున్నాము. గతంలో భూ విస్తీర్ణం ప్రకారం రెవెన్యూ విలేజ్లుగా విభజించడంజరిగింది. ఆప్రకారం ఒక రెవిన్యూ విలేజ్కి ఒక వి ఆర్ ఓ ఉండేవారు అందువలన రెవిన్యూ రికార్డులు, రెవెన్యూ సర్వీసులు, సేవలు, పూర్తిగా గ్రామ రెవెన్యూ కార్యాలయాలు ద్వారా సమర్థవంతంగా నిర్వహించేవారు. ఆవిధంగా రెవిన్యూ కార్యాలయాల ద్వారా వీ ఆర్వోలు కేవలం రెవెన్యూ విధులు మాత్రమే నిర్వహించేలాగా ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేదిక ద్వారా తెలియచేసారు. ప్రస్తుతం జరుగుతున్న క్లస్టర్విధానంవల్ల రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 7500 మంది క్యాడరెం తగ్గిపోతుంది. అందువలన మిగిలిన 7500 మంది ఆర్వో లను ఏ ప్రాతిపదికన ఎవరిని మండలాలనుండి, మున్సిపాలిటీలనుండి, తీసుకుంటారు, వీరందరికీ ప్రమోషన్లు కల్పిస్తారా, లేక మాతృశాఖలో విలీనంచేస్తార, వీరినిపిలిచి ఏమైనా ఆప్షన్ అడుగుతారా, ముందుగా స్పష్టత ఇచ్చి అర్హులైన గ్రేడ్1, వీఆర్వోలు అందరికీ సీనియార్టీ ప్రకారం సీనియర్ అసిస్టెంట్పోస్టులు, గ్రేడ్2, వీఆర్వోలకు జూనియర్ అసిస్టెంట్రమోషన్లు కల్పించిన తర్వాతే రేషనలైజేషన్ప క్రియలో ఒక సచివాలయనకి ఒక వీఆర్వో ఉండేలాగా, లేదా ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక విఆర్ ఉండేలాగా, రెవెన్యూ కార్యాలయల ద్వారా పని చేసేలాగా నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే విఆర్వోలు అనేక ఇబ్బందులకు గురై ఇతర శాఖ వారి పనులు సర్వేలతో ఇబ్బందిపడుతుంటే ఇప్పుడు మరలా క్లస్టర్ విధానం పేరుతో రెండు సచివాలయాలకు ఒక విఆర్ ను నియమిస్తే రెవెన్యూ సేవలు పూర్తిగా కుంటుపడతాయి, అందువలన ఇప్పటి వరకువరకు ఉన్న విధానాన్ని కొనసాగించాలని తెలియచేసారు. క్యాడర్ తగ్గిపోవడం వలన భవిష్యత్తులో ప్రమోషన్లు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వీఆర్ఎలకు కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. కావున అర్హులైన వీఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించి క్యాడరెం తగ్గకుండా చూడాలని తెలియచేసారు. విఆరీలకు షోకాజ్నో టీసులు, మెమోలు ఇచ్చి సస్పెండ్చేస్తామని చెబుతున్నారు. ఈవిషయంపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎవరైనా క్రింది స్థాయిలో తప్పు చేస్తే, ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేస్తే వారిపైన చర్యలు తీసుకోవాలి, కానీ, ఐవిఆర్ఎస్, ఫోన్కాల్లో చర్యలు తీసుకోవడం వీఆర్వోలు మనోభావాలు దెబ్బతినేలాగా ఉన్న ఈఐవీఆర్ఎస్వి విధానం పై ప్రభుత్వానికి తమ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ మధ్య కాలంలో రెవెన్యూ సేవలు విషయంలో రైతులు, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందట్లేదు అని దానంతటకీ కారణం వీఆర్వోలనుబాధ్యులుగా చూపిస్తున్నారు.




# దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

**కైకలూరు మార్చి 20 (ప్రభాతవార్త) :**
ఫైనాన్స్ షాపు దొంగతనం కేసులో ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు కైకలూరు టౌన్ సిఐ పి కృష్ణ గురువారం తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు ఈనెల 13వ తేదీన కైకలూరు పట్టణంలోని బంగారపు కొట్టు సందు వద్ద మహాలక్ష్మి ఫైనాన్స్ షాప్ కు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి బంగారు బ్రాస్లెట్ ను తాకట్టు పెట్టి షాపు ఓనర్ మెంట దిలీప్ వద్ద రూ 90 వేలు నగదు తీసుకుని వెళ్ళిపోయారు. అనంతరం కార్తికేయ ఫైనాన్స్ షాప్ లో కూడా బంగారం తాకట్టు పెట్టే ప్రయత్నం చేయగా షాపు యజమాని శివ వరప్రసాద్ కు అనుమానం వచ్చి ప్రయత్నించగా ఆ నిందితులు బటన్ చాకు చూపించి బెదిరించి 1,50,000 నగదు దోచుకుని పరారయ్యారు. ఈ ఘటనపై ఫైనాన్స్ షాప్ యజమాని మెంట దిలీప్ కుమార్ ఫిర్యాదు చేయగా కైకలూరు టౌన్ పోలీసులు 14వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా 20వ తేదీన కైకలూరు గ్రామంలోని కోరుకొల్లు రోడ్డు హిందూస్మశాన వాటిక సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ఓ కారులో అనుమానస్పదంగా వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీస్ సిబ్బంది వారిని వెంటనే అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నెల్లూరు జిల్లాకు చెందిన కడియాల వెంకటేశ్వరరావు, విజయనగరం జిల్లాకు చెందిన చొక్కాపు మణికంఠ, వున్నం చంద్రమోహన్ల అనే నిందితుల నుండి రూ 88 వేలు నగదు, నకిలీ బంగారు చైన్లు నాలుగు, మూడు మొబైల్ ఫోన్, నారానికి ఉపయోగించిన కత్తిని మరియు కారును అదుపులోకి తీసుకుని న్యాయస్థానానికి హాజరు పరిచి జుడిషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. కైకలూరు టౌన్ ఎస్ఐ డి వెంకట్ కుమార్, ఏఎస్ఐ మల్లికార్జునరావు, తులసి రావులు ఉన్నారు.



# ఈ రహదారిలో ప్రయాణం నరకమే సుమీ



**కొయ్యలగూడెం ప్రభాతవార్త మార్చి 20 :**
కన్నాపురం మొదలుకొని చుట్టు ప్రక్కల ఏజెన్సీ గ్రామాల నుండి నిత్యం వ్యాపారులు చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ప్రయాణికులు ప్రజలు గర్భిణీ స్త్రీలు ఇలా ఎంతోమంది ప్రయాణించే మార్గం కన్నాపురం నుండి కొయ్యలగూడెం వెళ్లే రహదారి. సుమారు ఈ రోడ్డు ఏడు కిలోమీటర్లు ప్రయాణం పది నిమిషాలు మాత్రమే పట్టేది., కానీ ప్రస్తుతం అరగంట పైనే ప్రయాణం పడుతుందని ప్రజలు అంటున్నారు.రోడ్డు గోతులు పడి, కంకర లెగిచి అధ్వానంగా తయారైంది అని ప్రయాణికులు వాపోతున్నారు. ఏడు కిలోమీటర్ల ప్రయాణం నిత్యం ప్రయాణించే ప్రయాణికులకు నరకం .గత ప్రభుత్వ హయాంలో జరిగిన రహదారి పనులు నాణ్యత ప్రమాణాలు లోపించడంతో రోడ్డు మార్గం పూర్తిగా గుంతలు పడి ఉండటం తో ఒక గొయ్య తప్పిస్తే మరొక గోతులో పడుతున్నాయని చిన్న వాహనాలు మీద ప్రయాణం చేయటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రయాణికులు. ఈ ఏ మార్గం గుండా జంగారెడ్డిగూడెం స్కూల్స్ బస్సులు ఉదయం సాయంత్రం తిరుగుతూ ఉంటాయి. ఏమైనా పెద్ద వాహనాలు ప్రయాణిస్తున్నప్పుడు దుమ్మి ధూళి లేచి కళ్ళకు మరియు శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. కొయ్యలగూడెం లో విద్య వైద్యం వంటి సదుపాయాలు నిమిత్తం పులిరా మన్నగూడెం, కోపల్లి, ముంజులూరు, వంటి గ్రామాల నుండి గర్భిణీ స్త్రీలు వృద్ధులు చికిత్సకు ఆటోలు మరియు మోటార్ బైకులు పై ప్రయాణం చేయటం ప్రాణంతో చెలగాటం ఆడటమేనని బాధితులు చెబుతున్నారు. మోటార్ వెహికల్ పై ప్రయాణించే సోధకులు ఆదమరిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉన్నాయని అధికారులు స్పందించి కనీసం గోతులకైన మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు



# సిఐ ఎస్ఎఫ్ బృందం సైకిల్ యాత్ర

మొగల్తూరు మార్చి 20(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు కొత్తోట గ్రామపంచాయతీలో గురువారం కేంద్ర పారిశ్రామిక భద్రత దళానికి చెందిన బృందానికి ఘన స్వాగతం పలికారు సురక్షిత తీరాలు సంపన్న భారతదేశం అను నినాదంతో 7 న సిఐఎస్ఎఫ్ బృందం కలకత్తాలో చేపట్టిన సైకిల్ ర్యాలీ నరసాపురం మొగల్తూరు మీదుగా కొత్తోటకు చేరుకుంది ఆ గ్రామానికి చెందిన సత్తినేని శ్రీనివాస్ తాతాజీ ఆ బృందానికి శీతల పానీయాలు పండ్లు అందించారు అనంతరం ఆత్మీయ వీడుకోలు పలికారు ఈ కార్యక్రమంలో శిక్షణ డిఎస్పి కే మానస మొగల్తూరు ఎస్సై జి వాసు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# కౌన్సిలర్లకు,గ్రామ రెవెన్యూ అధికారులకు డిజిటల్ అసిస్టెంట్లకు సమావేశం



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: గురువారం సాయంత్రం 5.గం.లకు మున్సిపల్ కార్యాలయంలో తహశీల్దారు,మున్సిపల్ కమిషనర్ వారల అధ్యక్షతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆక్రమణల క్రమబద్ధికరణపై (ఇంటి స్థలములు రెగ్యులేషన్) రెవిన్యూ శాఖ వారు 30 జి.ఒ జారీ చేశారు. విషయం పై కౌన్సిలర్లకు గ్రామ రెవెన్యూ అధికారులకు,డిజిటల్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేశారు. సమావేశంలో తహశీల్దార్ సూచనలు ఇచ్చరు. 2019 అక్టోబర్ 15 కంటే ముందు ఆక్రమించిన వారికి నిబంధనలు అనుసరించి మహిళల పేరున మాత్రమే క్రమబద్ధికరణ పట్టాలను మంజూరు చేయాలని, 150 గజముల వరకు ఉచితంగా క్రమబద్ధికరణ చేయలని, లబ్దిదారుల కుటుంబసభ్యులు ఆదాయపన్ను చెల్లింపుదారులు అయి ఉండకుడదని, పట్టణాలలో నెలకు రూ.14వేలు ఆదాయం వుండాలని, నెలకు రూ.300 లులోపు విద్యుత్ చార్జీలు చెల్లింపు వుండాలని, మెట్ట మాగాణి క్రింద కలిపి 10 ఎకరలకు మించి ఉండకూడదని, ఆర్.సి,సి రూఫ్/అన్ బెస్తాన్ రూఫ్ ను ఇటుక గోడలతో నిర్మించియుండాలని నాలుగు చక్రాల వాహనము ఉండకూడదని తెలిపారు. వ్యవసాయ అవసరములకు వినియోగిస్తున్న టాక్సీ,ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు వున్నదని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్, కే.స్లీవ జోజి, మున్సిపల్ కమిషనర్, కే.వెంకటరమణ,పట్టణ కౌన్సిలర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ 5వ వార్షికోత్సవ ఆహ్వానపత్రం ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెం పట్టణంలోని నూతన మున్సిపల్ కార్యాలయ ప్రాంగణ సమీపంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి పంచమ 5వ వార్షికోత్సవం ఈ నెల 25 మంగళవారం నుండి 30 ఆదివారం వరకూ జరగనుందని ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు. గురువారం ఉదయం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పంచమ వార్షికోత్సవ ఆహ్వానపత్రం ఆవిష్కరణ బవిరిశెట్టి మురళీ కృష్ణ, పద్మకుమారి దంపతులు ఆలయ కమిటీ నిర్వహణలో జరిగింది. జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ కే. వెంకట రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆహ్వానపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహ, ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించామని అన్నారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెం శ్రీ బాలా త్రిపురసుందరీ పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకట రమణ శాస్త్రి సిద్ధాంతి ఆశీస్సులతో పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆధ్యాత్మికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్ సేవాసహకారంతో ఆలయ కమిటీ నిర్వహణలో జరిగే వార్షికోత్సవ వైభవంలో తాళ్లాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతులు



శ్రీశ్రీశ్రీ శివస్వామి వారి శిష్యులు శ్రీ బ్రహ్మచారి శ్రీ విద్యా శంకరానంద స్వామి వారిచే శైవాగమ రీతిలో జరుప బడుతుందని భక్తులకు ఆహ్వానం పలికారు. ఈమని శశి కుమార్ కార్యక్రమాల వివరాలు, ఆధ్యాత్మిక సేవలు, పూజలు, హోమాల వివరాలు వెల్లడించారు. ఈ నెల 27 న ఉచిత మెగా వైద్యశిబిరాలు మురళీ కృష్ణ ఇంటివద్ద జరగనున్నాయని ధనకుమార్ తెలిపారు. ముందుగా ముత్యాలమ్మ అమ్మవారికి పూజాధికాలు నిర్వహించి ఆహ్వానపత్రాలు ఉంచి హారతిచ్చి అనంతరం విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వరి సాగు పై శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం

పెనుమంట్ర, మార్చి–20, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో వరి సాగు పై శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం పరిశోధన స్థానం సహా సంచాలకులు డా.టి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు హాజరయ్యారు. ముందుగా డా.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ రబీ కాలంలో రైతాంగం ఎదుర్కొనే ప్రధాన సమస్య మిల్లింగ్ లో గింజ విరిగిపోయి నూక ఎక్కువగా రావడం వల్ల కొనుగోలు ధర తగ్గిపోతుందని అన్నారు. ఎం.టి.యు 1121 రకం యొక్క పంటకాలం 125 మాత్రమే కావున నిర్ణీత పంట కాలం పూర్తికాగానే, అనగా సుమారుగా 80 %-% 90% శాతం గింజలు పసుపు రంగుకు మారి పక్వానికి వచ్చి, కర పద్ధతిలో ఉన్నప్పుడే పంటను కోసే వేయాలన్నారు. గుంటూరు లాం ఫారం లో ఈ నెల 26 నుండి 29 తేదీ వరకు ప్రాంతీయ వ్యవసాయ ప్రదర్శన జరుగుతుందని అన్నారు. కావునా జిల్లా రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ శాఖను కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ



జిల్లాలో సాగుచేస్తున్న వరి పంట పూత దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉన్నదని, కొన్ని ప్రాంతాలలో ఏప్రిల్ మొదటి వారం నుండి కోతలు మొదలవుతాయని తెలిపారు. జిల్లాలో సాగుచేస్తున్న అధిక జింక్ పోషకం కలిగిన నూతన ఎన్.ఎల్.ఆర్ 3238 చాలా ఆశాజనకంగా ఉన్నదని, ఎటువంటి చీడ పీడలు లేవని తెలిపారు. అంతే కాక వివిధ మండలాలలో వారికి ప్రత్యామ్నాయమైన లాభసాటి పంటల సాగుకు గల అవకాశాలను గుర్తించాలని అన్నారు. వాటి సాగుకు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.ఎం.వి.కృష్ణాజీ, డా.ఎం.గిరిజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23వ తేదీన శ్రీరామ జపయజ్ఞ కార్యక్రమం

పెనుగొండ, మార్చి–20, (ప్రభాతవార్త): ఆధ్యాత్మిక పట్టణం పెనుగొండలో ఈనెల 23వ తేదీన శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో దేవాలయ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా శ్రీరామ జప యజ్ఞం-పూర్ణాహుతి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ జప యజ్ఞ నిర్వహణ సమితి శుక్రవారం తెలిపింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, గౌరవ అతిథిగా సోము వీర్రాజు, విశిష్ట అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రామామృత వర్షిణి డా. అనంతలక్ష్మి, అనుగ్రహ భాషణం పరమహంస పరివ్రాజకాచార్య పూజ్యశ్రీ కమలానంద భారతి స్వామీజీ, సభాధ్యక్షులుగా ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ సంఘ చాలక్ మంతెన రామచంద్రరాజు హాజరుకానున్నారు. పారాయణంలో బృందాలుగా వచ్చే భక్తులు



ముందుగా రిజిస్టర్ చేయించుకోవాలి. జప యజ్ఞంలో భాగంగా ఉదయం మండపారాధన, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం, అన్న ప్రసాద వితరణ జరుగును. మరిన్ని వివరాలకు :-81067 87769, 89850 15101, 90305 22445 అను ఫోన్ నెంబర్లను సంప్రదించాలి.

## వాలంటీర్ వ్యవస్థని కొనసాగించాలి

పోదూరు, మార్చి–20, (ప్రభాతవార్త): రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను తిరిగి కొనసాగించాలని వైకాపా రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ కర్రా జయ సరిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పాలకొల్లు వైకాపా కార్యాలయంలో వాలంటీర్ గా వస్తున్న తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్లకు రూ. 5000 నుండి రూ.10000 వేతన పిలిచి విధుల్లోకి తీసుకోవాలన్నారు. వాలంటీర్లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు జోగాధ ఉమా మహేశ్వర రావు, వేంకటేశ్వర స్వామి టెంపుల్ మాజీ ఛైర్మన్ జోగి జోగి వేంకటేశ్వర రావు, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు పెచ్చెట్టి కృష్ణాజీ, మామిడి శెట్టి చిట్టిబాబు,



దేవ రాజేష్, బుంగ జయరాజు, దుర్గా రావు, మహిళ నాయకురాలు హేమలత, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ట గ్రామంలో తాళం వేసిన ఇంటికి చోరీ

మొగల్తూరు మార్చి 20(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు కొత్త ట గ్రామపంచాయతీ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశామని మొగల్తూరు ఎస్సై జి వాసు తెలిపారు ఈ సందర్భంగా దీనికి సంబంధించిన వివరాలు అదే గ్రామానికి చెందిన పొన్నమండ ఏడుకొండలు ఈనెల 19 వ తేదీన ఇంటికి తాళం వేసి చర్చిలో ప్రార్థనకు వెళ్లారు సాయంత్రం తిరిగివచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉంది ఇంట్లో నాలుగు గ్రాములు బంగారం వెండి ఆభరణములు రెండు గ్యాస్ సిలిండరీలు లాప్టాప్ మొబైల్ ఫోన్ అపహరణకు గురైనట్లు గుర్తించారు ఏడుకొండలు వారి కుమారుడు నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి వాసు తెలియజేశారు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు ఈ సంఘటన స్థలాన్ని చేరుకుని శిక్షణ డి.ఎస్.పి కే మానస వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేశారు

## 22న ఉద్యోగ దిక్సూచి- మెగా ప్లేస్మెంట్ డ్రైవ్

భీమవరం మార్చి 20 ప్రభాతవార్త : స్థానిక యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ కెరియర్ సర్వీస్ వారి చే వివి గిరి డిగ్రీ కాలేజీ లో ఈ నెల 22వ తారీఖున ఉద్యోగ దిక్సూచి – మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. లోకమాన్, కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత , సి.పి.డి.సి సెక్రటరీ డాక్టర్ పి . బి.ప్రతాప్ కుమార్ తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అమర రాజా గ్రూప్ , సూర్యమిత్ర ఎక్సమ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ అండ్ టి, ముత్తుట్ ఫైనాన్స్ ,ఇండస్ ఇండ్ బ్యాంకు,ముత్తూట్ ఫైనాన్స్, అరబిందో ఫార్మా, అపోలో ఫార్మసీ, మొదలైన ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్,సూపర్వైజర్, ఫార్మా అసిస్టెంట్, మెషిన్ ఆపరేటర్, లోన్ ఆఫీసర్ మొదలైన ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుంది. వివిధ కంపెనీలలో మొత్తం 500 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని కావున 18–35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షితున్నాం.ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. లింక్ హెచ్ టి టి పి ఎస్://నైపుణ్యం. ఎగవర్నమెంట్.ఇన్ కు పంపించాలి. వివరాలకు:శ్రీనివాస్ –86885 94244 ప్రసన్న – 70138 96277 సంప్రదించొచ్చు.

## ఎంపిపి ఎన్నిక షెడ్యూల్ తో వేడెక్కనున్న అత్తిలి రాజకీయం.

అత్తిలి – మార్చి 20 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ లో ఖాళీగా ఉన్న మండల పరిషత్ అధ్యక్ష పదవికి , ఉపాధ్యక్ష పదవికి ఈ నెల 27 న ఎన్నికలు జరిగేలా రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రకటన జారీ చేయటంతో అత్తిలి లో రాజకీయ వేడి ప్రారంభమైంది. అత్తిలి మండల అధ్యక్షునిగా పనిచేసిన మక్కా సూర్యారావు రెండున్నర సంవత్సరాల పదవీకాలం ముగియటం తో పదవికి రాజీనామా చేసారు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న మంచిలి ఎంపిటిసి దారం శిరీష కూడా ఉపాధ్యక్ష పదవికిరాజీనామా చేసారు. దీనితో రెండు పదవులకు ఎన్నిక అనివార్యమయింది. ప్రస్తుతం ఇంచార్జి ఎంపిపి గా ఈ డు రు గ్రామానికిచెందిన మండల ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండల అధ్యక్షునిగా వ్యవహరించిన మక్కా సూర్యారావు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి టీడీపీ తరపున ప్రచారం చేసారు. గత ప్రభుత్వ హయాంలో రెండో విడత ఎంపిపి గా అత్తిలి ఎంపిటిసి రంభ సుజాత ను ఎన్నికోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ప్రభుత్వం మారినందున సుజాతను ఎంపిపి గా ఎన్నుకుంటారా లేదా కొత్త ప్రభుత్వం కొత్త వ్యూహంతో ముందుకు వెళుతుందా అన్న విషయాన్నీ చర్చించుకుంటున్నారు. గతంలో ఎంపిపి గా పనిచేసిన మక్కా సూర్యారావు పోటీలో వుంటారా అనేది చర్చ జరుగుతోంది. మండల పరిషత్ లో మొత్తం 19 మంది ఎంపిటిసి లలో ముగ్గురు టీడీపీ కి చెందినవారు కాగా ఇద్దరు జనసేన పార్టీకి చెందిన వారు , 14 మంది వైసీపీ ఎంపిటిసిలు ఉండటం వల్ల వైసీపీ అభ్యర్థులే ఎంపిపి , వైస్ ఎంపిపిలు గా గెలిచే అవకాశం ఉ ంది. ఎన్నిక తేదీ దగ్గరపడేసరికి రాజకీయ వ్యూహాలు ఏవిధంగా మారతాయో అన్నది వేచి చూడాల్సిందే.

## ముప్పర్తిపాడు లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ .



అత్తిలి – మార్చి 20 ( ప్రభాత వార్త ): గణపవరం మండలం ముప్పర్తిపాడు యుపి పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కోసం ఉపాధ్యాయులు ఎస్ ఎమ్ సి సభ్యుల ఆధ్వర్యంలో "ఎన్రోల్మెంట్ డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకా లక్ష్మీ కుమారి , పూర్వపు ఎస్ ఎమ్ సి చైర్మన్ సత్తి నాగ వెంకట రెడ్డి , విద్యాదాత అల్లూరి బదరి నారాయణ , అంగన్వాడి టీచర్ టేకి వాణి , పాఠశాల పూర్వ విద్యార్థి నాగేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధిద్దాం



చాట్రాయి, మార్చి 20, ప్రభాతవార్త నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము లో బాగముగా మండలంలో అనేక గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు ప్రచారం నిర్వహించారు. చాట్రాయి మండలంలోని చిత్తపురు, జనార్దనవరం, ఆరుగొలనుపేట, తుమ్మగూడెం, సోమవరం, మర్లపాలెం, పోలవరం, చీపురుగూడెం, చాట్రాయి గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి సారా వల్ల వచ్చే అనర్థాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సభలలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఈ కమిటీల ద్వారా గ్రామలలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన రవాణా చేసిన, వారి వివరాలు తెలియజేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మస్తానయ్య చెప్పారు. నాటు సారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఈ గ్రామ కమిటీల లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలియజేశారు.

## రహదారి మరమ్మతులకు భూమి పూజ



పోదూరు, మార్చి–20, ప్రభాతవార్త: మండలంలోని కొమ్ముచిక్కల గ్రామం నుండి వీరవాసరం మండలం పోలవరం గ్రామం వరకు రహదారి మరమ్మత్తుల పనులకు పోదూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.15.00 లక్షల వ్యయంతో రహదారి మరమ్మత్తుల పనులు చేపడుతున్నట్లు తెలిపారు గత ఐదు సంవత్సరాల కాలంలో రహదారి నిర్మాణాలు లేదా కనీసం మరమ్మతులు కూడా నోచుకోక ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రజలు రవాణా కష్టాలను తొలగిస్తుందని అన్నారు. ప్రజల కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## నేడు జాబ్ మేళ...



ప్రభాతవార్త ఏలూరు :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల (స్కిల్ హబ్), భీమడోలు, ఏలూరు జిల్లా నందు 21-03-2025 (శుక్రవారం) న జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. జితేంద్ర బాబు గారు తెలియజేశారు. ఈ జాబ్ ఫెయిర్ నందు ఒరిజియ్ ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, డైకిన్, ఎన్. ఎస్ ఇన్స్టుమెంట్స్ కంపెనీ ల ప్రతినిధులు పాల్గొంటరని అలాగే సుమారు 192 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని. ఈ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-30 సం॥ వయసు గల వారు అర్హులని తెలియజేశారు. ఇతర వివరాలకు 8184887146, 7710177767 ను (9988853335 – టోల్ ఫ్రీ) ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా మరియు సర్టిఫికెట్స్ నకల తో హాజరు కావాలని తెలియజేసారు.

# వేలంపాటే పాడుతారా! నిబంధనలు కూడా పాటిస్తారా !

### - 78 లక్షల అరవై వేల రూపాయలు పలికిన గోదావరి నదిపై రేవుల వేలంపాట



వేలేరుపాడు, మార్చి 20, ప్రభాత వార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామపంచాయతీ మరియు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం రుద్రంకోట పంచాయతీలకు మధ్య ఉన్నటువంటి గోదావరి నదిపై రేవుల నిర్వహణకు ఈరోజు బహిరంగ వేలము నిర్వహించడం జరిగింది. ఆసక్తికరంగా జరిగిన రేవు పాటులో గత సంవత్సరం 80 లక్షలు పలకగా ఈ సంవత్సరం 2025– 26 సంవత్సరమునకు 78 లక్షల అరవై వేల రూపాయలకు వేలేరుపాడు మండలానికి చెందిన మద్దిగట్ల వాసి బీరబోయిన.కోటేశ్వరరావు సొంతం చేసుకున్నారు. కాగా రుద్రంకోట గ్రామపంచాయతీకి గత సంవత్సరం చెల్లించవలసిన బకాయిలు 18 లక్షలు చెల్లించలేదని రుద్రంకోట గ్రామానికి చెందిన కొక్కెరపాటి. రవీంద్ర అధికారులను, నిర్వాహకులను కాంట్రాక్టర్ను నిలదీస్తూ ప్రశ్నించడం జరిగింది. పాట డబ్బులు చెల్లించకపోతే గత కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఈవో తెలియజేయడంతో గొడవ సద్దుమణిగింది. ఈ రేవు పాటలో రుద్రంకోట కార్యదర్శి బి. దావీదు సర్పంచులు,కూనవరం కార్యదర్శి లు,ఎంపీపీ పాల్గొనడం జరిగింది. బోట్ల నిర్వాహకులు భారీ నగదు చెల్లించి వేలంపాటను కైవసం చేసుకుంటున్నారే తప్ప ఎటువంటి నిబంధనలు పాటించడం లేదని ప్రయాణికులు నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఈసారైనా నిబంధనలు పాటిస్తూ అధిక వసూల్లను ఆపాలని ప్రజలు కోరుకుంటున్నారు. భారీ నగదు చెల్లించి వేలంపాటలు పాడటం ఎందుకు అధికంగా వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురి చేయడం ఎందుకు అని ప్రజలు అనుకోవడం కొసమెరుపు.

## పొగాకు బ్యారన్ లో అగ్ని ప్రమాదం



జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త: జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంలో పొగాకు బ్యరన్ లో అగ్ని ప్రమాదం. బ్యారెన్ లో పొగాకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చెలరేగిన మంటలు. ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది.

## నేడు కామవరపుకోటలో పండల పరిషత్ సమావేశం

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: కామవరపుకోట మండల పరిషత్ సర్వ సభ సమావేశం ఈనెల 21వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎం పి పి మేడవరపు వెంకట సత్య చంద్ర విజయలక్ష్మి అధ్యక్షతన జరుగుతుంద ని ఎంపీడీవో ఎం సరళ కుమారి తెలిపారు.

## స్పెషల్ డ్రైవ్ లో సరైన పత్రాలు లేని వాహనాలకు అపరాధ రుసుం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : స్థానిక ఎస్సార్ పెట్రోల్ బంక్ ఆవరణలో స్కూల్ బస్సు, కాలేజి బస్సులు స్పెషల్ డ్రైవ్ లో ప్రాంతీయ రవాణా అధికారి ఎం మదని ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎస్ రంగ నాయకులు పాల్గున్నారు. ఫిటినెస్ ,ఇన్సూరెన్సు ,లైసెన్స్ లేని వాహనాలకు అపరాధ రుసుం విధించారు.

# బాలికల వసతి గృహ సందర్శనం

**ప్రభాతవార్త ఏలూరు :**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ జీవీఆర్ నగర్ లోని వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. బాలికల వసతి గృహంలో అందిస్తున్న వసతులు పైన అలాగే వారికున్న రక్షణ సౌకర్యాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికల పైన అత్యాచారాలు పెరిగిపోయాయి కావున బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకతాయిల నుండి సమస్యలు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులకు గాని తల్లిదండ్రులకు కానీ లేదా జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ కానీ తెలియజేయాలని సూచించారు. బాధితులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్నివేళలా అందుబాటులో ఉంటుందని కావున బాల బాలికలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని సూచించారు అలాగే బాలికల అత్యాచార నిరోధక చట్టము పైన అవగాహన కలిగించారు మరియు కార్యక్రమంలో న్యాయవాది రత్న రాజు, అసిస్టెంట్ బి .సి.వెల్ ఫేర్ ఆఫీసర్ టి.వేంకటేశ్వర్లు మరియు వసితి గృహ వార్డెన్ ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి భక్తులకు శుభవార్త

## కైకలూరు నుండి ప్రతి శనివారం బస్సు సౌకర్యం

కైకలూరు మార్చి 20 (ప్రభాతవార్త): కైకలూరు నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు భారతీయ జనతా కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి రామ్ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతి శనివారం వాడపల్లికి ప్రయాణమౌతున్న విషయం మనకు అందరికీ



ఎక్కువ మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు విధితమే. వారికి సరైన బస్సు సౌకర్యం లేక చాలా వ్యయ ప్రయాసలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కీర్తి రామ్ ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే ఏలూరు ఏపీఎస్ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రామ్ అయినటువంటి వరప్రసాద్ కి వాడపల్లి భక్తుల విషయం చెప్పగా వారు వెంటనే సహృదయంతో వచ్చే శనివారం అనగా 22 మార్చి 2025 నుండి ప్రతి శనివారం ఉదయం ఐదు గంటలకు కైకలూరు నుండి వాడపల్లికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని వారు నిర్దిష్టమైన హామీ ఇచ్చినట్లు కీర్తి పేర్కొన్నారు.కనుక వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని భక్తులు ఏ విధంగాను ఇబ్బంది పడకుండా క్షేమంగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని రావలసిందిగా భారతీయ జనతా కిసాన్ మోర్చా కోరింది.వాడపల్లి భక్తుల సమస్యను వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగానే వారు వెంటనే స్పందించి భక్తుల సాధక బాధకాలు దృష్టిలో పెట్టుకుని వెంటనే కైకలూరు నుంచి బస్సు వేయటం వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు కీర్తి చెప్పారు.

## కైకలూరు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### - బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గురజాడ ఉదయ్ శంకర్

కైకలూరు మార్చి 20 (ప్రభాతవార్త) కైకలూరు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం 2024–25 సంవత్సరానికి గురువారం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గురజాడ ఉదయ శంకర్ నియమితులయ్యారు.ఉపాధ్యక్షులుగా రాగాని సుబ్రహ్మణ్యేశ్వర రావు,కార్యదర్శిగా కుమ్మరికుంట కోటయ్య,సహాయ కార్యదర్శిగా బోడావుల ఇందిర,కోశాధికారిగా గునుకుల జితేంద్ర బాబు,గ్రంథాలయ కార్యదర్శిగా రజీమున్ని,క్రీడా కార్యదర్శిగా అడ్డగర్ల శాంతి స్వరూప్, సాంస్కృతిక కార్యదర్శిగా సరిపల్లి రత్న రాజు,మహిళా ప్రతినిధిగా కనుమూరి రమాదేవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యవర్గం 27వ తేదీన భాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.



## మద్యం బాటిల్ సీజ్



కుక్కునూరు ప్రభాత వార్త మార్చి 20 : బెల్ట్ షాప్ లో మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ఓ మహిళతో పాటు నాటుసారా అమ్ముతున్న మరో వ్యక్తి ని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సిఐ శ్రీనుభాబు పట్టుకున్నారు మండలం కొని రాజీవ్ నగర్ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడుల చేయగా 10 మద్యం బాటిల్ లు 5 లీటర్ల నాటుసారా దొరికిందన్నారు.మద్యం, నాటుసారా అమ్ముతున్న వ్యక్తుల పై కేసులు నమోదు చేశామని సిఐ శ్రీను బాబు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్మెంట్ ఇన్స్పెక్టర్ వై ఫణి కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు

## ఈనెల 22 తేదీ నుండి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెనుమంట్ర, మార్చి–20, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 352 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2025–26 విద్యా సంవ త్సరం ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్రశిక్షా అభియాన్ ఎస్పీడీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6, 11వ తరగతుల్లో ప్రవేశాలు, 7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికలు దర ఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్లో ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్ సైట్ https://apkgbv.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమస్యలు, సందేహాలుంటే 70751 59996, 70750 39990 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# 'శారీ' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా శారీ. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. శారీ సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హైదరాబాద్‌లో శారీ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, మనం ఎవరితోనైనా డైరెక్ట్‌గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లా డుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసి పోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుం టాం. ఒక్కసారి ఎదుటివారికి దగ్గరయ్యాక భయం వల్లో సైకలాజికల్ ఫీలింగ్ వల్లో మరింతగా అటాచ్ అవుతాం. ఇలా పర్సనల్ విషయాలు షేర్ చేసుకోవడం వల్ల ఆ తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. శారీ సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈచిత్రానికి మూలకథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్బ్‌గా అనిపించింది. సత్య ట్రైన్డ్ యాక్టర్. తను బాగా నటించాడు. శారీ సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయిలు జాగ్రత్తపడతారు. రాజకీయాలు, సినిమాలు వేరు. ఏపీలో మా శారీ సినిమాకు థియేటర్స్ దొరకవు అనుకోవడం లేదు. పోసానిని అరెస్ట్‌చేస్తే ఆయన సినిమాలు ఆపేయరు కదా. సోషల్ మీడియా మనుషులను దగ్గర చేసేందుకు తయారైంది. కానీ ఇప్పుడు దానికి వ్యతిరేకంగా ఒకర్ని మరొకరు తిట్టుకోవడానికి పనికొస్తోంది.




# ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'జాక్-కొంచెం క్రాక్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ గురువారం రోజున విడు దల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో పాటల రచయిత సనారె మాట్లాడుతూ, "శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో పాట రాయటం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ భాస్కర్‌కి,మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలికి, నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, పాటను పాడిన వారికి మన స్ఫూర్తిగా ధన్యవాదాలు" అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, "నాకు ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన బొమ్మరిల్లు భాస్కర్‌కి థాంక్స్. ఇద్దరు సెల్ఫ్ మేడ్ స్టార్స్‌తో ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం నాకు కలిగింది. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్ ప్రసాద్‌కి థాంక్స్" అన్నారు. నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, "సిద్ధు యూత్‌లోనే కాదు.. అన్నీ ఏజ్‌ల వారికి స్టార్ బాయ్‌గా మారారు. 'జాక్' సినిమాను భాస్కర్ చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. గ్యారంటీగా మంచి సినిమా అవుతుందని భావిస్తున్నాను" అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, "ఇంత మంచి పాటను రాసిన సనారెకి థాంక్స్. యూత్‌కి కనెక్ట్ అయ్యేలా పాటను రాశారు. ఇంత మంచి ట్యూన్‌ను అందించిన సురేష్‌కి. డైరెక్టర్ భాస్కర్‌కి థాంక్స్. ఏప్రిల్ 10న మా జాక్ మూవీ థియేటర్స్‌లోకి వస్తుంది. మీకు సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "మూవీకి 'జాక్ కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్‌తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్‌లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్ ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను అన్నారు.



## రామ్ సినిమా రాజమండ్రి షెడ్యూల్ పూర్తి



ఉస్తాద్ రామ్ పోతినేని కథా నాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని ఆర్‌ఎపిఒ22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది ఆర్‌ఎపిఒ22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది. రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలుతెలిపారు. రామ్ జంటగా భాగ్యశ్రీబోర్సే కథా నాయికగా నటిస్తున్న ఈసినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ.

# ఫ్రెష్ కంటెంట్‌తో 'టుక్‌టుక్'

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. మార్చి 21న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలివి.

**మీ నేపథ్యం?**

ఐటీ మల్టీపుల్ కంపెనీలో పనిచేస్తుండేవాడిని, ఆ తరువాత యానిమేషన్ స్టూడియో స్టార్ట్ చేశాను. ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన దర్శకుడు సుప్రీత్‌తో కలిసి మొదటగా అలనాటి చిత్రాలు అనే వెబ్‌సిరిస్ చేశాను. నాకు సినిమాలంటే ఇంట్రెస్ట్ కూడా ఉండటంతో థియేటర్‌సినిమా చేయాలని అనుకున్నాను. సుప్రీత్ చెప్పిన ఈ ఫాంటసీ థ్రిల్లర్ నచ్చడంతో టుక్‌టుక్ చిత్రాన్ని స్టార్ట్ చేశాను. కంటెంట్ నచ్చడంతో అందరూ కలిసి, నేను యానిమేషన్‌లో కూడా ఉండటంతో.. ఈ పాంటసీ కథతో టుక్‌టుక్ కథను ప్రారంబించాం. దీనినే ఫ్రాంఛైజీ. కంటెట్‌తో పాటు కమర్షియల్ అంశాలు.

**టుక్‌టుక్‌పై మీకున్న నమ్మకం ఎలాంటింది?**

కంటెంట్ ఉంటే ప్రేక్షులు ఆదిరిస్తారు అనేది నానమ్మకం, ఏ భాషలోనైనా కొత్తదనం కూడా ఆదరిస్తారు కంటెంట్ నచ్చితేనే కమర్షియల్ హిట్‌లుగా నిలుస్తాయి. ప్రొడ్యూసర్‌గా నా నమ్మకం అదే.

**టుక్‌టుక్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

టుక్ టుక్ అంటే త్రీవీల్డ్ ఆటోను అంటారు. సినిమాలో టుక్ టుక్ ఆటో కీలక పాత్ర పోషించింది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. సినిమాలో ఆర్టిస్టలను కూడా పాత్రలకు ఎవరి సెట్ అయితే వాళ్లనే తీసుకున్నాం.

**టుక్ టుక్‌లో కీలక పాత్ర పోషించిన రోషన్ నటించిన కోర్టు హిట్ కావడం మీ సినిమాకు ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

కోర్టు సినిమా హిట్ అవ్వడం మా సినిమాకు మంచి శుభారంభం. ఈ సినిమాతో కూడా రోషన్‌కు కూడా మంచి పేరు వస్తుంది. తప్పకుండా కోర్టు హిట్ అవ్వడం చాలా ప్లస్ అవుతుంది. మా సినిమాకు కూడా ప్రేక్షకుల్లో మంచి బజ్ వుంది.

**టుక్‌టుక్‌లో ప్రధాన అంశాలు ఏమిటి?**

ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, ఫాంటసీ, థ్రిల్లింగ్ అన్ని అంశాలు ఉంటాయి. ప్రేక్షకులను రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంది.ఎక్కడ కూడా బోర్ కొట్టదు.

**దర్శకుడు సుప్రీత్‌తో ఈ సినిమా చేయడానికి కారణం?**

సుప్రీత్ చెప్పిన కథ బాగా నచ్చింది మా థింకింగ్ కూడా సిమిలర్‌గా ఉంటుంది. మా ఇద్దరి ఆలోచనలు, ఒకేలా ఉంటాయి. అతని మీద చేయగలడు అనే నమ్మకం ఉంది. మా నమ్మకాన్ని నిలబెట్టాడు.

**ఈ చిత్రంలో ఉన్న మ్యాజికల్ ఎలిమెంట్ష్ గురించి?**

వెహికల్‌లో ఉన్నా మ్యాజికల్ ఎలిమెంట్స్‌కు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. టీజర్, ట్రైలర్ చూడగానే అందరిలో ఆసక్తి ఉంది. అసలు ఇది పాంటసీనా, హారర్ అనే ఆసక్తి ఉంది. అందరికి సినిమాలో ఏముంది అనే ఆసక్తి అందరిలో మొదలైంది.

**సినిమా విడుదలకు ముందే అన్ని హక్కులు అమ్మేశారని తెలిసింది?**


సినిమా విడుదలకు ముందే డిజిటల్, శాటిలైట్ రైట్స్ హక్కులకు మంచి ఫ్యాన్సీ రేట్ వచ్చింది. థియేట్రికల్ రిలీజ్ కూడా ఎంతో శాటిస్‌ఫాక్షన్‌గా చేస్తున్నాం.


**మీరు ఎలాంటి సినిమాలు చేయాలని అనుకుంటున్నారు?**

ఈ రిజల్ట్‌ను బట్టి.. ఇదే కాంబినేషన్‌లో ఇంకా బెటర్ సినిమాలు చేయాలని అనుకుంటున్నాను. అన్ని జానర్ సినిమాలు టచ్ చేయాలని ఉంది.

**ఈ సినిమా చూసిన వాళ్ల నుంచి ఏమైనా ఫీడ్‌బ్యాక్ వచ్చిందా?:**

ఆల్‌రెడీ సినిమా చూసిన వాళ్లు మంచి ఫీడ్‌బ్యాక్ ఉంది. ఓటీటీ, శాటిలైట్ వాళ్లు చూసి ఆ హక్కులను తీసుకున్నారు.


నిర్మాత రాహుల్ రెడ్డి




# చట్టాలకు లోబడి మాత్రమే యాడ్స్ చేస్తున్న మా హీరో

బెట్టింగ్ యాప్స్‌కు హీరో విజయ్ దేవరకొండ ప్రచారం చేశాడనే రూమర్స్ ప్రసారమవుతున్న నేపథ్యంలో ఆయన టీమ్ ఈ అసత్య వార్తలపై క్లారిటీ ఇచ్చింది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించాడని, ఆ కంపెనీలు చట్టప్రకారమే నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా విజయ్ పీఆర్ టీమ్ తెలియజేసింది. ఆన్ లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారకర్తగా పరిమితమయ్యారు. విజయ్ దేవరకొండ ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్‌గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రొడక్ట్‌కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్‌కు ప్రచారకర్తగా ఉంటారు. విజయ్ దేవరకొండ అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలియ జేసింది.ఏ 23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గతేడాది ముగిసింది. ఇప్పుడు ఆ సంస్థతో విజయ్ కు ఎలాంటి సంబంధం లేదు. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాలలో ప్రసారమవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. విజయ్ ఇల్లీగల్‌గా పనిచేస్తున్న ఏ సంస్థకూ ప్రచారకర్తగా వ్యవహరించలేదు. పీఆర్ టీమ్ విజయ్ దేవరకొండ.


విజయ్ దేవరకొండ

# యష్ లేటెస్ట్ యాక్షన్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్'

రాకింగ్ స్టార్ యష్.. లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' గురించి అమెరికన్ నటుడు కైల్ పాల్ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇందులో ఆయన ఓ కీలక పాత్రలో నటించారు. దీని గురించి కైల్ పాల్ స్పందిస్తూ "నేను ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సెట్స్‌లో నాకు కలిగిన ఎక్స్‌పీరియెన్స్ బెస్ట్ అని చెబుతాను" అన్నారు భాష పరంగా తనకు తెలియకపోయినప్పటికీ సినిమా సెట్స్‌లోకి అడుగు పెట్టిన వివరాలను ఆయన వివరించారు. 'తెలియని భాషలో భావోద్వేగ సన్నివేశాల్లో నటించటం అనేది ఎంతో సవాలుతో కూడుకున్నది. కానీ ఆ వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను మరచిపోలేను' అని పాల్ వెల్లడించారు. "నేను ఇండియాలో టాక్సిక్ సినిమా షూటింగ్ సమయంలో ఓ గొప్ప అనుభవాన్ని పొందాను. ఆరోజు ఉదయం మూడు గంటలకు షూటింగ్ చేస్తున్నాం. అదొక భావోద్వేగ సన్నివేశం. అలాంటి సన్నివేశంలో నేను కన్నడలో మాట్లాడాలి. ఆ పదాలను తార్కికంగా ఆలోచిస్తూ భావోద్వేగంలో ఉండాలి. కానీ నేను తార్కికంగా ఆలోచించలేకపోయాను. కాబట్టి భావోద్వేగాన్ని గొప్పగా సన్నివేశంలో పలికించలేకపోయాను" అని తెలిపారు పాల్. అయితే నటుడిగా పాల్‌కు ఆ క్షణం ఎంతగానో గుర్తుండిపోయింది. అందుకు కారణం డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ నుంచి ఆయనకు లభించిన మద్దతు. 'డైరెక్టర్ గీతు అద్భుతమైన వ్యక్తి. నేను సన్నివేశాన్ని పూర్తి చేయటానికి చాలా సమయం తీసుకున్నప్పటికీ ఆమె సహకారాన్ని అందించింది. మీరు ఈ సన్నివేశంలో బాగా నటించగలరు. ప్రయత్నించండి.. కావాలంటే ఇంకా సమయం తీసుకోండి అని నన్నెంతగానో ఉత్సాహపరిచారు. ఇది నటుడిగా నేను ఎదుర్కొన్న గొప్ప అనుభవం. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అన్నారు కైల్ పాల్. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న టాక్సిక్ చిత్రం కన్నడ చిత్రసీమ పేరుని మరో అడుగు ముందుకు తీసుకెళ్లటానికి వేస్తోన్న ధైర్యమైన అడుగుగా ప్రస్తావించవచ్చు. ఆడియెన్స్‌కి సినిమాటిక్ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ అందించనుంది. కన్నడ, ఇంగ్లీష్‌లో రూపొందిస్తోన్న తొలి భారీ చిత్రంగా టాక్సిక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మన భారతీయ కథనానికి, అంతర్జాతీయ ప్రేక్షకుల మధ్య వారధిగా ఈ చిత్రం నిలుస్తుంది. గొప్ప సంస్కృతి కలిగిన కన్నడ చిత్రసీమను మన ఇండియన్ సినీ ప్రేక్షకులకు ఓ సరికొత్త ప్రామాణికతను నిర్ధారిస్తూ ముందుకు తీసుకెళ్లటానికి ఈ చిత్రం కేంద్రబిందువుగా మారుతుంది. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలు సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' చిత్రం యాక్షన్ జోనర్‌కి ఓ సరికొత్త నిర్వచనాన్ని చెప్పనుంది.



# 'చౌర్య పాఠం' నుంచి సాంగ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ టెర్రిఫయింగ్ నెంబర్ ఆడ పిశాచం సాంగ్‌ని రిలీజ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ ఎనర్జిటిక్ వైబ్ అండ్ బీట్స్‌తో క్యాచిగా కంపోజ్ చేశారు. ఆంథోనీ దాసన్ సాంగ్‌ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. భాస్కరభట్ల రవికుమార్ రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ కాస్ట్ ప్రజెన్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఈ సాంగ్ ఇన్సంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాంద్ మ్యూజిక్ అందిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్య పాఠం ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది. తారాగణం: ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ, రాజీవ్ కనకాల, మస్త్ అలీ, మాడి మానేపల్లి, అంజి వల్గుమాన్, ఎడ్వర్డ్ పెరెజీ, సుప్రియ ఐసోలా, క్రిష్ రాజ్, సహదేవ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం:నిఖిల్ గొల్లమారి, నిర్మాత: నక్కిన త్రినాధరావు, బ్యానర్: నక్కిన నెరేటివ్, కథ అండ్ డీవోపీ: కార్తీక్ ఘట్టమనేని, ప్రొడక్షన్ డిజైన్: శ్రీ నాగేంద్ర తంగాల, సంగీతం: దావ్‌జాంద్, ఎడిటర్: ఉత్తర, సహ నిర్మాత: వి చూడామణి, సాహిత్యం: బాస్కర బట్ల, కళ్యాణ చక్రవర్తి, రోల్ రైడా.




# 'పెళ్లికాని ప్రసాద్' ప్రిరిలీజ్

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ పెళ్లి కాని ప్రసాద్. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్‌తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్‌గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో సప్తగిరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బ్రహ్మానందం మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుకి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈసినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్‌కి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డికి థాంక్యూ. ఎస్విసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్‌తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. తనకి ఈ సినిమా చాలా కొత్త జీవితాన్ని ఇస్తుంది. మా నిర్మాతలు చాలా ప్యాషన్‌తో పని చేశారు. ప్రమోదిని తన క్యారెక్టర్‌లో డామినేట్ చేశారు. ఇకపై ఆమెకు వచ్చే క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. ఈ సినిమా చూసిన వాళ్లంతా కూడా ప్రమోదని యాక్టింగ్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాలో నాకు మా ఫాదర్ క్యారెక్టర్ చేసిన మురళీధర్‌కి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. మా ఇద్దరి క్యారెక్టర్స్ మిమ్మల్ని చాలా అలరిస్తాయి. హీరోయిన్ ప్రియాంక శర్మ చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమా తర్వాత తనకి మంచి అవకాశాలు వస్తాయి. సినిమా ఫన్ బ్లాస్ట్ లా ఉంటుంది. మార్చ్ 21న థియేటర్స్‌కి వస్తున్నాం. మీ గొప్ప మనసుతో ఆదరించాలని కోరుకుంటున్నాను. 100శాతం థియేటర్స్‌లో ఆడియన్స్‌ని నవ్విస్తాం. 20 సంవత్సరాలు అయింది ఇండస్ట్రీకి వచ్చి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. కమెడియన్‌గా మీ గుండెల్లో నిలిచిపోయే సినిమాలుచేశాను. హీరోగా మంచి సినిమాలు చేశాను. ప్రతిసారి నన్ను నేను నిలబెట్టుకోవడానికి చేసిన యుద్ధంలో ఇండస్ట్రీ, ఆడియన్స్ నాకు అండగా ఉన్నారు. ప్రభాస్ అన్న, వెంకటేష్, మారుతి అన్న, ఎస్కేన్ దిల్ రాజ్, శిరీష్, హర్షిత్ అన్న, అనిల్ రావిపూడి అన్న ఇంతమంది గొప్ప వ్యక్తుల బ్లెస్సింగ్స్ మా సినిమాకి దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ వేడుకు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేసిన జగన్ అన్నకే థాంక్ యూ. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజయాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. పెయిడ్ ప్రీమియర్స్ 100శాతం ఫుల్ అవుతున్నాయి. దయచేసి సినిమా చూడండి. బ్లెస్ చేయండి. మీ ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడుతూ, అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి రావడానికి ప్రధాన కారణం సప్తగిరి. చిరంజీవి మొన్న బ్రహ్మా ఆనందం ఈవెంట్‌కి ఇన్విటేషన్ లేకుండానే నేనే వస్తానని వచ్చారు.



21- 3pg 9 cheli:21- 3pg 9 cheli.qxd 3/20/2025 5:03 PM Page 1



# విశ్వ రహస్యాలను ఛేదిస్తూ..



చిన్నారుల్లో సైన్స్‌పై ఉండే ఆసక్తికి తల్లిదండ్రులు పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తిని ప్రోత్సహిస్తే గొప్ప ఫలితాలు. వాళ్ళు వస్తారు. అందుకే చుక్కలు దాటి కనపడని విశ్వ రహస్యాలను ఛేదిస్తున్న ఖగోళ శాస్త్రవేత్త, తెవాలి అమ్మాయి పక్కా రాగదీపిక ప్రయాణం కంటికి కనిపించే ప్రయాణం.

నేను ఇంజినీరింగ్ చేయను... పదో తరగతిలోనే సైంటిస్ట్ కావాలనే లక్ష్యం చెప్పాను కానీ మా అమ్మ కాదనలేదు. తండ్రి రాజగోపాల్ కేంద్ర ప్రభుత్వ సివిల్ ఇంజనీర్, తల్లి కనకదుర్గ వీణా విద్వాంసు రాలు. నా లక్ష్యాన్ని చేరుకోవడానికి సాధ్యమైన మార్గాలను వెతకడం ప్రారంభించిన మా నాన్న నన్ను ఢిల్లీకి బదిలీ చేశారు. అక్కడ ఖివిద్యామందిర్ క్లాసెస్‌ఖి అనే శిక్షణా సంస్థ ఉండేది. ఇంటర్మీడియట్ స్కూల్లో పక్క కాలేజీకి వెళుతున్నప్పుడు, నేను ఆదివారాలు ఆ క్లాసులకు వెళ్లేదాన్ని, వారు భావన డైరీలో పాఠాలు చెప్పేవారు. 2007లో, సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించేందుకు కేంద్రం WEST (నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్)ను ప్రవేశపెట్టింది. అది రాసి శాంతినికేతన్ లో ఇంటిగ్రేటెడ్ MC చేయడానికి 2010లో సీటు సంపాదించాను. ఫిజిక్స్ మేజర్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బయాలజీ మైనర్ సబ్జెక్టులు

**సైన్స్‌పైన ఆసక్తి ఎందుకంటే...!**

మా నాన్న అహ్మదాబాద్‌లోని ఇస్రో సెంటర్‌లో డిప్యూటేషన్‌పై పనిచేశారు. అక్కడ ఐదు తరగతులు చదివాను. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించిన 'యంగ్ సైంటిస్ట్' కార్యక్రమంలో చేరి, ఆదివారాల్లో దూరదర్శన్‌లో సైన్స్ ప్రయోగాలు చూసేవాడిని. ఇదంతా సైన్స్‌కు దారితీస్తే.. న్యూటన్ చలన నియమాలు భౌతికశాస్త్రంపై ఆసక్తిని కలిగించాయి. గెలాక్సీలు ఒకదానికొకటి దూరమవుతున్నాయని, విశ్వం విస్తరిస్తున్నదని చెప్పిన భౌతిక శాస్త్రవేత్తలకు 2011లో నోబెల్ బహుమతి లభించింది. అప్పటి నుంచి విశ్వం గురించి పరిశోధించాలనుకున్నా. శాంతినికేతన్‌లో ప్రతినెలా రూ.5 వేలు స్కాలర్‌సిప్‌తోపాటు, ఏటా పరిశోధించాలనుకున్నా. శాంతినికేతన్‌లో ప్రతినెలా రూ.5వేల స్కాలర్‌షిప్‌తోపాటు ఏటా పరిశోధనకు రూ.20 వేల గ్రాంటు వచ్చేది. అక్కడ చదువుతూ టిఐఎఫ్ఆర్ బాంబే, పిఎల్ఆర్ అహ్మదాబాద్, ఆరిస్ నైనీతాల్‌లలో ఏటా వేసవిలో ఇంటర్న్‌షిప్‌లు చేసేదాన్ని. చివరి ఏడాది బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్‌లో 'సన్‌స్పాట్స్'పైన పరిశోధనలు చేశా. మొదటిసారి పేపర్ ప్రచురితమైంది అప్పుడే జర్మనీలో మాక్స్‌ప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ సిస్టమ్స్‌లో మూడు నెలల ఇంటర్న్‌షిప్ చేశా.

**ఎన్నో ప్రయోజనాలు** నేను యునైటెడ్ స్టేట్స్‌లోని అరిజోనా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి లో చేరాను. మూడవ సంవత్సరంలో యుకెలో జరిగిన ఒక సమావేశానికి హాజరైతే బ్లాక్ హోల్స్ మరియు డ్వార్ఫ్ గెలాక్సీల ఉనికిపై మంచి చర్చ జరిగింది. అదనంగా ఆ దశలో పిహెచ్‌డి పూర్తి చేయడానికి మరింత సమయం ఉంటే, పరిశోధన చేస్తానని గైడ్‌ను అడిగాడు. ఇది 5000 ఫైబర్ ఆప్టిక్ కెమెరాలతో ఒకేసారి 5000 గెలాక్సీల చిత్రాలను తీస్తుంది. మరుగుజ్జు గెలాక్సీలలో దాదాపు 500 బ్లాక్ హోల్స్ ఉన్నాయని అప్పటి వరకు భావించారు. కానీ 2500 ఉంటుందని నా నేతృత్వంలోని బృందం గుర్తించింది. ప్రాజెక్ట్ 2023లో పూర్తయినప్పటికీ, మేము నిశితంగా పరిశీలించి డిసెంబర్ 2024లో వివరాలను వెల్లడిస్తాము. దాంతో ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రోఫిజికల్ జర్నల్‌లో మా పరిశోధనా పత్రం ప్రచురితమైంది. నేను ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ యుటాలో పోస్ట్‌డాక్టోరల్ పరిశోధకురాలిని. "గెలాక్సీలు, బ్లాక్‌హోల్స్ ఎలా వ్యాపినత అవుతుంది అనే పరిశోధనలు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉన్నాయా లేదా అనేది దైనందిన జీవితంలో ఖగోళ శాస్త్ర ఆవిష్కరణలు ఉపయోగపడతాయి. ప్రతి సంవత్సరం నేను డిసెంబర్ మరియు జనవరి నెలల్లో భారతదేశంలో ఉంటాను. సంక్రాంతి నాడు అమ్మతో కలిసి బొమ్మలు వేస్తారు. ఒక అభిరుచిగా, మీరు పజిల్స్ చేస్తారు, మీరు బోర్డ్ గేమ్స్ ఆడతారు. నాకు ప్రయాణాలు అంటే ఇష్టం. నేను నా తల్లిదండ్రులతో కలిసి విహారయాత్రలకు వెళ్తాను. నన్ను సంప్రదించే భారతీయ విద్యార్థులకు నేను మార్గనిర్దేశం చేస్తాను. అతను భారతదేశానికి తిరిగి వచ్చి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ స్థిరపడతా.

# పిల్లల భవిష్యత్తుకు ప్రాజెక్టులు పునాది



ఉషారాణి

**ఆ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయుడు... నేను వచ్చినట్లు వ్యవహరించరు, నేను వెళ్లను. పిల్లలకు ఆటల ద్వారా పాఠాలు చెబుతారు. ప్రాజెక్టులతో భవిష్యత్తుకు గట్టి పునాది వేస్తారు. ఉపాధ్యాయుడు సిహెచ్. ఉషారాణి. ఆ వివరాలు ఆమె మాటల్లోనే... 2018లో బొబ్బిలిలో జరిగిన 'జన్మభూమి' కార్యక్రమంలో మా స్కూల్ స్టూడెంట్ 'బాగా మాట్లాడాడు'. మీరు పెద్దయ్యాక ఏమవుతారు?"అని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించగా.. "డాక్టర్" అంటూ సీఎం తన సోషల్ మీడియా ఖాతాలో**

పోస్ట్ చేసి.. ఎంతో గర్వంగా ఉంది అని రాశారు. నేనప్పుడు చాలా సంతోషపడ్డా. ఆ పాప మాత్రమే కాదు, మా పాఠశాలలో పిల్లలందరూ అలగే చురుగ్గా, లక్ష్యంపైన స్పష్టతతో ఉంటారు. వాళ్లని నా సొంత పిల్లలుగానే భావించి పాఠాలు చెబుతాను. వాళ్ల ఆలోచనల్ని తెలుసుకుని లక్ష్యాలు నిర్దేశించుకునేలా మార్గనిర్దేశం చేస్తారు. జబ్బిలి మధు పిరికి, తండ్రి వీరాచారి, తల్లి లక్ష్మి 2000లో ఉద్యోగంలో చేరారు. పట్టణంలోని శ్రీవేణుగోపాల ప్రాథమిక పాఠశాలలో 12 ఏళ్లుగా పనిచేస్తున్నాడు. 2004లో ఒక అబ్బాయి పుట్టాడు. ఏడాదిగా కిడ్నీ సంబంధిత సమస్య ఉందని తెలిసి తట్టుకోలేక ఆ డిప్రెషన్ నుంచి బయటపడేందుకు స్కూల్ టీచర్‌గా పని చేస్తూ వారికి శిక్షణ ఇచ్చింది. పుస్తకాలకే పరిమితం కాకుండా బొమ్మలు, ప్రాజెక్టులు, పాటలు, పిల్లలకు అర్థమయ్యేలా పెయింటింగ్, కెరీర్ ఆలోచనలు, సీడ్ షేర్లతో సబ్జెక్ట్ బోధిస్తారు. వివిధ రంగాలకు చెందిన వారిని పాఠశాలకు ఆహ్వానించి వారి అనుభవాలను పంచుకుంటారు. దీంతో పిల్లలకు ఆయా వృత్తులపై అవగాహన కలుగుతుంది.

**ప్రత్యేక వెబ్‌సైట్...** కరోనా వైరస్ సమయంలో వాట్సప్ గ్రూపుల ద్వారా పిల్లలకు హోం వర్క్ ఇస్తున్నారని ఆ సమయంలో తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. నేను వారి దృష్టిని ఫోన్ నుండి మళ్లించాలనుకుంటున్నాను. గేమ్ డిజైనింగ్‌పై అవగాహన ఉన్న మా అబ్బాయి. నేను సహాయంతో ఆన్ లైన్ గేమ్‌లను తయారు చేయ దానికి ముందు, క్రికెట్‌కు సంబంధించిన పదాలతో విభిన్నమైన గేమ్‌ను తయారు చేసాను. దానికి మంచి ఆదరణ లభించింది. క్రమంగా ఇంగ్లీషు, గణితం, సైన్స్, తెలుగు పాఠ్యాంశాలతో కూడిన ఆటలను అభివృద్ధి చేశాం. వీటిని ఆడటం ద్వారా విద్యార్థులు ట్రయల్ మరియు ఎర్రర్ ద్వారా నేర్చుకుంటారు. ఆ తర్వాత 'మైస్మార్ట్‌క్లాస్' వెబ్‌సైట్‌ని ప్రారంభించి, అందులో అన్ని ఆటలు వేసి, దానికి విదేశాల నుంచి వ్యూస్ వస్తున్నట్లు చూశాడు రంజన్. విజయనగరం డైట్ విద్యార్థులు టీచింగ్ ప్రాక్టీస్ కోసం ఈ వెబ్‌సైట్‌ను చూస్తున్నారని తెలిసి సంతోషిస్తున్నాను. విదేశాల్లోని డిజిటల్ కంటెంట్ తప్పించుకుని పిల్లలకు చూపుతుంది. ఈ విషయంలో మానవ వనరుల శాఖ నుంచి కూడా ప్రశంసలు అందాయి. ఎన్నారైలు నుంచి ప్రశంసలు కూడా అందుకున్నారు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ 2001లో సైన్స్ పాఠ్య పుస్తకాలు రాశా రని, ఎన్ఆర్ఐ శివరామ కృష్ణ, వాసవి రూ.50 వేలు పుస్తకాలు అందించారని, 302లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనప్పుడు లైబ్రరీని ఏర్పాటు చేశామన్నారు. సంఘం (లేవా) నుంచి ఆతిథ్యం అందుకోవడం వల్ల పిల్లల హాజరు పెరిగింది. చదువులో చాలా మెరుగు పడ్డారు. జీవితంలో సంతోషం తప్ప దుఃఖం లేదిప్పుడు!




# వారి అందం వెనుక చిట్కాలు

**నల్లని వెంట్రుకలతో చిక్కటి వెంట్రుకలు, పాలు పెరుగు లాంటి మృదువైన చర్మం, కలువ లాంటి పెద్ద కళ్లు.. అరేబియా లేడీ అందాన్ని వర్ణించడానికి పదాలు సరిపోవంటే అతిశయోక్తి కాదు. మరి, వారికి అంత అందం ఎలా వచ్చింది? అదంతా సహజసిద్ధమైన పదార్థాల పుణ్యమే అంటున్నారు మీరు, ఆ రహస్యాలు ఏంటో తెలుసుకుందాం**

**అవకాడో....** సాలార్‌లో అవకాడోను పాస్ డిస్‌గా వాడే అలవాటు మనకు ఉంది, కానీ అరేబియన్‌లు కూడా అందం



సంరక్షణలో భాగం చేసుకుంటారు. అవకాడో గుజ్జులో తేనె, నిమ్మరసం, కొద్దిగా కొబ్బరినూనె కలిపి రాసుకుంటే చర్మం మృదువుగా మారుతుంది. అవకాడో నూనెతో మసాజ్ చేస్తే ఫలితం ఉంటుంది.

**అర్గన్ నూనె.....** అరేబియన్ల అందం పోషణలో అర్గాన్ నూనెకు చాలా ముఖ్యమైన స్థానం ఉంది. స్కాల్ప్ నుండి గోళ్ళ వరకు ప్రతి బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో భాగంగా దీనిని ఉపయోగించేందుకు ఇష్టపడతారు. ఆర్గాన్ ఆయిల్ తరచుగా జుట్టు, చర్మం మరియు గోళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగిస్తారు. అరేబియా ఒంటెల వెంట్రుకలు, కనుబొమ్మలు మరియు వెంట్రు కలు దట్టంగా పెరగడానికి వారు ఈ నూనెను ఉపయోగిస్తారు. పరిష్కారం చర్మం పొడిబారకుండా నిరోధించడానికి తేనె ఉపయోగపడుతుంది.

**తేనె..** చర్మాన్ని బిగుతుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. అరేబియా తేనెటీగలు కూరగాయల రసంలో తేనె కలిపి ముఖానికి ప్యాక్ వేసుకుంటే! దీని వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అరేబియన్ బామలు కీరదోస రసంలో తేనెను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటారట! దీనివల్ల చర్మం కాంతులీనుతుం దంటున్నారీ ముద్దుగుమ్మలు.

**గుడ్డు వెరీ గుడ్డు ...** గుడ్డులోని తెల్లసొన చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. అలాగే గుడ్డుతో హెయిర్ ప్యాక్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ ఆరోగ్యంగా ఉంటాయి. అయితే, అరేబియా మహిళలు తమ జుట్టును ప్యాక్ చేయడానికి గుడ్లు, కొబ్బరి నూనె మరియు నువ్వుల నూనెను ఉపయోగిస్తారు. దీని వల్ల ఫోలికల్స్ దృఢంగా మారి వెంట్రుకలు వేగంగా పెరుగుతాయి.

**కెపిర్ ...** టర్కీ మరియు అరబ్బుల మాదిరిగానే, వారు తమ అందం కోసం కేఫీర్‌ను తయారు చేస్తారు. వారు పెరుగును ఉపయోగిస్తారు. ఈ క్రమంలో, టర్కీలు ఆహారంగా తీసుకుంటాయి. అరేబియన్లు దీనిని ఆహారంతో పాటు జుట్టు మరియు చర్మం పాచెస్ కోసం ఉపయోగిస్తారు. కేఫీర్‌కు ప్రత్యామ్నాయంగా, మనకు అందుబాటులో ఉన్న పులియబెట్టిన పెరుగును ఉపయోగించవచ్చు.

**కలబంద** గుజ్జులో పసుపు, ఆర్గాన్ ఆయిల్ కలిపి చర్మానికి రాసుకుంటే మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం మెరుస్తుంది. వయసు పెరిగినా చెరిగిపోని అరబిక్ బీమత్స్ చర్మం అందాల రహస్యం ఇదే!

# ఛాతీ పరిమాణం పెరగాలంటే..

వక్షోజాల ఆకృతి అమ్మాయిల అందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అయితే ఛాతీ పరిమాణం తక్కువగా ఉన్న అమ్మాయిలు ఆత్మన్యూనతకు గురవుతుంటారు. ఇలాంటి వారు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతోపాటు కొన్ని వ్యాయామాల్ని రోజువారీ జీవనశైలిలో భాగం చేస కోవడం వల్ల సహజసిద్ధం గానే ఛాతీ పరిమాణాన్ని పెంచుకోవచనచంటున్నారు నిపుణులు.



**ఈ వ్యాయామాలు ..**

★ వాల్ ప్రెస్‌లు పుష్ అప్‌లు, వీటిని చేతులు గోడకు తాకేలా చేస్తారు

★ ఆర్మ్ సర్కిల్స్ చేతులు చాచి తిప్పబడతాయి!! చేతులు చాచి చప్పట్లు కొడుతూ సాయుధ ప్రెస్‌ను ముందుకు తీసుకురావడం

★ ప్రార్థన భంగిమ చేతులు కలిపి మరియు ముందు చాచి, ఆపై వంగి

★ క్షితిజసమాంతర వెస్ట్ ప్రెస్ రెండు చేతులను మోచేతుల వద్ద వంచి పైకి లేపండి. ఇప్పుడు, తాడును కదుపుతున్నప్పుడు, ఈ రెండు చేతులను ముందుకు తీసుకురండి మరియు వాటిని తిరిగి కలపండి. ఛాతీ ప్రెస్ ఎక్స్‌టెన్షన్‌లు పడుకుని డంబెల్స్‌ని ఎత్తడం. ఈ వ్యాయామాలన్నీ ఛాతీ కండరాలను బలంగా చేస్తాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**పరిమాణం ముఖ్యం!** స్తనాల సైజును పెంచుకోవాలంటే మరీ బిగుతుగా ఉండే బ్రాలను ఎంచుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటికి బదులు మీ రొమ్ముల సైజును బట్టి సరైన సైజు బ్రాని ఎంచుకోవాలి. ఈ క్రమంలో నిపుణుల సలహాలు పాటించడం మంచిది. అలాగే రోజుకు ఒకసారి రొమ్ములను మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి పునరుత్పత్తి హార్మోన్లు ఉత్తేజిత మవుతాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కొందరు వ్యక్తులు సహజంగా రొమ్ము పరిమాణాన్ని పెంచడానికి విటమిన్ సప్లిమెంట్లను ఉపయోగించాల నుకుంటున్నారు. అలాంటి వారు సొంతంగా కాకుండా నిపుణుల సలహా మేరకు వాటిని ఉపయోగించాలి. ఈ వ్యాయామాలన్నీ ఛాతీ కండరాలను బలంగా చేస్తాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఛాతీ పరిమాణం పెంచుకునే క్రమంలో మరీ బిగుతుగా ఉండే బ్రాలను అస్సలు ఎంచుకోవద్దని చెబుతున్నారు నిపుణులు. కాబట్టి వీటికి బదులుగా వక్షోజాల పరిమాణానికి అనుగుణంగా సరైన సైజు బ్రాను ఎంపిక చేసుకోఆల్సి ఉంటుంది. ఈ క్రమంలో నిపుణులు సలహాలు పాటించడం మంచిది. అలాగే రోజుకు ఒకసారి రొమ్ములను మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి పునరుత్పత్తి హార్మోన్లు ఉత్తేజితమవుతాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కొందరు వ్యక్తులు సహజంగా రొమ్ము పరిమాణాన్ని పెంచడానికి విటమిన్ సప్లిమెంట్లను ఉపయోగించాలనుకుంటున్నారు. అలాంటి వారు సొంతంగా కాకుండా నిపుణుల సలహా మేరకు వాటిని ఉపయోగించాలి.

# ఆయుష్షు పెంచే స్నేహితులు

కొంత మంది "స్నేహమే ప్రాణం, స్నేహమే శాశ్వతం" అని పాడటమే కాకుండా దాన్ని కచ్చితంగా పాటిస్తారు. అలాంటి వారు నిజంగా అదృష్టవంతులు. కొన్ని అధ్యయనాలను విశ్లేషించిన తర్వాత, స్నేహితులకు ప్రాధాన్యత ఇచ్చే వారి ఆయుర్దాయం 30 శాతం ఎక్కువగా ఉందని వారు కనుగొన్నారు. అదే సమయంలో, అధిక బరువు, ఒకే జీవులలో వ్యాయామం లేకపోవడం. ఆల్కహాల్ ఓవర్ డోస్ వంటి లక్షణాలు ఉన్నాయి. ఫలితంగా ఆందోళన, ఒత్తిడి, మతిమరుపు, మతిమరుపు... మరెన్నో. వీటికి తోడు స్నేహితుల సంఖ్యే కాదు, కష్టకాలంలో సన్నిహితంగా ఉండే వారి వల్ల కూడా గుండె ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. స్నేహితులు మీ పక్కన ఉంటే ఎలాంటి కష్టాల్లోనైనా మీకు అండగా నిలుస్తారు. మీకు నీరసంగా అనిపిస్తే, మీరు వైద్యుడిని సంప్రదించమని సలహా ఇస్తారు. కష్ట సమయాల్లో ఓదార్పునిస్తారు, అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే, ఆఫీసు నుంచి ఇంటికి రావడానికి ఆలస్యమైతే మీ పిల్లలను చూసుకుంటారు. ఒంటరి జీవితం తీవ్రమైన సమస్యగా ఆమె గుర్తించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ దిశగా పని చేసేందుకు 'సామాజిక' కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ



సంస్థ ప్రకారం, అన్ని వయస్సుల మరియు ప్రాంతాల ప్రజలు ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నారు. 25 శాతం మంది పెద్దలు మరియు 10 శాతం మంది టీనేజర్లలో ఈ సమస్య ఉంది. పాఠశాలలు, కార్యాలయాలు మరియు నివాస ప్రాంతాలు నాలుగు కలిసే కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సంస్థ సూచిస్తుంది.

# అశ్వమేధం.. నిధుల సేకరణ

కురుక్షేత్ర యుద్ధానంతరం పరిపాలనా బాధ్యతలు చేపట్టిన ధర్మరాజు తన బంధువులను కోల్పోయాడని అశాంతి నెలకొంది. అది గమనించిన వ్యాసమహర్షి అశ్వమేధ యాగం చేయమని సూచించడమే కాకుండా యాగ సంస్కారాలను కూడా వివరించాడు. అందుకు కావాల్సిన నిధుల విషయానికి వస్తే.. ఉన్న డబ్బులన్నీ ఖర్చయ్యాయి. ప్రపంచమంతా వెతికినా.. చిల్లిగవ్వ లేదు అన్నారు. భీముడు. షోడశ రాజులలో ఒకరైన మరుత్తు హిమవత్పర్వతం మీద ఒక యజ్ఞం చేసి బ్రాహ్మణులకు దానమివ్వగా మిగిలిం దక్కడే వదిలేసినట్లు గతంలో వ్యాసమహర్షి చెప్పిన సంగతి వారికి గుర్తొచ్చింది. అంతే ధర్మరాజులో ఉత్సాహం ప్రవేశించింది. యాగం చేసేందుకు ధృతరాష్ట్రుడు, కుంతీదేవిల అనుమతి అడిగాడు. వారి సమ్మతితో అనేకమంది మిత్ర రాజులు, వీరులు తోడు రాగా హిమవత్పర్వతం చేరి వ్యాసుడి కోసం ప్రార్థించాడు. వ్యాసుడు ప్రత్యక్షమై వారికో ప్రదేశం చూపించి మహాశివుడు, కుబేరుడు, మణిభద్రుడు, యక్షులు, ప్రమథగనాలు, సమస్త భూతాలను ఆవాహభన చేసి పూజించమన్నాడు. తర్వాత , వ్యాసుడవి ఆదేశం మేరకు ఒకచోట మహబలాఢ్యులైన సేవకులు తవ్వడం ప్రారంభిం చారు. కొంత సేపటికి నిధులు బయటపడ్డాయి. ఆ బంగారు కాంతులతో నలుదిక్కులు ప్రకాశించారు. . పాండవ సోదరులు సంతృప్తుల య్యారు. ధర్మరాజు ఆ నిధులను పూజించి, వ్యాస మహర్షికి సాష్టాంగ నమస్కారం చేసి కృతజ్ఞతలు తెలిపాడు. వేలాది బండ్లు, ఒంటెలు, గుర్రాలు, ఏనుగుల మీద బంగారు మూటలు వేశారు. బలాఢ్యులెందరో బంగారు మంచాలు, రోళ్ల లాంటి వస్తువుల్ని మోస్తుండగా హస్తినాకు బయల్దేరారు. వీరి సౌకర్యం కోసం రెండు కోసులకొక మజిలీ ఏర్పాటుచేసి ఆహారం, విశ్రాంతి దొరికేట్లు చేశాడు ధర్మరాజు. అలా తరలిపోతున్న బంగారు నిధిని చూసి దేవతలు సైతం ఆశ్చర్యపోయారు.



ఆధ్యాత్మికం

# ప్రేమ మొక్కలివి

**ప్రేమకు గుర్తు హృదయం.. అందుకే నచ్చిన వారికి ఈ ఆకృతిలో కానుకలు ఇస్తుంటారు.** బదులుగా ఈ సారి హార్ట్‌షేప్ ఆకులున్న ఈ మొక్కల్ని ఇవ్వండి.

**హోయాకెర్రి :** చిన్న చిన్న హృదయాకారపు ఆకులతో చూడ ముచ్చటగా కనిపిస్తుంది మొక్క. దీన్నే లవ్ ప్లాంట్, స్వీట్ హార్ట్ అని కూడా అంటారు. మెయింటెనెన్స్ తక్కువగా ఉండే ఈ మొక్కని ఇంట్లోనూ, ఆఫీసులోనూ సులువుగా పెంచుకోవచ్చు.



**స్ట్రింగ్ ఆఫ్ హార్ట్స్ :** ఫెంగ్‌షుయ్ ప్రకారం తూర్పు ఆసియా దేశాల్లోని జంటలు.. ప్రేమ, శాంతికి చిహ్నంగా ఈ మొక్కను ఇచ్చిపుచ్చుకుంటారట. వేలాడుతోన్న తీగలకు అతుక్కుని ఉన్న చిన్న చిన్న హృదయాకారపు ఆకులతో కనువిందు చేస్తుంది హృదయ లత.





**ఆంథూరియం ఆండ్రియానమ్ :** హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే ఆకులు, అదే ఆకృతిలో ఎరుపు, గులాబీ రంగుల్లో పూసే పూలలో భలేగా ఉంటుందీ మొక్క. ఇండోర్‌లో పెరిగే దీన్ని ఎప్పుడూ కళ్లెదుటే ఉంచుకోవచ్చు.

# మద్దూరు వడ



**కావలసినవి :** బియ్యపిండి, అరకకప్పు, మైదా, అరకప్పు, అరకప్పు, కంది పప్పు అరకప్పు, పచ్చిమిర్చి ముక్కలు, సన్నగా తురుముకోవాలి, కొద్దిగా కొత్తిమీర, కొన్ని స్పూన్ల ఉప్పు, సరిపడా మంచినీళ్ళ, వేయించడానికి సరిపడా నూనె వేయాలి.

**తయరీ:** బేసిన్‌లో బియ్యం పిండి, రవ్వ, మైదా వేసి కలపాలి. అందులోనే సన్నగా తరిగిన ఉల్లి తురుము పచ్చిమిర్చి తురుము, కరివేపాకు తురుము కొత్తిమీర తురుము, ఉప్పు వేసి కలపాలి. తరవాత విడిగా టేబుల్‌స్పను నూనె వేసి స్పూనుతో కలపాలి. తరవాత సుమారు నాలుగైదు టేబుల్‌స్పూన్ల నీళ్లు పోసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చేతులతో చపాతీ పిండిలా కలపాలి. మరీ అతుక్కున్నట్లుగా అనిపిస్తే నాలుగు టీస్పూన్ల మైదా కలపాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి. తరవాత పిండిని చిన్న ఉండల్లా చేసి, ప్లాస్టిక్ కాగితం మీద చేతులతోనే మందపాటి చెక్కల్లా వత్తి కాగిన నూనెలో వేసి వేయించి తీయాలి. ఇలాగే అన్నీ చేసుకుని వేయించాలి. వీటిని నేరుగాగానీ కొబ్బరి చట్నీతోగానీ వడ్డించొచ్చు.

ఆట

## ఫుట్‌బాల్ మ్యాచ్‌లో..
# భారత్ ఘన విజయం
### 3-0తో మాల్దీవులు ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ పునరాగమనంలో భారత్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి గోల్‌తో మెరిశాడు. ఫలితంగా 12 మ్యాచ్‌ల నుండి విజయం లేకుండా సాగుతున్న భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. షిల్లాంగ్‌లో జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో మాల్దీవులుపై నెగ్గింది. భారత్ తరఫున రాహుల్ (35వ నిమిషంలో), లిస్టన్ కొలాకో (66వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. గత ఏడాది జూన్‌లో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన 40 ఏళ్ల ఛెత్రి 77వ నిమిషంలో గోల్ చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఛెత్రి కెరీర్లో ఇది 95వ అంతర్జాతీయ గోల్ కావడం విశేషం. తన రిటైర్మెంట్ తర్వాత జాతీయ జట్టు పేలవ ప్రదర్శన కారణంగా ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. 286 రోజుల అనంతరం బ్లూ జెర్సీలో మైదానంలో అడుగు పెట్టాడు. సునీల్‌కు



ఇది 152వ మ్యాచ్ కాగా, 16 నెలల తర్వాత భారత జట్టు తొలి విజయం నమోదు చేసుకుంది. మొనొలో భారత ఫుట్బాల్ జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జట్టుకు ఇదే మొదటి గెలుపు. భారత జట్టు చివరిసారిగా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో భాగంగా 2023 నవంబర్ 16న కువైట్‌పై విజయం సాధించింది.

## రోహిత్ సేనకు
# రూ.58 కోట్ల క్యాష్ రివార్డు
### ఛాంపియన్స్‌ట్రోఫీకి భారత్ క్రికెట్ బోర్డు నజరానా

**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీని సాధించిన నేపథ్యంలో రోహిత్ సేనకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) భారీ నగదు నజరానా ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల రూపాయల క్యాష్ ప్రైజ్‌ను గురువారం ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు కూడా ఉంటారు. క్యాష్ రివార్డు కింద ప్రతి ప్లేయర్‌కు 3 కోట్లు, హెడ్ కోచ్‌కు 3 కోట్లు, సపోర్టింగ్ స్టాఫ్‌కు 50 లక్షలు దక్కనున్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. రోహిత్ శర్మ నేతృత్వంలో



ఇండియన్ జట్టు పాక్ ఆతిథ్యం ఇచ్చిన చాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు వెల్లడించారు. ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టానికి నగదు నజరానా గుర్తింపు వంటిదన్నారు. 2025లో ఇది రెండో ఐసీసీ ట్రోఫీ అన్నారు. అండర్19 వుమెన్స్ వరల్డ్‌కప్ గెలిచినట్లు చెప్పారు.



## ఐపిఎల్ హిస్టరీలో
## అత్యధిక సిక్సర్లు కొట్టిన
# హీరోలు
### టాప్ 5లో ముగ్గురు టీమిండియా స్టార్లు
### రోహిత్, కోహ్లీల మధ్య పోటీ?

**న్యూఢిల్లీ:** క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మరో 24 గంటల్లో ఆరంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడనుంది. ఈ నెల 22 నుండి మే 25 వరకు జరగనున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్రేక్షకులు ఫోర్లు, సిక్సర్ల వర్షంలో తడిసి ముద్ద కానున్నారు. కాగా ఇప్పటి వరకు ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన హీరోల్లో టీమిండియా స్టార్‌లు కూడా ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు క్రిస్‌గేల్ పేరిట ఉంది. మూడే వేరు వేరు ఫ్రాంచైజీల తరుపున ఆడాడు. పంజాబ్, కోల్‌కతా, బెంగళూరు జట్ల తరపున 142 మ్యాచ్‌లు ఆడి 357 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్‌లో 350 సిక్సర్లు కొట్టిన ఏకైక ఆటగాడిగానూ క్రిస్‌గేల్ కొనసాగుతున్నాడు. అలాగే ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్లలో రోహిత్ శర్మ ఒకడు. ముంబై ఇండియన్స్‌కు ఐదు ఐపీఎల్ ట్రోఫీలను అందించాడు. ఇక బ్యాటింగ్‌లో దుమ్ముదులిపే రోహిత్ శర్మ ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 257 మ్యాచ్‌ల్లో 280 సిక్సర్లు బాదాడు. ఇక పరుగుల యంత్రం, రికార్డుల రేరాజు విరాట్ కోహ్లీ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు.

కోహ్లీ 252 మ్యాచ్‌ల్లో 272 సిక్సర్లు బాదాడు. రోహిత్ కంటే కేవలం 8 సిక్సర్ల వెనుకంజలో ఉన్నాడు. మరో రోజులో ప్రారంభమవుతున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో రోహిత్ ను కోహ్లీ అధిగమిస్తాడో లేదో చూడాలి. కాగా ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో మహేంద్ర సింగ్ ధోని ఒకడు. ధోని 264 మ్యాచ్‌ల్లో 252 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో అత్యధిక సిక్సర్ల జాబితాలో 4వ స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ధోని చాలా లేటుగా బ్యాటింగ్‌కు వచ్చాడు. అయినప్పటికి తనదైన మెరుపులు మెరిపించాడు. మరి ఈ సీజన్‌లో అయినా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు వస్తాడా? లేదో చూడాల్సిందే. కాగా ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో ఏబీ డివిలియర్స్ 5వ స్థానంలో ఉన్నాడు. లీగ్ చరిత్రలో మిస్టర్ 360 డిగ్రీస్ ఆటగాడు 184 మ్యాచ్‌ల్లో 251 సిక్సర్లు బాదాడు. ఇక ఐపీఎల్ అత్యధిక సిక్సులు కొట్టిన టాప్ 10లో 6వ స్థానంలో డేవిడ్ వార్నర్ 184 మ్యాచుల్లో 236 సిక్సర్లు, తదుపరి వరుసగా కీరన్ పొలార్డ్ 189 మ్యాచుల్లో 223 సిక్సర్లు, ఆండ్రీ రసెల్ 127 మ్యాచుల్లో 209 సిక్సర్లు, సంజూ శాంసన్ 168 మ్యాచుల్లో 206 సిక్సర్లు, సురేశ్ రైనా 205 మ్యాచుల్లో 203 సిక్సర్లు, షేన్ వాట్సన్ 145 మ్యాచుల్లో 190 సిక్సర్లు కొట్టాడు.



## స్విస్ వరల్డ్ బ్యాడ్మింటన్‌లో..
# శ్రీకాంత్ శుభారంభం
### ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ఇషారాణి, అనుపమ
### తొలి రౌండ్‌లోనే ఓడిన సింధు

**న్యూఢిల్లీ:** స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత అగ్రశ్రేణి ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బాసెల్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 49వ ర్యాంకర్ శ్రీకాంత్ 23-21, 23-21తో భారత్‌కే చెందిన ప్రపంచ 28వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. ఈ గెలుపుతో శ్రీకాంత్ ముఖాముఖి రికార్డులో 7-3తో ప్రణయ్‌పై ఆధిక్యంలోకి వెళ్లాడు. ప్రణయ్‌తో 48 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లో గేమ్ పాయింట్లు కాపాడుకుని నెగ్గడం విశేషం. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్‌కే చెందిన క్వాలిఫయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ 21-5, 21-16తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నుస్ జొహాన్సన్‌పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఆయుశ్ శెట్టి 15-21, 19-21తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటో చేతిలో, కిరణ్ జార్జి 21-18, 17-21, 10-21తో డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కే చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్ వన్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు 17-21, 19-21తో 39 నిమిషాల్లో ప్రపంచ 31వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన జూలీ జేకబ్సన్ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. భారత్‌కే చెందిన ఇషారాణి బారువా, అనుపమ తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. క్వాలిఫయర్ ఇషారాణి 18-21, 21-17, 22-20తో భారత్‌కే చెందిన ఆకర్షి కశ్యప్‌పై, అనుపమ 21-14, 21-13తో అన్మోల్ ఖరబ్ (భారత్) పై గెలిచారు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత్‌కు చెందిన మాళవిక బన్సోద్ 22-20, 14-21, 19-21తో కెనడాకు చెందిన మిచెల్లి లీ చేతిలో, భారత్‌కు చెందిన రక్షిత ప్రీ 11-21, 17-21తో డెన్మార్క్‌కు చెందని లినె క్రిస్టోఫర్సన్ చేతిలో ఓడిపోయారు. కాగా మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-16, 21-17తో నెదర్లాండ్స్‌కు చెందిన అలైన్ ముల్లర్-కెల్లీ బుటెన్ జంటపై విజయం సాధించి ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

# టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా
### టాప్ 2లో అభిషేక్, వరుణ్

**న్యూఢిల్లీ:** ఐసీసీతాజాగా ప్రకప్రటించిన టీ20ర్యాంకింగ్స్ లో టీమిండియా బ్యాటర్ల హవా కొనసాగింది. టాప్5లో ఏకంగా ముగ్గురు చోటు దక్కించుకున్నారు. రెండోస్థానంలో అభిషేక్ శర్మ, నాలుగు, ఐదు స్థానాల్లో తిలక్‌వర్మ, సూర్యకుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. ఆసీస్ విధ్వంసకర బ్యాటర్ ట్రవిస్ హెడ్ అగ్ర పీఠంపై తిష్ట వేశాడు. పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ ఒస్థానం కోల్పోయి ఎనిమిదో ప్లేస్‌కు పడిపోగా, శ్రీలంక ఆటగాడు పథుమ్ నిస్సంక ఓ స్థానం మెరుగుపర్చుకుని ఏడో స్థానానికి చేరాడు. ఇవి మినహా ఈ వారం టాప్ 10బ్యాటర్ల ర్యాంకిగ్స్ లో ఎలాంటి మార్పులులేవు. సిరీస్‌లో చెలరేగిపోతున్న న్యూజిలాండ్ బ్యాటర్లు టిమ్ సీఫర్ట్, ఫిన్ అలెన్ ఈ ర్యాంకింగ్స్‌లో గణనీయంగా లబ్ది పొందారు. సీఫర్ట్ 20 స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరగా, అలెన్ 8 స్థానాలు మెరుగుపర్చుకుని 18వ స్థానానికి ఎగబాకాడు. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 12, రుతురాజ్ గైక్వాడ్ 26, సంజూ శాంసన్ 36, శుభ్మన్‌గిల్ 41, హార్దిక్ పాండ్యా 52, రింకూ సింగ్ 54, శివమ్ దూబే 57 స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే విండీస్ స్పిన్నర్‌అకీల్ హుసేన్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలిచాడు. వరుణ్‌కు టాప్ ప్లేస్‌లో ఉన్న అకీల్ హుసేన్‌కు కేవలం ఒక్కపాయింట్ వ్యత్యాసంమాత్రమే ఉంది. అలాగే టాప్10లో వరుణ్ సహాముగ్గురు భారతబౌలర్లు ఉన్నారు. రవి బిష్ణోయ్ 6, అర్షదీప్ సింగ్ 9 స్థానాల్లో కొనసాగుతున్నారు. తాజాగా పాక్‌తో జరిగిన రెండు టీ20ల్లో అద్భుత ప్రదర్శనలు చేసిన న్యూజిలాండ్ బౌలర్లు ర్యాంక్‌లను భారీగా మెరుగుపర్చుకున్నారు. జేకబ్ డఫీ 23 స్థానాలు మెరుగుపర్చుకుని 12వ స్థానానికి ఎగబాకగా, బెన్ సియర్స్ 22 స్థానాలు మెరుగు పర్చుకుని 67వస్థానానికి, జకరీఫాల్క్స్ 41 స్థానాలు మెరుగుపర్చుకుని 90వ స్థానానికి చేరారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 38, బుమ్రా 41, హార్దిక్ పాండ్యా 48 స్థానాల్లో ఉన్నారు.

# స్టీల్ ఉత్పత్తులపై 12% సుంకాలు

**న్యూఢిల్లీ, మార్చి 20:** కొన్ని రకాల స్టీల్ ప్రొడక్టులపై 12శాతం రక్షణాత్మక సుంకాలను విధించమంటూ వాణిజ్యశాఖ దర్యాప్తు విభాగం ట్రేడ్ రెమిడీస్ డైరెక్టరేట్ జనరల్ (డిజిటిఆర్) తాజాగా ప్రతిపాదించింది. పెరుగుతున్న దిగుమతుల నుంచి దేశీయ సంస్థలకు రక్షణ కల్పించేందుకు వీలుగా 200 రోజుల వరకూ సుంకాల అమలుకు సూచించింది. ఉన్నట్టుండి ఊపందుకున్న అలాయ్, నాన్‌అలాయ్ స్టీల్ ప్లాంట్ ప్రొడక్టుల దిగుమతులపై గతేడాది డిసెంబరులో డిజిటిఆర్ దర్యాప్తు చేపట్టింది. వీటిని ఫ్యాబ్రికేషన్, పైప్ మేకింగ్, నిర్మాణం, కేపిటల్ గూడ్స్, ఆటో, ట్రాక్టర్లు, సైకిళ్లు, ఎలక్ట్రికల్ ప్యానెళ్లు తదితర వివిధ పరిశ్రమలలో వినియోగిస్తారు. దేశీయ స్టీల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించింది. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోటెడ్ ప్రొడక్ట్, భూషణ్ పవర్ అండ్ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, సెయిల్ తదితర దిగ్గజాలున్నాయి. ఇటీవల కొన్ని స్టీల్ ప్రొడక్టుల దిగుమతులు ఉన్నట్టుండి భారీగా పెరిగినట్లు దర్యాప్తులో డిజిటిఆర్ ప్రాథమికంగా గుర్తించింది. దీంతో విలువ ఆధారిత సుంకాల విధింపునకు ఈ నెల 18న నోటిఫికేషన్ ద్వారా సిఫారసు చేసింది. వెరసి 200 రోజులకు 12 శాతం ప్రొవిజనల్ సేఫ్‌గార్డ్ డ్యూటీలను విధించేందుకు ఆర్థిక శాఖకు నివేదించింది. వీటిపై ఆర్థిక శాఖ తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్, కొరియా, వియత్నాం నుంచి దిగుమతులు పెరిగినట్లు తెలుస్తోంది. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం, ఆయా దేశాల్లో స్థానిక డిమాండ్‌కు మించి భారీ స్థాయిలో సరఫరాలు జరుగుతున్నాయి.



# బ్యాంకింగ్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్ లాభాల పరుగు కొనసాగుతోంది. బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచినప్పటికీ, ఈ ఏడాది రెండుసార్లు కీలక రేట్ల కోత ఉంటుందని సంకేతాలివ్వడం మన మార్కెట్లకు బూస్ట్ ఇచ్చినట్లయ్యింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు మాత్రం స్వల్ప స్థాయిలోనే కదలాడాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్ల మేర పెరిగి రూ.408 లక్షల కోట్లకు చేరింది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,456.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి.. చివరికి 899.01 పాయింట్ల లాభంతో 76,348.06 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 283.05 పాయింట్ల మేర లాభంతో 22,190.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.33గా ఉంది. ఇండస్‌

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అందరూ ఊహించినట్లే ఫెడ్ ఈ సారి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచింది. అయితే, ఈ ఏడాది రెండు సార్లు కోత ఉంటుందని ప్రకటించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే డాలర్‌తో పాటు, అక్కడి బాండ్ రాబడులు కూడా తగ్గుతాయి. ఇలాంటి సందర్భాల్లో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపు విదేశీ మదుపర్ల దృష్టి సారించే అవకాశం ఉంటుంది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కీలక భూమిక పోషించాయి. ఈ ఏడాది దాదాపు 16 శాతం మేర పతనమైన నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 2 శాతం మేర రాణించింది. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఇతర ప్రపంచ మార్కెట్లు లాభాల్లో కదలాడాయి. దీంతో మన మార్కెట్లూ అదే బాటలో పయనించాయి. ఓ వైపు ట్రంప్ వాణిజ్య భయాలు ఉన్నా రేట్ల కోత ఉంటుందని సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఫెడ్ ఊపిరిపోసింది.

# రెనో వాహనాల ధరల పెంపు

**ముంబై, మార్చి 20:** ప్రముఖ కార్ల తయారీ సంస్థలు ఒక్కొక్కటిగా ధరల పెంపును ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే ప్రముఖ కంపెనీలైన మారుతి సుజుకి, టాటా మోటార్స్, కియా ఇండియా, హుండాయ్, హోండా వచ్చే నెల నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించాయి. తాజాగా రెనో ఇండియా కూడా ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని తెలిపింది. తయారీ వ్యయం, ముడి సరకు ధరలు నిర్వహణ ఖర్చులు పెరిగిన కారణంగా కార్ల ధరలను రెండు శాతం మేర పెంచుతున్నట్లు రెనో ఇండియా సిఇఒ ఎండి



వెంట్రామ్ తెలిపారు. వినియోగ దారులకు నాణ్య మైన వాహనాలను అందించేందుకు ధరల పెంపు అనివార్యమని పేర్కొ న్నారు. మోడల్‌ను బట్టి ధరల పెంపు ఉంటుందని వెల్లడించారు. 2023 ఫిబ్రవరి తర్వాత రెనో నుంచి ధరల పెంపు నిర్ణయం రావడం ఇదే తొలిసారి అని కంపెనీ స్పష్టం చేసింది.

# ప్రకృతి వైద్యంతో పతంజలి 'ఆరోగ్యం'!

**న్యూఢిల్లీ, మార్చి 20:** పతంజలి ఆయుర్వేదం భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయకత్వంలో, పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణ మరియు భారత దేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టిసారించాయి. ప్రపంచ స్థాయిలో ఆయుర్వేదానికి ప్రచారం.. పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. దీనితో పాటు, యోగా ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. స్వావలంబన, సమగ్ర ఆరోగ్యంపై దృష్టి.. పతంజలి భవిష్యత్తు ప్రణాళికల్లో స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించింది. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది.





# ఆకాసా ఎయిర్‌కు బోయింగ్ షాక్

**ముంబై, మార్చి 20:** బోయింగ్ కష్టాలు ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థలకు సవాలుగా మారుతున్నాయి. భారత విమానయాన సంస్థ ఆకాసా ఎయిర్‌కు డెలివరీ ఇవ్వాల్సిన బోయింగ్ 737 మ్యాక్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఆలస్యం అవుతుండడంతో ఉన్నతాధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనిలేకుండా ఖాళీగా ఉన్న వందలాది మంది పైలట్లను శాంతింపచేయడానికి బోయింగ్ ప్రయత్నిస్తోందని ఆకాసా ఎయిర్ తీవ్రంగా విమర్శిస్తోంది. ముంబైకి చెందిన ఆకాసా ఎయిర్ సుమారు మూడు సంవత్సరాల క్రితం కార్యకలాపాలను ప్రారంభించింది. ఈ సంస్థ ఇప్పటివరకు 27 విమానాల ఫ్లీట్‌ను కలిగి ఉంది. వీటి సంఖ్యను క్రమంగా పెంచుకోవాలని కంపెనీ యోచించింది. భవిష్యత్తులో వీటి సంఖ్యను 226ను తీసుకెళ్లాలని నిర్ణయించింది. అందుకోసం బోయింగ్ 737 మ్యాక్స్‌లను ఆర్డర్ ఇచ్చింది. ఈ క్రమంలో గత యేడాది మిడ్ ఎయిర్ క్యాబిన్ ప్యానెల్‌లో సమస్యలు వచ్చిన సంస్థల పరిశీలనలోకి వెళ్లింది. దానికి తోడు బోయింగ్ కార్మికులు సమ్మె చేయడంతో తయారీ తాత్కాలికంగా నిలిచిపోయింది. దాంతో ప్రపంచవ్యాప్తంగా ఈ కంపెనీకి ఆర్డర్ ఇచ్చిన కంపెనీల నుంచి ఒత్తిడి పెరుగుతుంది.





# వాణిజ్యం

## కేబుల్ బిజినెస్‌లోకి అదానీ ఎంట్రీ!

**ముంబై, మార్చి 20:** వైర్లు, కేబుళ్ల విభాగంలోకి బిగ్ ప్లేయర్లు ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటికే ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్ ఈ విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. తాజాగా అదానీ గ్రూప్ కూడా ఈ రంగంలో తన సత్తా చాటాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా జాయింట్ వెంచర్‌ని ఏర్పాటు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో ఇప్పటికే ప్రధాన ప్లేయర్లుగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్, కెఇఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆర్‌ఆర్ కేబుల్ లిమిటెడ్, ఫినోలెక్స్ కేబుల్స్, హావెల్స్ ఇండియా లిమిటెడ్ తదితర కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదానీ గ్రూప్ అనుబంధ కచ్ కాపర్ లిమిటెడ్, ప్రణీత వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ప్రణీత ఎకోకేబుల్స్ పేరిట జాయింట్ వెంచర్‌ని ఏర్పాటు చేసినట్లు అదానీ గ్రూప్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో పేర్కొంది. ఈ ఒప్పందంలో భాగంగా కచ్ కాపర్ లిమిటెడ్‌కు కొత్తగా ఏర్పాటైన ప్రణీత ఎకోకేబుల్స్ కంపెనీలో 50శాతం ఈక్విటీ షేర్లను కలిగి ఉంటుంది.



ఇప్పటికే సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్, ఈ జాయింట్ వెంచర్ ద్వారా అదానీ గ్రూప్ మెటల్ ఉత్పత్తులు, కేబుల్స్, వైర్ల తయారీ, మార్కెటింగ్, పంపిణీ వ్యాపారంలోకి ప్రవేశించింది. ఈ నేపథ్యంలో కెఇఐ ఇండస్ట్రీస్ షేర్లు ఇంట్రాడేలో 14.55 శాతానికిపైగా పతనమయ్యాయి. ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు విలువ ఒక్కరోజే రూ.461మేరపడిపోయి రూ.2,802 వద్ద కనిష్టానికిచేరింది. పాలీక్యాబ్ షేర్లు 9.58 శాతం పతనమై రూ.4,920 వద్ద ట్రేడయ్యాయి. హ్యావెల్స్ ఇండియా 5.5శాతం, ఫినోలెక్స్ కేబుల్స్ 4.7శాతం చొప్పున నష్టపోయాయి. వైర్లు, కేబుళ్ల విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ ప్రకటించిన నెల వ్యవధిలో అదానీ నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అల్ట్రాటెక్ ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన సమయంలోనూ కేబుళ్లు, వైర్ల తయారీలో ఉన్న ప్రధాన కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆ నష్టాల నుంచి బయటపడేలోపే తాజా ప్రకటన నేపథ్యంలో మరోసారి కుంగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.